www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 03 పుటలు : 56

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ కార్తిక పౌర్ణమి
27 నవంబర్-03 డిసెంబర్ 2023
వెల : ₹20/-

'దర్యాప్తు తప్పదు'

'సర్వం లోపభూయిష్టం'

ఖజానాను ముంచిన కాళేశ్వరం

ఏ ప్రభుత్వం ఏర్పడినా మేడిగడ్డ మెడ మీద కత్తిలా వేలాడుతూనే ఉంటుంది. ఆ ప్రాజెక్టు లేదా ఆనకట్ట పునర్నిర్మాణం తప్ప మార్గం లేదని నిపుణులు చెబుతున్నారు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

సనత్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గ
సమగ్ర అభివృద్ధి కోసం
కమలం గుర్తుకు ఓటేద్దాం!
పోలింగ్ తేది
30 నవంబర్ 2023
శ్రీ మర్రి శశిధర్ రెడ్డి
సనత్‌నగర్ అసెంబ్లీ
నియోజక వర్గ బి.జె.పి. అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
బి.జె.పి ని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
నారపరాజు రామ్‌చందర్ రావు
మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ బి.జె.పి. అభ్యర్థి

హనుమకొండ, కాజీపేట అభివృద్ధికై
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి M.L.A. అభ్యర్థి
శ్రీమతి రావు పద్మ గారి
కమలం పువ్వు గుర్తుకే ఓటు వేద్దాం
నిజాయితే మా మార్గం-అభివృద్ధే మా లక్ష్యం
నేను గెలిచిన వెంటనే
★ భూ మాఫియా అంతం.
★ కేయూ సమగ్ర అభివృద్ధికి వెంటనే చర్యలు.
★ 3 నెలలలో ఐలాండ్స్ నిర్మించి ట్రాఫిక్ కష్టాలు తీరుస్తాం.
★ 30 రోజులలోపు కట్టిన ఇండ్ల పంపిణీ.
★ అపార్ట్‌మెంట్‌కు కమర్షియల్ వాటర్ ట్యాక్స్ తొలగింపు.
★ 1 సం॥లోపు కాలనీలు మరియు బస్తీలలో డ్రైనేజీల నిర్మాణం, FLOOD FREE నగరం.
పోలింగ్ తేది : 30 నవంబర్ 2023
కమలం పువ్వు గుర్తుకే మన ఓటు

VOTE
FOR BJP
పోలింగ్ తేది
30 నవంబర్ 2023
Fire brand neta
Smt. Megha Rani Agarwal
(Advocate)
66 చార్మినార్ అసెంబ్లీ
బి.జె.పి.మహిళ అభ్యర్థి
Abki Bar Charminar Ki Nayi Pehchan, BJP, Megharani Aur Kamal Nishan

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

చందాదారులకు విన్నపం

జాగృతి వారపత్రికలను క్రమంతప్పకుండా అందజేయుటకు తపాలశాఖ వారు ఈ మధ్యనే **'మ్యాగజైన్ పోస్ట్'** అనే పేరుతో **'ట్రాకింగ్ సిస్టం'** ప్రవేశ పెట్టారు. ట్రాకింగ్ ఉంటుంది కాబట్టి పత్రిక తప్పనిసరిగా అందుతుంది. చందాదారునికి పత్రిక పోస్ట్ చేసిన తేదీ, పత్రిక అందజేసిన విషయం ఎస్‌ఎంఎస్ ద్వారా తపాలా శాఖవారు తెలియజేస్తారు. జాగృతి వారపత్రికను **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పొందుటకు అదనంగా సంవత్సరానికి **రూ.624/-** (వారానికి రూ.12/-) తపాలాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ సదుపాయం పాఠకులు వినియోగించుకోవాలని విన్నపం. అందుకోసం జాగృతి అకౌంట్‌కు అదనంగా రూ.624/- చెల్లించగలరు. ప్రస్తుత చందా దారులు రాబోయే వారాలకు తగిన మొత్తం (వారానికి రూ.12/- చొప్పున) పంపిన వివరాలతోపాటు తమ చందా నెంబరు వివరాలు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెంబరు తెలుపగలరు. ఈ వివరాలు అందిన 15 రోజుల నుండి **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పత్రిక పంపే ప్రక్రియ మొదలవుతుంది.

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust,
920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

మరిన్ని వివరాలకు

040-27561453/9959997013 నెంబర్లలో సంప్రదించవచ్చు.

– సర్క్యులేషన్ మేనేజర్

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | సంవత్సర చందా రూ.850

చందా పంపవలసిన చిరునామా :

✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి — అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్ — 9959991304

డిజైనర్ : సిహెచ్. కుమార్

ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు వస్తాయి. పౌరులు ఓటు వేస్తారు. గెలిచిన రాజకీయ పక్షం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. స్థూలంగా చూస్తే అంతే! కానీ సూక్ష్మంగా చూస్తే ఒక దేశం లేదా ఒక రాష్ట్రం సగర్వంగా తలెత్తుకు సాగడానికీ, లేదా కొన్ని తరాలు ఇక్కట్లలో కూరుకుపోవడానికీ కూడా ఎన్నికలు, ఆ సమయంలో ఓటర్లు తీసుకున్న నిర్ణయాలే కీలకం. ఆ క్షణంలో ప్రదర్శించే విజ్ఞత అమృతోపమానమైనది. చెడ్డవాళ్లు చట్టసభలకు వెళ్లి శాసన నిర్మాణం చేస్తున్నారంటే, మంచిపౌరులు ఓటు హక్కుకు దూరంగా ఉన్న ఫలితమే. ఎన్నికలలో ఒక ఓటరు ప్రదర్శించిన అజ్ఞానం కూడా ఆ వ్యవస్థ మూలాల మీద ప్రభావం చూపిస్తుందని మరచిపోవద్దంటారు పెద్దలు. ఒక సమాజ వైవిధ్యం+సామాజిక న్యాయం+విచక్షణ = ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యమనే ఆ జ్యోతిని అఖండంగా వెలుగుతూ ఉండేటట్టు చేసేదే ఓటు హక్కు. ఎన్ని కోట్ల ఓట్లు ఉన్నా, అందులో ప్రతి ఒక్కటి లెక్కలోకి తీసుకునేది మాత్రమే కాదు, వ్యవస్థ నిర్మాణంలో, ప్రస్థానంలో ప్రాధాన్యం వహించగలిగేదే. దేని అస్తిత్వం దానిదే.

ప్రజాస్వామ్యం పరిఢవిల్లింది కాబట్టే దేశం ఇంత పురోగమించింది. దీనిని కాదనలేం. కానీ వలసపాలకుల నుంచి స్వాతంత్ర్యాన్నీ, తద్వారా ప్రజాస్వామ్యాన్నీ భారత్‌లో ప్రతిష్ఠించిన జాతీయవాదం మీద దాడి పెరుగుతున్నది. దేశ ఔన్నత్యానికి కారణమైన భిన్నత్వానికి వెన్నుపోటు పొడిచే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఇది సెక్యులరిజం పేరుతో మెజారిటీ ప్రజల మనోభావాలను కించపరిచే క్రమంలో జరుగుతున్నది. ఒకే మతం, ఒకే విశ్వాసం, ఒకే ప్రవక్త ఉండాలన్న వాదాన్ని ప్రపంచం నెత్తిన రుద్దే ఉన్మాదులకు సెక్యులరిజం పేరుతో ఎర్రతివాచీ పరుస్తున్నారు. మిగిలిన విశ్వాసాలను పెకలిస్తామన్న నినాదాల పట్ల మౌనం దాల్చడాన్ని మత సామరస్యమని నమ్మిస్తున్నారు. ఈ ధోరణులను నిరసించినవారిని హిందూ మతోన్మాదులని ముద్ర వేస్తూ, ఆ ఉన్మాదానికి బలం చేకూరుస్తున్నారు. ఇది ఈ దేశంలోని కొద్దిమంది, కొన్ని ఇతర దేశాల అండతో చేస్తున్నారు. అయినా మెజారిటీ

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ కార్తిక పూర్ణిమ

లోపలి పేజీలలో...

ముఖపత్ర కథనం
ఖజానాను ముంచిన కాళేశ్వరం 8లో

అంతర్జాతీయం
భూటాన్‌ను చైనా బుట్టలో వేస్తుందా? 24లో

ముఖాముఖి
కాళేశ్వరం అవకతవకలపై దర్యాప్తు తప్పదు! 26లో

జాగృతి

సంపాదకీయం

ఓటు.. ఒక శక్తి

ప్రజల సహనం ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తున్నది. ఆ మెజారిటీల ఆత్మ గౌరవాన్నీ, అదే సమయంలో సహనాన్నీ పరీక్షించే పరిస్థితులు కొనసాగరాదు. అందుకు ఓటును ఆయుధంగా చేసుకోవాలి. ఓటు కేవలం హక్కు కాదు, అదొక శక్తి. అదొక ఆయుధం.

భారత ఎన్నికల సంఘం తాజా సమాచారం ప్రకారం దేశంలో 6 జాతీయ పార్టీలు, 54 రాష్ట్ర పార్టీలు, దాదాపు 2,600 చిల్లరమల్లర పార్టీలు ఉన్నాయి. ఇందులో అత్యధిక పార్టీలు ఈ దేశంలో మెజారిటీ ప్రజల మనోభావాలను గౌరవించేవి కావని నిస్సందేహంగా చెప్పవచ్చు. అయినా ఎందుకు బతుకుతున్నాయన్న ప్రశ్న సహజం. దానికి సమాధానం– హిందువుల దౌర్బల్యం. ఈ దౌర్బల్యానికి ఇప్పటికీ గురి అవుతూనే ఉండడం, ఇంకా ఇంకా దగా పడుతూనే ఉండడం సరికాదు. ఓట్లు మెజారిటీ ప్రజలవీ, ప్రయోజనాలు మైనారిటీలవీ– ఎంత చిత్రమైన పరిస్థితి?

దేశ రాజకీయాలలో సడేమియాల్లా వ్యవహరిస్తున్న ప్రాంతీయ పార్టీల విన్యాసాల గురించి చెప్పుకోవలసిన సందర్భమిది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా వాటి చరిత్ర ఒక్కలా ఉంది. వేర్పాటువాదం, అవినీతి, హిందూ వ్యతిరేకత, ఫెడరలిజం పట్ల వైమనస్యం, ఒకరి జేబు సంస్థగా మారిపోవడం వాటిలో సాధారణంగా కనిపిస్తున్నాయి. కశ్మీర్‌ను ఈ దుస్థితికి తెచ్చిన నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీ, పంజాబ్‌లో అకాలీదళ్, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ, బెంగాల్‌లో టీఎంసీ, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, వైఎస్ఆర్‌సీపీ, తెలంగాణలో బీఆర్ఎస్, తమిళనాడులో డీఎంకే ఫెడరల్ వ్యవస్థకీ, సమగ్రతకీ పోటీ పడి చేటు చేస్తున్నాయి. ఈ పార్టీలలో ఎక్కువ మంది నాయకులు, మంత్రులు జైళ్లలో ఉన్నారు. లేదా బెయిల్ మీద ఉన్నారు. ఇంకొందరు జైలు బాటలో ఉన్నారు. జీఎస్టీ, నీట్, రైతు చట్టాలు, యూసీసీ, నూతన విద్యా విధానం ఏ విధానంలోను, నిర్ణయంలోను కేంద్రంతో అవి కలసిరావు. కారణం– ఆ నిర్ణయాలు మంచివే అయినా, మార్పు రాజ్యాంగ పరిధిలోనే జరిగినా.. బీజేపీ ప్రభుత్వాన్ని సమర్థిస్తే మైనారిటీ ఓట్లు పోవచ్చని వాటి భయం. మరి ప్రజా ప్రయోజనం మాటేమిటి? నిజంగా కేంద్ర నిర్ణయాలన్నిటినీ ప్రజలు నిరాకరించారని ఆ పార్టీలు చెప్పగలవా? సర్జిల్ స్ట్రైక్స్‌ను శంకించే జాతీయ పార్టీ ఇక్కడ ఉంది. చైనాను, పాకిస్తాన్‌ను చూసి నేర్చుకోమని చెప్పడానికి నిస్సిగ్గుగా వేదికలెక్కుతున్న పార్టీ అది. శత్రుదేశం పాకిస్తాన్‌తో పోటీ పడుతూ అంతర్జాతీయ వేదికల మీద భారతదేశం పరువు తీయడానికి కూడా ఆ పార్టీ వెనుకాడదు. ఒకే చట్టం, ఒకే దేశం అనడానికి వీల్లేదంటుంది ఈ పార్టీయే.

తన పట్ల, తన సమాజం పట్ల ఒక ఓటరుకు ఉండే నిబద్ధతను పోలింగ్ బూత్‌లో అతడు తీసుకునే నిర్ణయమే నిర్ధారిస్తుంది. ఓటు హక్కు వినియోగించుకునే వేళ ఉద్విగ్నత ఎంత వాస్తవమో, మేధోశక్తి పాత్ర కూడా అంతే వాస్తవం. ప్రతి ఎన్నికకు ఓటుకు రేటు పెరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ పెరగవలసింది ఓటర్ల విజ్ఞత. ఓటరు విజ్ఞతతో మెలగాలని విన్నవించడం, కోరుకోవడం ఆదర్శం కోసం కాదు. భ్రమ అంతకంటే కాదు. దేశ తక్షణావసరం. ఇలాంటి విన్నపం కూడా ఎన్నికల అభ్యర్థుల విన్నపం వంటిదనుకోవడం సరికాదు. ఈ ప్రజాస్వామ్యాన్నీ, స్వేచ్ఛనీ, వైవిధ్యాన్నీ నిలబెడుతున్న మెజారిటీ ప్రజల సామరస్య ధోరణిని అవహేళన చేసే, చేతగాని తనంగా పరిగణించే ఏ నాయకుడినైనా చట్టసభలకు పంపడం ప్రమాదం. అలాంటి పార్టీకి పట్టం కట్టడం మన నాగరికతనే కాదు, మన స్వరాజ్య సమరయోధుల స్ఫూర్తినీ, రక్తతర్పణలనీ, త్యాగాలనీ కూడా దగా చేయడమే. ఇది ఏ సమాజం, ఏ తరం కూడా చేయడానికి సిద్ధపడకూడదు. ★

27 నవంబర్ 2023, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్

32లో

కథ

ఓం త్రయంబకం యజామహే!

– డా॥ ఎమ్. సుగుణరావు

ఓటు వజ్రాయుధం (హక్కు)	-	18
సేవా సామ్రాజ్యలక్ష్మి (మహిళ)	-	22
హరిహర ప్రియం కార్తిక పౌర్ణం (ప్రత్యేక వ్యాసం)	-	28
ఆధ్యాత్మికం	-	30
ప్రచార యావే తప్ప ప్రజాహితం ఏదీ? (ఆంధ్రప్రదేశ్)	-	38
బాల జాగృతి	-	42
అరుదైన చిత్రం 'ఖుదీరాం బోస్' (సినిమా)	-	46
అభిమాన హృదయ విజేత భారత్! (క్రీడ)	-	47

ఏదైనా ప్రాజెక్టు కడితే సాధారణంగా ఆ ప్రభుత్వానికి పేరు వస్తుంది. ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది. ఎన్నికల్లో కలిసి వస్తుంది. చిరకాలం అది మనుగడ సాగించాలి. కానీ, తెలంగాణలో పరిస్థితి ఇందుకు విరుద్ధంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత అధునాతనంగా నిర్మించామని, దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రభుత్వాన్ని నిలువునా ముంచేందుకు సిద్ధంగా ఉంది. మూణ్ణాళ్ల ముచ్చటగా తేలిపోయింది. ప్రాజెక్టు నిర్మాణానికి అయిన ఖర్చు మొదలు.. ఇతర నిర్వహణ వ్యయం ఖజానాను గుల్ల చేస్తున్నాయి. ఇంతలోనే మేడిగడ్డ ప్రాజెక్టులో పగుళ్ల వార్త. నిజానికి దీనిని ప్రతిపక్షాలు పూర్తి స్థాయిలో రాజకీయంగా ఉపయోగించుకోలేదు. అది బీఆర్ఎస్‌కు దక్కిన ఊరట. రేపు అసెంబ్లీ ప్రారంభమై, ఏ ప్రభుత్వం ఏర్పడినా మేడిగడ్డ మెడ మీద కత్తిలా వేలాడుతూనే ఉంటుంది. ఆ ప్రాజెక్టు లేదా ఆనకట్ట పునర్నిర్మాణం తప్ప మార్గం లేదని నిపుణులు చెబుతున్నారు.

ఖజానాను

గత యేడాది భారీ వర్షాలకు ప్రాజెక్టుకు సంబంధించిన కోట్ల రూపాయల విలువైన బాహుబలి మోటార్లు మునిగిపోయాయి. ఈ యేడాది చూసుకుంటే అదే ప్రాజెక్టు పరిధిలోని శ్రీలక్ష్మీ బ్యారేజీగా చెప్పుకునే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగిపోయింది. ఇంకొన్ని చోట్ల బ్యారేజీల వద్ద సమస్యలు తలెత్తాయని కూడా అంతర్గతంగా చెప్పుకుంటున్నారు. ఈ కారణంగా శ్రీపాదసాగర్ ప్రాజెక్టు దిగువ నుంచి మొదలు రామగుండం గోదావరిఖని నుంచి కాళేశ్వరం ఎగువ దాకా గోదావరిలో నీళ్లను ఖాళీ చేశారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అసలు ప్రాజెక్టు డిజైన్, ప్లానింగ్‌పైనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ సర్కారుకు అనుకూలత కన్నా ప్రతికూలతలే చేకూరుస్తోందన్న వాదనలు ఎక్కువయ్యాయి. విమర్శలు, ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు.. కాళేశ్వరం ప్రాజెక్టు అంశం మరిన్ని తలనొప్పులు తెచ్చిపెడుతోంది.

గడిచిన ఏడాది గోదావరికి వచ్చిన వరదల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన రెండు పంప్ హౌస్‌లు నీట మునిగాయి. ఆ ప్రాజెక్టులో భాగంగా నీటిని ఎత్తిపోసేందుకు గోదావరి నదిపై మేడిగడ్డ, అన్నారం, కన్నెపల్లి ప్రాంతాల్లో పంపుహౌస్‌లు నిర్మించారు. వీటిలో అన్నారం, కన్నెపల్లి పంప్ హౌస్‌లు మునిగిపోయాయి. కన్నెపల్లి పంప్ హౌస్‌లో బాహుబలి మోటార్లను అమర్చారు. ఈ రెండు పంప్ హౌస్‌లు నీట మునిగిన తర్వాత.. డీవాటరింగ్ చేయడానికి చాలా సమయం పట్టింది. కన్నెపల్లి నీళ్లన్నీ తోడిన తర్వాత చూస్తే మోటార్లు పూర్తి స్థాయిలో పాడైపోయినట్లుగా తేలింది. ప్రొటెక్షన్ వాల్, క్రేన్లు, లిఫ్టు కూలడంతో మోటార్లు ధ్వంసం అయ్యాయి. అన్నారం పంప్‌హౌజ్‌లోనూ మోటార్లు దెబ్బతిన్నాయి. ఇక, ఇప్పుడు మేడిగడ్డ బ్యారేజీ వంతు వచ్చింది. మేడిగడ్డ బ్యారేజ్ వంతెన ఒక్కసారిగా కొంతమేర కుంగింది. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లు పెద్ద శబ్దంతో కుంగిపోయాయి. భారీ శబ్దంతో బ్యారేజీ 7వ బ్లాక్‌లోని 20వ నంబర్ పిల్లర్ రెండు ఫీట్ల మేర కుంగిపోయింది. దీనితో దానికి ఇరువైపులా ఉన్న 19, 21వ పిల్లర్లపైనా ప్రభావం పడింది. ఫలితంగా, 18 ,19, 20, 21 పిల్లర్ల మధ్య ఉన్న వంతెన కుంగిపోయింది. ఈ క్రమంలో ఈ అంశం రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఎన్నికల వేళ కలకలం రేపింది. మొత్తానికి ప్రజల్లో ఆలోచనను రేకెత్తించింది.

అసలే పోలింగ్ తేదీ సమీపిస్తోంది. రాజకీయ పార్టీలన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లిపోయాయి. నియోజకవర్గాల్లో పరిస్థితి రణరంగాన్ని తలపిస్తోంది. నిత్యం నియోజకవర్గాలన్నీ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతల బహిరంగ సభలతో హోరెత్తిపోతున్నాయి. ఈ సమయంలోనే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగిపోవడం తీవ్ర స్థాయిలో చర్చను లేవనెత్తింది. దీంతో, ప్రభుత్వం వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టింది. ఈ పరిణామానికి, ప్రభుత్వం, అధికారయంత్రాంగం బాధ్యులు కాదన్న కోణంలో ప్రతిస్పందన వచ్చింది. అయితే, అది కూడా వికటించిన పరిస్థితి నెలకొంది.

మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగిపోవడంతో లక్ష్మి బ్యారేజీలో నీటిని దిగువకు వదిలేశారు. అయితే, అది మరువక ముందే అన్నారం బ్యారేజీలో రెండు గేట్ల వద్ద లీకేజీని గుర్తించారు. నీరు లీకవుతుండటం అధికారుల దృష్టికి రావడంతో వెంటనే ఆ అంశం బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలోని అన్నారం బ్యారేజీ గేట్లు మూసి వేసిన తర్వాత కూడా 28, 38 గేట్ల ద్వారా కొంత నీరు బయటకు వెళ్లడాన్ని గమనించారు. నీటిపారుదల శాఖ అధికారులు చిన్నబోట్లలో ఇసుక బస్తాలు వేసి నీటి

సుజాత గోపగోని

ముంచిన కాళేశ్వరం

ప్రవాహాన్ని నిరోధించేందుకు చర్యలు చేపట్టారు. అధికారులు కూడా ఒక గేటు ఎత్తి 2,357 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

నిరుపయోగంగా మిగిలింది

ఈ యేడాది అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలోని ఒక పిల్లర్ భూమి లోకి కుంగిపోగా, మరో ఆరు పిల్లర్లూ దెబ్బతిన్నాయి. బ్యారేజీ కుంగిపోవడం ప్రారంభించడంతో నీటిపారుదలశాఖ అధికారులు పోలీసుల సాయంతో బ్యారేజీని పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్నారు. ప్రాజెక్టు కట్టి నాలుగేళ్లు కూడా కాకముందే ఇలాంటి ప్రధాన సమస్యలు తలెత్తుతుండటంతో కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలోనే నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించింది. బ్యారేజీ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి, బ్యారేజీలో సాంకేతిక సామర్థ్యాన్ని అంచనా వేసి కేంద్రానికి, రాష్ట్రానికి నివేదిక పంపించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. ప్రభుత్వ ఇంజనీర్ల వైఫల్యం, డిజైన్ లోపం వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని ఆ నివేదికలో తేల్చి చెప్పింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలుగా నిర్ధారించింది. అన్నారం బ్యారేజీ పియర్స్ కింద బుంగలు ఏర్పడడానికి కూడా ఇదే కారణమని తేల్చింది. ఇదే డిజైన్‌తో నిర్మించిన సుందిళ్ల బ్యారేజీకి కూడా ముప్పు పొంచి ఉందని నివేదికలో చెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం పునాది కింద ఇసుక కొట్టుకుపోయింది. ఫౌండేషన్‌కు ఉపయోగించిన మెటీరియల్ సరిగ్గా లేదు. బ్యారేజీపై రోడ్డు ఉండడం సాంకేతిక వైఫల్యం అయ్యింది. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పూర్తి స్థాయిలో విఫలం అయ్యాయి. బ్యారేజీని నీటిపై తేలేటట్టు చేసి, కాంక్రీట్ స్ట్రక్చర్ నిర్మించారు. 7వ బ్లాక్‌లోని 11 పిల్లర్లను పునాదులతో సహా తొలగించాలి. మరమ్మతు చేయరాదు, మిగతా బ్లాకులు కూడా ఇలానే ఉంటే బ్యారేజ్ మొత్తం కొత్తది కట్టాలి. కేంద్ర బృందం ఇచ్చిన నివేదికను పరిశీలిస్తే.. 'మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే.. ప్లానింగ్, డిజైనింగ్, క్వాలిటీ, కంట్రోల్, ఆపరేషన్ మెయింటెనెన్స్ అంశాల్లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.. ప్లానింగ్ ప్రకారం డిజైన్ జరగ లేదు.. రూపొందించిన డిజైన్ ప్రకారం కూడా నిర్మాణం జరగలేదు..' అని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ టీమ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన నివేదికలో పేర్కొంది. నిర్మాణంలో డ్యామ్ సేఫ్టీ యాక్ట్(2021) నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారని, ఇది ఘోర తప్పిదమని కేంద్ర బృందం తేల్చిచెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ తప్పిదంవల్ల ప్రజల జీవితాలకు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని తేల్చింది. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్‌ను పూర్తిగా తొలగించి పునర్నిర్మించాలని సూచించింది. ఇతర బ్లాకులతో పాటు మిగిలిన రెండు రిజర్వాయర్ల సైతం బలహీనంగా ఉన్నందున మరమ్మతులు, తనిఖీ పూర్తయ్యేదాకా నీళ్లు నిల్వ చేయవద్దని స్పష్టం చేసింది.

కుంగిన మేడిగడ్డ సహా కాళేశ్వరం బ్యారేజీలన్నీ ప్రమాదంలో ఉన్నాయని, ఎట్టి పరిస్థితుల్లో నీళ్లు నిల్వ చేయవద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ నివేదికను ఇచ్చాక రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, నీటి పారుదల శాఖ అధికారులు వాస్తవాన్ని గ్రహించారు. పొరపాటును అంగీకరించి దిగివచ్చారు. బ్యారేజీలు ప్రమాదంలో ఉన్నట్లు తమ పరిశీలనలోనూ తేలడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని బ్యారేజీలను గుట్టుగా ఖాళీ చేసేశారు. తొలుత మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ, ఆ తర్వాత అన్నారం సరస్వతి బ్యారేజీల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలేసిన ఇంజినీర్లు, ఆ తర్వాత సుందిళ్ల పార్వతి బ్యారేజీ గేట్లను కూడా ఎత్తివేశారు. ఫలితంగా సుమారు 2 లక్షల ఎకరాలకు సాగునీరందించే 23 టీఎంసీల నీళ్లన్నీ వృథాగా సముద్రం పాలయ్యాయి.

అయితే, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటన మరవక ముందే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మరో నాణ్యతా లోపం బయటపడింది. ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం వద్ద నిర్మించిన సరస్వతి బ్యారేజీలోని రెండు గేట్ల వద్ద జరిగిన లీకేజీతో నీరు ఉబికి వచ్చింది. బ్యారేజీలో 38 నుంచి 40 పిల్లర్ల

శ్రీరామ్ వెదిరె

నిర్మాణంలోనే కాదు, నిర్వహణా లోపభూయిష్టమే!

ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ మెయింటినెన్స్ విషయాలలో వైఫల్యం మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడానికి కారణమని ఆనకట్టల రక్షణ జాతీయ ఆధారిటీ నివేదికలో వెల్లడించినట్టు మీడియా ఘోషిస్తున్నది. ఈ పరిణామం ఇంత ప్రజాధనం వృథా కావడానికీ, ఇంత విపత్తుకీ కారణమైనప్పటికీ కేంద్రం కోరిన వివరాలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం మరొక కోణం. మేడిగడ్డ బ్యారేజీ లేదా ఆనకట్ట భవిష్యత్తు ఇప్పుడు అగమ్యగోచరం. ఆనకట్ట పునర్నిర్మాణమే పరిష్కారమన్న వాదన కూడా వినిపిస్తున్నది. దీని గురించి వెదిరె శ్రీరామ్ (జలశక్తి మంత్రిత్వ శాఖ సలహాదారు, భారత ప్రభుత్వం) జాగృతి పాఠకులకు వివరిస్తున్నారు.

ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు కింద నిర్మించిన ఆనకట్టల విషయం హఠాత్తుగా తెర మీదకు వచ్చింది. ఆ అంశాల గురించి కొంచెం వివరిస్తారా?

తెలంగాణలో కాళేశ్వరం వద్ద గోదావరిపై నిర్మించిన బహుళార్థ సాధక నీటిపారుదల ప్రాజెక్టు–కాళేశ్వరం ఎత్తిపోతల పథకం లేదా కేఎల్ఐపీ. దాదాపు 500 కిమీల దూరం విస్తరించి, 13 జిల్లాలలో 1,800 కిమీల నీటి కాలువల నెట్‌వర్క్‌ను ఉపయోగించే ఈ కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును 7 లింకులు, 28 ప్యాకేజీలుగా విభజించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొత్తం నిర్మాణ వ్యయం రూ.1,07,190.46 కోట్లు (దీని పునః అంచనా రూ.1.3 లక్షల కోట్లు). వడ్డీల చెల్లింపులు సహా వార్షిక నిర్వహణ వ్యయం సుమారు రూ.13,923 కోట్లు. ఈ ప్రాజెక్టుతో, నూతన ఆయకట్టు కింద దాదాపు 18.3 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాన్ని, ఉపయోగంలో ఉన్న మరొక 18.7 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని యోచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద 3 ఆనకట్టలు ఉన్నాయి. ఒకటి మేడిగడ్డ ఆనకట్ట. దీని నీటి నిల్వ సామర్థ్యం 16.17 టీఎంసీ (శతకోటి ఘనపుటడుగులు). రెండోది అన్నారం, దీని సామర్థ్యం 10.87 టీఎంసీ. మరొకటి సుందిళ్ల, దీని సామర్థ్యం 8.83 టీఎంసీ. ఇప్పుడు వివాదంలో నిజానికి ప్రమాదంలో పడిన లక్ష్మీ ఆనకట్ట లేదా మేడిగడ్డ ఆనకట్ట జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో, మహదేవపూర్ మండలంలో ఉంది. 2019–20లో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టులో ఇది అంతర్భాగం. ప్రాణహిత సంగమానికి 22 కిమీల దిగువన గోదావరి నదిపై 85 బేలను (68 స్పిల్‌వే బేలు, 17 కాలువలు లేదా తూములు) కలిగి ఉంది. ఈ ఆనకట్ట పొడవు 1625 మీ. వెడల్పు (కాంక్రీట్ బల్లకట్టు) 110 మీ. వెడల్పు (యాప్రాన్‌తో) 259 మీ. బిలాల (వెంట్) సంఖ్య (గేట్లు) 85 (8 బ్లాకులలో).

ఇప్పుడు తెలంగాణ ప్రజలను కలవరపరుస్తున్న పరిణామం ఏమిటి?

21.10.2023న మేడిగడ్డ లక్ష్మీ ఆనకట్ట కింద గేట్ల నుంచి పెద్ద శబ్దం వినిపించింది. ఆరుస్తంభాలు కొన్ని అంగుళాల మేర భూమిలోకి దిగిపోయాయి. అందరినీ దిగ్భ్రాంతికి గురి చేస్తూ 7వ బ్లాకు వద్ద 20వ నెంబర్ వారధి స్తంభంలో పెద్ద పగులు కనిపించింది. ఆనకట్టలో ఉండే నీటిమట్టం 16 టీఎంసీలు కాగా, ఘటన జరిగిన సమయంలో 10 టీఎంసీలు ఉంది. దీనిని గమనించిన వెంటనే, అధికారులు నిల్వ ఉంచిన 10 టీఎంసీల నీటిని ఆనకట్టకు గల 85 గేట్ల ద్వారా దిగువన ఉన్న హెచ్ఓ కేంద్రాలు/ ప్రాజెక్టులకు వదిలారు. నీటిపారుదల, తాగునీటి కోసం నిల్వ చేసిన ఆ 10 టీఎంసీల నీటిని దిగువన నివసిస్తున్న ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా హఠాత్తుగా విడుదల చేశారు. ఇది ప్రాజెక్టు ప్రయోజనాన్ని ప్రశ్నార్థకం చేసింది.

ఎవరు ఏమన్నా, ఈ పరిణామం పెద్దగా చర్చ

లీకేజీతో నీరు ఉబికి వచ్చింది. బ్యారేజీలో 38 నుంచి 40 పిల్లర్ల మధ్య ప్రాజెక్టుకు బుంగ ఏర్పడింది. వరద నీరు విడుదలయ్యే ప్రదేశంలో అడుగు నుండి నీరు పైకి ఉబికి వచ్చింది. ఇది గమనించిన వెంటనే అప్రమత్తమైన ఇంజనీరింగ్ అధికారులు ఇసుక సంచులు వేసి ఊటలను నిలువరించే ప్రయత్నం చేశారు. బుడగలు వచ్చే ప్రదేశంలో ఇసుక, మెటల్ నింపిన సంచులను వేయించారు. ఈ ఊటలతో పాటు నీటిలోని ఇసుక ఉబికి పైకివస్తే ప్రమాదమని అధికారులు భావించి.. అప్పటికే సరస్వతి బ్యారేజీలో 8 టీఎంసీల నీళ్లుండగా గేట్లు తెరిచి దాన్ని కూడా ఖాళీ చేశారు. ఈలోగా కేంద్ర బృందం నివేదిక ఇవ్వడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. తర్వాత సుందిళ్లనూ ఖాళీ చేశారు. మొత్తంగా మేడిగడ్డ కుంగిన కారణంగా మూడు రిజర్వాయర్లలోని 23 టీఎంసీలను ఖాళీ చేసేశారు. బ్యారేజీలలో నీళ్లన్నీ దిగువకు వదలడంతో గోదావరి నది ఇప్పుడు వెలవెల బోతోంది. నాలుగేళ్ల క్రితం నాటి పరిస్థితి ఇప్పుడు కనిపిస్తోంది. ఇటు ఎగువన గోదావరిఖనిలో, కాస్త దిగువన మంథనిలో నాలుగేండ్లుగా నిండుగా కనిపించిన గోదావరి నది ఇప్పుడు బోసిపోయింది. నదిలో రెండు వైపులా ఒడ్డును తాకుతూ ప్రవాహం ఉండేది. కానీ, ఇప్పుడు నీరు ఖాళీ అవడంతో ఇసుక తేలి కనిపిస్తున్నది. ఈ కారణంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో గోదావరికి ఒడ్డున ఉన్న పంట భూములు కూడా బయటపడ్డాయి. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగడంతో ఎగువనున్న అన్నారం బ్యారేజీలోకి ఎత్తిపోతలు నిలిచిపోవడంతో పాటు.. ఇప్పటికే బ్యారేజీలో ఉన్న నీళ్లు కూడా పూర్తిగా దిగువకు వదిలేయడంతో మంథని గోదావరిలోను ఇదే పరిస్థితి. గోదావరి రెండు పాయలుగా విడిపోయింది. పుష్కర ఘాట్ వద్ద నీటిమడుగు, నది మధ్యలో చిన్నపాటి రాతి గుట్ట కనిపిస్తోంది, అలాగే నాలుగేళ్లుగా నీటిలో మునిగి ఉన్న రామలింగేశ్వరుడు భక్తులకు దర్శనమిస్తుండగా రెండు రోజులుగా ప్రజలు పూజలు నిర్వహిస్తున్నారు. ఒకప్పటి గోదావరిని మళ్లీ చూస్తున్నామని పుణ్య స్నానానికి వచ్చిన భక్తులు చెబుతున్నారు. గోదావరిలో నీరు తగ్గిందని తెలిసి చాలామంది చూసేందుకు వస్తున్నారు.

వెంటాడుతున్న లోపాలు

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కలల ప్రాజెక్ట్

నీయాంశం కాకుండా జాగ్రత్త పడ్డారని అనిపిస్తుంది. కేంద్రం స్పందన ఏమిటి?

జ: భారత జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ వెంటనే స్పందించింది. ఆనకట్ట భద్రతా చట్టం 2021లోని షెడ్యూలు రెండో పేరా,8 ప్రకారం మేడిగడ్డ ఆనకట్ట స్తంభాలు కుంగడానికి కారణాలను పరిశీలించేందుకు ఆరుగురు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ, తెలంగాణ నీటిపారుదల, సీఏడీ విభాగం ఇంజినీర్ – ఇన్ – చీఫ్ (ఇఎన్‌సి– జనరల్)తో 23 అక్టోబర్‌న హైదరాబాదులో చర్చలు జరిపింది. మరునాడే, 24 అక్టోబర్‌న ఆనకట్టను తనిఖీ చేసింది. ఆనకట్ట పరిధిలోని భాగ్యాములతో మరొక దఫా చర్చలు నిర్వహించింది. మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధం చిన సర్వే, ప్రణాళిక, నమూనా, నిర్వహణ లకు సంబంధించిన సమాచారాన్ని, వివిధ డేటాను అక్టోబర్ 29, 2023 నాటికి సమర్పించవలసిందిగా నిపుణుల కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. గడువు ముగిసిన తర్వాత, రాష్ట్రం తమకు అందించిన పత్రాలన్నింటినీ ఆనకట్ట భద్రతా కమిటీ విశ్లేషించి, నివేదికను తయారు చేసి నవంబర్2, 2023 నాటికి దానిని రాష్ట్రానికి పంపారు.

నివేదిక ఏం చెప్పింది?

ఇది పెద్ద నివేదిక. ఈ పరిణామాన్ని పరిశీలిం చేందుకు నిపుణుల కమిటీ 20 అంశాల జాబితా కోరింది. కానీ తెలంగాణ నీటిపారుదల, సీఏడీ విభాగం కేవలం 11 అంశాలకు సంబంధించిన వివరాలనే అందచేసింది. వారి నుంచి సాధారణ నిర్మాణ వివరాలు, రుతుపవనాల ముందు, రుతుపవనాల తర్వాత చేసిన తనిఖీల నివేదికలు, పూర్తి చేసిన నివేదికలు, నాణ్యత నియంత్రణ నివేదికలు, గేట్ల పరిస్థితి సహా అనేక ఇతర ఇన్‌పుట్లను కోరగా, జాబితాలో కొన్నింటిని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందించడమే కాకుండా, కమిటీకి ఇన్‌పుట్లను నిరాకరించి ఆనకట్ట భద్రతా చట్టం 2021లోని అంశాలను ఉల్లంఘించింది.

స్తంభాల కుంగుబాటుకు ప్రాథమిక కారణం ఆనకట్ట తెప్ప (రాఫ్ట్)ను స్థిరీకరించడంలో వైఫల్యం ఉంది. ఈ స్తంభాలు అస్థిరమై, కదిలి, పగుళ్లు విచ్చాయి. ప్రాజెక్టు ప్రణాళిక, రూకల్పనలోనూ లోపాలు ఉన్నాయి. ఈ ఆనకట్టను తేలియాడే నిర్మాణంగా రూపకల్పన చేశారు కానీ, దృఢమైన దానిగా నిర్మించారు. ఆనకట్ట యజమానులు దీనిని 2019–20లో ప్రారంభించిన తర్వాత సిమెంట్ కాంక్రీట్ బ్లాకులు లేదా ఆప్రాన్ల ప్రారంభాన్ని తనిఖీ లేదా నిర్వహించడం చేయలేదు. ఆనకట్ట యాజమాన్య ఈ నిర్వహణా లోపమే క్రమంగా ఆనకట్టను బలహీనం చేసి, అది విఫలమయ్యేందుకు దారి తీసింది. ఇది కార్యాచరణ, నిర్వహణలో ముఖ్యమైన లోపం. ఇప్పుడు కమిటీ ఆనకట్టను పూర్తిగా మరమ్మతు చేసే వరకు నిరుపయోగమైనదిగా పరిగణిస్తున్నది. దెబ్బతిన్న బ్లాకును నిర్మాణాత్మకంగా పునరుద్ధరించాలి. ఎందుకంటే, ఇతర బ్లాకులు కూడా ఈ విధంగానే విఫలమయ్యే అవకాశాలు ఉన్నాయి. అంటే, ఇది మొత్తం బ్యారేజీని మరమ్మతు చేయవలసిన అవసరాన్ని గుర్తుచేస్తున్నది. ప్రస్తుత పరిస్థితుల్లో రిజర్వాయర్‌ను నింపడం ఆనకట్టకు హానికలిగిస్తుంది. అన్నారం, సుందిళ్ల కూడా ఇటువంటి నమూనాలు, నిర్మాణ పద్ధతులు ఉండటం వల్ల అవి కూడా ఈ విధంగా విఫలమయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనిని సూచిస్తూ అన్నారం ఆనకట్ట దిగువన సంకేతాలు ఉరకలేస్తున్నట్టు కనిపిస్తున్నది. కనుక ఈ ఆనకట్టలలో కూడా బలహీనపడడం, ఇతర సమస్యలను సూచిస్తున్న సంకేతాల కోసం తక్షణమే పరీక్షించాలి.

ఈ స్థాయి ఆనకట్ట భద్రతకు తీసుకోవలసిన చర్యల గురించి అసలు చట్టాలు ఏం చెబుతున్నాయి?

ఆనకట్ట పరిరక్షణ చట్టంలోని సెక్షన్ 31 ప్రకారం – డ్యామ్ నిర్మాణకర్త ప్రతి ఏడాది దాని పరిరక్షణ యూనిట్ ద్వారా రుతుపవనాల ముందు, తర్వాత ఇటువంటి ప్రతి డ్యామ్‌ను తనిఖీ చేయాలి. ఇది ఇక్కడా వర్తిస్తుంది. వరదలు వచ్చినప్పుడు, తర్వాత, భూకంపాలు లేదా ఏదైనా ప్రకృతి లేక మానవ తప్పిదాలు జరిగినప్పుడు, ఆనకట్టలో ఏదైనా సమస్యాత్మక లేక అసాధారణ లక్షణం కనిపిస్తోందేమో పరీక్షించాలి. వరదలు వచ్చి కాళేశ్వరం దగ్గర అంత నష్టం జరిగినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పాలి. అన్నివేళలా ఆనకట్ట నిజ పరిస్థితిని నిర్ధారించేందుకు రుతుపవనాల ముందు, తర్వాత తనిఖీ చేయడం ప్రతి యజమానిపైన ఉన్న తప్పనిసరి బాధ్యత అయినప్పటికీ, 2019 నుంచి సాధారణ నిర్వహణలో భాగంగా ఎటువంటి తనిఖీ చేయలేదు, నాణ్యతా నియంత్రణ నివేదికలను నిర్వహించడం లేదా, గేట్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయడం కూడా జరుగలేదు.

అంటే నిర్మాణం సమయంలోను, నిర్వహణలోను కూడా లోపాలు ఉన్నాయనే అనుకవాలి!

ప్రణాళిక, నమూనా, నిర్మాణం, ఆనకట్ట నిర్మాణంలోని కార్యాచరణ దశల్లో అవకతవకలు, అక్రమాలు జరిగాయని 01.11. 2023న ఇచ్చిన ఎన్‌డి ఎస్ఎ తనిఖీ నివేదిక నిర్దిష్టంగా చూపింది. ఇవే తప్పులను నిర్వహణ దశలో కూడా చేయడం వల్ల ఈ ఘటన సంభవించింది. ఈ నిర్దిష్ట ఆనకట్టల కోసం ఒకే రకమైన నమూనా పద్ధతిని, సాంకేతికతను అనుసరించడం వల్ల, ఇప్పటికి ఇతర రెండు ఆనకట్టలలోని ఆందోళనకరమైన సమస్యలపై నివేదించడం వల్ల, భారీ మొత్తంలో నిల్వ చేసిన నీటిని వృధాగా వదిలివేశారు. కనుక, ఈ నీటి పారుదల ప్రాజెక్టు అసలు లక్ష్యం నెరవేరడం లేదు. దానిని ఫలవంతంగా, ప్రయోజనకరంగా మార్చేందుకు తప్పులను సరిదిద్దు కోవలసిన అవసరం ఉంది. ★

కాళేశ్వరం. దాదాపు లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా ప్రచారం చేసుకుంటోంది బీఆర్ఎస్ సర్కార్. విపక్షాలు మాత్రం ఆది నుంచి కాళేశ్వరాన్ని తెల్లఏనుగు అనే అభివర్ణిస్తున్నాయి. విపక్షాలు ఆరోపిస్తున్నట్లే మొదటి మూడేళ్లపాటు కాళేశ్వరం మోటార్లు పని చేయలేదు. భారీ వర్షాలతో ప్రాజెక్ట్ నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన అవసరం రాలేదు. ఆ తర్వాత రెండేళ్లు వరదలకు ముందే 35 టీఎంసీల నీళ్లను ఎత్తిపోసినా తర్వాత భారీ వర్షాలకు వరదలు రావడంతో ఎత్తిపోసిన నీరంతా మళ్లీ నదిలో కలిసి పోయింది. ఈ క్రమంలోనే గత యేడాది జూలైలో గోదావరి నదికి భారీ వరదలు వచ్చినప్పుడు సరస్వతీ బ్యారేజీగా పిలుచుకుంటున్న అన్నారం బ్యారేజీ, కన్నెపల్లి బ్యారేజీ పూర్తిగా మునిగిపోయాయి. దీంతో కాళేశ్వరం బాహుబలి మోటర్లు జలమయమయ్యాయి. కన్నెపల్లి పంపు హౌస్‌లోకి భారీగా వరద చేరడంతో 17 బాహుబలి మోటార్లు నీటిలో మునిగిపోయాయి. పంప్ మోటార్లపైన 10 మీటర్ల ఎత్తు వరకు నీరు చేరి, బురద ముంచెత్తింది. మోటార్లు రన్ చేయాలంటే నీటితో పాటు బురదను ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చింది. అటు మంథని మండలంలో ఉన్న అన్నారం సరస్వతీ పంప్ హౌస్ కూడా నీట మునిగింది. మొత్తం 12 మోటర్లలోకి నీళ్లు చేరాయి. ఈ పరిణామం నీటిపారుదల శాఖకు తలకుమించిన భారంగా మారిపోయింది. మేడిగడ్డ గ్రామం వద్ద ఉన్న కన్నెపల్లి పంప్‌హౌస్ పూర్తిగా ధ్వంసమవగా, పెద్దపల్లి జిల్లా మంథని సమీపంలో గోదావరి ఎగువన అన్నారం వద్ద ఉన్న మరో మెగా పంప్ హౌస్‌కు కూడా భారీ నష్టం వాటిల్లింది. వీటిని పునరుద్ధరించడానికి దాదాపు రూ. 1500 కోట్లు ఖర్చయినట్లు అంచనా.

కరెంటు బిల్లుతో రాష్ట్ర ఖజానా ఖాళీ

కేసీఆర్ ఆనాలోచిత నిర్ణయం వల్ల లక్షల కోట్ల రూపాయలు నిరుపయోగం అయ్యాయని విమర్శలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి. గత యేడాది వరదల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పంప్‌హౌస్‌లు మునిగిపోయే సమయానికి ప్రాజెక్టు నిర్మించి మూడేళ్లు గడిచాయి. ఆ మూడేళ్ల కరెంటు బిల్లుల లెక్కలు చూసిన వాళ్లందరికీ కళ్లు బైర్లు కమ్మాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తొలి ఏడాది 2019–20లో 66 టీఎంసీల నీటిని ఎత్తిపోయగా.. రూ. 1105.82 కోట్ల కరెంట్

మన దుబ్బాక... మన ఎమ్మెల్యే
మన 'రఘున్న'
మన అభివృద్ధి మన చేతుల్లోనే...!
పోలింగ్ తేదీ
NOVEMBER
30
2023
కమలం గుర్తుకే మన ఓటు!
ఎం. రఘునందన్ రావు
దుబ్బాక నియోజకవర్గ
బి.జె.పి. ఎం.ఎల్.ఎ. అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 2023 30
గోషామహల్ నియోజకవర్గ
బి.జె.పి అభ్యర్థి
రాజాసింగ్

కుంగిన మేడిగడ్డపై రోడ్డు

బిల్లు వచ్చింది. ఇక, రెండో ఏడాది 2020–21లో 33 టీఎంసీల నీటిని తరలించగా రూ. 984.77 కోట్ల బిల్లు వచ్చింది. మూడో ఏడాది 2021–22లో తొలి ఆరు నెలలు చూస్తే.. మూడేళ్లలో మొత్తం రూ. 3,600 కోట్ల విద్యుత్ బిల్లు వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక సాగర్‌కు నీళ్లను ఎత్తిపోశారు. ఇందుకోసం మూడేళ్లలో రూ. 866.21 కోట్ల కరెంట్ బిల్లు వచ్చింది. ఈ లెక్కన చూస్తే ఒక టీఎంసీ నీటి ఎత్తిపోతకు రూ.25.7 కోట్ల రూపాయల కరెంట్ బిల్లు వచ్చిందని అధికారులు లెక్కలు వేశారు. ఈ రకంగా చూసుకుంటే ఎకరం సాగు కోసం కరెంట్ బిల్లే 21 వేల 810 రూపాయలు వస్తుందని లెక్క కట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 19 పంప్ స్టేషన్లు నిర్మించారు. మొత్తం 82 మోటార్లు బిగించారు. ఇందుకోసం 4 వేల 627 మెగావాట్ల పవర్ అవసరం అవుతుందని ప్రభుత్వం మొదట అంచనా వేసింది. యూనిట్‌కు రూ. 6.30ల చార్జ్ పడుతుందని, ఈ లెక్కన ఏడాదికి 8 వేల 541 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

మరోవైపు ప్రభుత్వ అధికారులు మొదటి మూడేళ్లలో 140 టీఎంసీల నీటిని కాళేశ్వరం నుంచి ఎత్తిపోశామని చెప్పినా.. అందులో వినియోగించింది సగం కూడా లేదంటున్నారు సాగునీటిరంగ నిపుణులు. 2001 జూలై మొదటి వారంలో మూడు పంప్‌హౌస్‌లను ఆన్ చేసి నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎత్తి పోశారు. అయితే తర్వాత భారీ వర్షాలు రావడంతో గోదావరికి వరద వచ్చింది. ఎల్లంపల్లి గేట్లు ఎత్తి ఆ నీటిని అనివార్యంగా దిగువకు వదిలేశారు. దీంతో మేడిగడ్డ నుంచి ఎత్తిపోసిన నీటిని ఎల్లంపల్లి ద్వారా మళ్లీ నదిలోకి పంపించారు. దీనిపై అప్పట్లో తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టుతో నిర్వహణా భారం తప్ప పెద్దగా ఉపయోగం లేదని అంటున్నారు. ఈ కరెంటు బిల్లుల కారణంగా కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగుచేసే ఆయకట్టు మొత్తాన్ని ఈ యేడాది భారీగా తగ్గించారు. ఎందుకంటే.. ఈ ప్రాజెక్టు నీటిద్వారా సాగుచేసే ఎకరాల మొత్తం పెంచితే. కరెంటు బిల్లు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తుందని ప్రభుత్వం గ్రహించింది.

వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో 37 లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందు తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ప్రాజెక్టు వ్యయం ఆధారంగా ఈ మేరకు లెక్కలు వేసింది. కానీ, గడిచిన ఏడాది వరదల్లో పంప్‌హౌస్‌లు మునిగిపోకముందే 2022 ఖరీఫ్ సాగునీటి ప్రణాళికలో వీటిని పక్కన పెట్టేసింది. అన్ని మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా 39 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వం ఖరీఫ్ సాగునీటి ప్రణాళిక ప్రకటించింది. అందులో కేవలం 57 వేల ఎకరాలకే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రాజెక్టు ప్రారంభించిన మూడో ఏడాదిలో 57 వేల ఎకరాలకే ఎందుకు పరిమితం చేశారో అన్నది చాలామందికి అంతుచిక్కలేదు. గోదావరి నీటిని కూడా 5.70 టీఎంసీలే ఎత్తిపోయాలని నిర్ణయించింది. ఎందుకంటే ఎత్తిపోతల కరెంటు బిల్లులు వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ఆ అనుభవంతోనే కాళేశ్వరం ద్వారా కేవలం 57 వేల ఎకరాలకే నీరు ఇవ్వాలని అధికారులు కుదించారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రకటించిన 37 లక్షల 30 వేల ఎకరాలకు కాళేశ్వరం నీళ్లిస్తే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని గ్రహించే ఈ నిర్ణయం తీసుకున్నారని సాగునీటిరంగ నిపుణులు నిర్ధారణకు వచ్చారు.

జాతీయ హోదా డిమాండ్ వెనుక

వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు రాష్ట్రప్రభుత్వం అధికారికంగా ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా అడగలేదని చెబుతున్నారు. లక్ష

కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో 37 లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందు తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ప్రాజెక్టు వ్యయం ఆధారంగా ఈ మేరకు లెక్కలు వేసింది. కానీ, గడిచిన ఏడాది వరదల్లో పంప్‌హౌస్‌లు మునిగిపోకముందే 2022 ఖరీఫ్ సాగునీటి ప్రణాళికలో వీటిని పక్కన పెట్టేసింది. అన్ని మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా 39 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వం ఖరీఫ్ సాగునీటి ప్రణాళిక ప్రకటించింది. అందులో కేవలం 57 వేల ఎకరాలకే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.



కాళేశ్వరం ప్రాజెక్ట్

కోట్ల రూపాయలు ఖర్చు చేసి.. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసిన తర్వాత దానికి వయబులిటీ లేదని నిర్ధారణ అయ్యాక.. ఆ సమస్యను పక్కదారి పట్టించేందుకే తెలంగాణ ప్రభుత్వం జాతీయ హోదా గురించి డిమాండ్లు మొదలు పెట్టిందని అంటున్నారు. జాతీయ హోదా కావాలంటే దాని నీటి లభ్యత, విద్యుత్, తాగునీరు, పునరావాసం, అంతర్‌రాష్ట్ర, సమస్యలు, ఆర్థిక వెసులుబాటు పరిశీలించి సీడబ్ల్యూసీ అనుమతి ఇస్తుంది. అప్పుడు ప్రాజెక్టు అడ్వైజరీ కమిటీ క్లియరెన్సు ఇస్తుంది. ఆ తర్వాత జాతీయ హోదాకు హైవపర్ స్టీరింగ్ కమిటీ ప్రతిపాదన చేస్తుంది. అప్పుడు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పరిశీలించి ఆమోదం ఇస్తుంది. ఆ తర్వాత కేంద్ర క్యాబినెట్ ఆమోదం వస్తుంది. అప్పుడే జాతీయ ప్రాజెక్టుగా పూర్తిస్థాయి అనుమతి లభిస్తుంది. ఇవి ఏవీ లేకుండా ప్రాజెక్టు కట్టేసి, జాతీయ హోదా డిమాండ్ చేయడం, కేవలం వైఫల్యాల నుంచి తప్పించుకునే ప్రయత్నమే అన్న వాదనలు ఉన్నాయి.

ఇంజనీరింగ్ అద్భుతం!

నిర్వహణ అంతులేని భారం

గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే భారీ ఎత్తి పోతల పథకం అని అప్పటి టీఆర్ఎస్.. ఇప్పటి బీఆర్ఎస్ నేతలు కోరస్ పాడారు. ఇదొక ఇంజనీరింగ్ అద్భుతమని, కేసీఆర్ అపర భగీరథుడని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఉపయోగించినవి బాహుబలి మోటార్లని అప్పట్లో ప్రతిచోటా ప్రచారం చేశారు. కానీ ప్రపంచ అద్భుత కాళేశ్వరం, కేసీఆర్ రీ ఇంజనీరింగ్ ప్రాజెక్టు గోదావరి వరద ఉధృతికి కకావికలమైంది. మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటులో పాతుకు పోయింది. అప్పటి వరదల్లో బాహుబలి మోటార్లు తుక్కుతుక్కయ్యాయి. ఇప్పుడు మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటు, అన్నారంలో బుంగలు కాళేశ్వరం కీర్తిని అమాంతం పాతాళంలోకి పాతరేశాయి. ఆగమేఘాల మీద పనులు, హడావిడి రీ ఇంజనీరింగ్‌లు, పంపు హౌస్‌లు కనీస నాణ్యతని, భద్రతను గాలికొదిలి నిర్మించడం చూస్తే.. ఇప్పుడు దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నీరు పల్లమెరుగుతుందన్న సహజత్వాన్ని ఛాలెంజ్ చేస్తూ.. ప్రకృతి నియమాలను కాలదన్ని నీటి ప్రవాహానికి ఎదురొడ్డి తోడిపోస్తామంటూ కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేయించారన్న ఆరోపణలు ఇప్పుడు బలపడుతున్నాయి. బడ్జెట్ పెంచుకోవాలనే.. ఫలితంగా పంచుకోవాలనే బడా కాంట్రాక్ట్ లీడర్ డ్రివెన్ ప్రాజెక్టే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ప్రజాప్రయోజన ప్రాజెక్టు కాదని, సుస్థిర ప్రాజెక్ట్ అసలే కాదని విమర్శకులు కోడైకూస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు వరద గేట్ల సామర్థ్యం రెండున్నర, మూడు లక్షల క్యూసెక్కులు, కానీ, గేట్ల ఫ్రీబోర్డుపై



నీట మునిగిన పంపుహౌస్‌లు

నుంచి వచ్చిన ఆరున్నర లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని నిలబడింది. కానీ, కాళేశ్వరం విషయంలో జరిగింది వేరు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించినా.. దాని సుస్థిరతపై శ్రద్ధ లేకపోవడం వల్లే మునిగిందంటున్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉంటే ఇంత విధ్వంసం ఉండేది కాదని, మంచిర్యాల, మంథని, రామగుండం, గోదావరిఖని ప్రాంతాల్లో ప్రజల ఆవాసాలు, వేల ఎకరాల పంటలు మునిగి, వందల కోట్ల నష్టం జరిగేది కాదని వాదిస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పనిచేసినా నష్టమే, చేయకున్నా నష్టమే. ప్రాజెక్టు నడిస్తే ఏటా ఖర్చు రూ. 15వేల కోట్లు. అయినా ప్రతిపాదిత లక్ష్యం మేరకు చిట్ట చివరివరకు నీళ్లు ఇవ్వడం అసాధ్యం. ఎక్కడి వరకు ఎత్తిపోతలు పంటలకు ఆర్థికంగా అనువుగా ఉంటుందో, అక్కడి వరకే కాళేశ్వరంను కట్టడి చేయాలి. లేకపోతే అది తెలంగాణను మింగేసే పరిస్థితి వస్తుంది. గోదావరి నుంచి నీటిని అనేక దశల్లో మల్లన్నసాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లకు ఆపైన కూడా ఎత్తిపోయడం, కోట్ల రూపాయల కరెంటు బిల్లులు ఇతరత్రా భారం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గొడ్డలిపెట్టులా మారుతుందన్న వాదనలు చుట్టుముడుతున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై ఎన్నికలవేళ విపక్షాలన్నీ కేసీఆర్‌కు ఉచ్చు బిగుస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందంటూ ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ఇక, భారతీయ జనతాపార్టీ నేతలు మరింత దూకుడుగా ముందుకెళ్తున్నారు. రాష్ట్రస్థాయి నేతల నుంచి జాతీయస్థాయి నేతలు, కేంద్రమంత్రులు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం అవినీతి మయమన్న ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇక, ప్రచారంలో భాగంగా తెలంగాణకు వచ్చిన బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్రంగా విచారణ జరిపించి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ఇదే అంశంపై దృష్టపెడతామని హెచ్చరించారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



పోలింగ్ తేది
నవంబర్ 30
2023
కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పెరుమాళ్ళపల్లి విజయరాజు
జనననసేన బలపరిచిన మధిర నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి
దళత మోర్చా రాష్ట్ర కార్యదర్శి

కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
నకిరేకంటి మొగులయ్య
నకిరేకల్ నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి



కమలం గుర్తుకు ఓటెద్దాం!
బి.జె.పి ని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
30 నవంబర్ 2023
రవి కుమార్ నున్నా
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ
బి.జె.పి. అభ్యర్థి
BJP
BJP

ఓటు

నవంబర్ 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. రాజకీయ పార్టీలు/వాటి అభ్యర్థులు ప్రచారంలో తీవ్రంగా పోటీ పడుతున్నారు. అమలుకు నోచుకోని హామీలు, ఉచితాలు, ఆర్థిక ప్రలోభాలు ప్రకటిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు కొన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. హామీల హోరుకు, పాటలకు ఓటర్లు ప్రభావితం కాకుండా ఉత్తమ అభ్యర్థిని ఎన్నుకోవడంలో విజ్ఞత ప్రదర్శించి, తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలి.

ఎన్నికలంటే నాయకులకే పరిమితమైనవను కుంటూ, సాధారణ పౌరులు వాటి పట్ల బాధ్యతగా ఉండకపోవడం వల్ల, అవినీతిపరులు చట్టసభలకు ఎన్నికవుతున్నారు. సంపాదనకు రాజకీయాలు మార్గమైనాయి. దోచుకో దాచుకో అన్న తీరులో పాలన మారింది. మధ్య తరగతి, బీసీ, బడుగు బలహీనవర్గాలను చట్టసభల్లో ప్రవేశించకుండా అడ్డుకునే వికృత రాజకీయం కొనసాగడం శోచనీయం. బ్రిటిష్ పాలన విముక్తి కోసం పోరాడిన భారతీయులు స్వాతంత్ర్యానంతరం చట్టసభలకు జరిగే ఎన్నికల్లో ఉదాసీన వైఖరి అవలంభించడం వల్ల అవి నేరపూరిత మవుతున్నాయి. ఒక వ్యవస్థ భవిష్యత్తు మీద తీవ్ర ప్రభావం చూపుతాయి.

ఎన్నికలలో కొన్ని పార్టీలు గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఫలితంగా పార్టీ కోసం పనిచేసినవారు, ప్రజా ఉద్యమాలు చేసిన త్యాగశీలురు, సిద్ధాంత నిబద్ధత కలిగిన నేతలకు టికెట్లు దక్కడం లేదు. దీనితో రాజకీయాలంటే ధనబలం, కండబలం కలిగినవారికే అన్న అభిప్రాయం స్థిరపడుతోంది.ఇటీవలి కాలంలో అసెంబ్లీలకు ఎన్నికైన కొందరి వ్యక్తులలో విపరీత పోకడలను చూడవలసి వస్తున్నది. వారు ప్రజల గురించి మాట్లాడుతున్న సందర్భాలు తక్కువ. తమ నేతను వారు పొగుడుతున్న తీరు జుగుప్సాకరంగా ఉంది.ముఖ్య నాయకుడినీ, వారి కుటుంబీకులనీ ఆకాశానికెత్తివేయడమే లక్ష్యంగా ఈ పొగడ్తలు సాగుతున్నాయి. దీనికి అసెంబ్లీ వేదిక కావడం అత్యంత హేయం. కనీసం ఈ ధోరణి నుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం. ప్రాంతీయతను రెచ్చగొట్టేందుకు సదా సిద్ధంగా ఉంటున్నవారిని గుర్తించడం అవసరం. జాతీయ పార్టీల నేతలు వేరే ప్రాంతాల నుంచి వస్తారు. తమ పార్టీల అభ్యర్థులకు ప్రచారం చేస్తారు. అది రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కు. ఈ సంగతి మరచి ఈ రాష్ట్రం తమ సొంతం అన్నట్టు బయటివారు రాకూడదని మాట్లాడడం అసలు ప్రజాస్వామిక స్ఫూర్తికే విరుద్ధం.

మన తల రాతను మార్చేది ఎన్నికలే

వ్యవస్థకు సంబంధించిన అన్ని రంగాలను శాసిస్తూ మన జీవితాలను, భవిష్యత్తును, పిల్లల భవిష్యత్తును మార్చగలిగే సత్తా ఎన్నికలకు ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఎన్నికలంటే సమాజంలోని అన్ని వర్గాలకు సంబంధించినవి. వాటిలో ఓటర్లు సంపూర్ణ భాగస్వాములై తమ స్థితగతులను మార్చుకునేందుకు అనువుగా మలుచుకోవాలి. నిజమైన సార్వభౌమాధికారం ఓటరు చేతిలోనే ఉంది. ఐదేళ్లకు ఒకసారి మన సేవకులను చట్టసభలకు పంపుతాం.పాలనాదక్షుడిని, రాజ్యాంగ చట్టాల పట్ల అవగాహన, పరిజ్ఞానం, ప్రజాసంక్షేమం పట్ల నిబద్ధత ఉన్న అభ్యర్థిని ఎన్నుకొని సుపరిపాలనకు దిశ దశ నిర్ణయించాలి. అందుకే ఓటును అమ్ముకోరాదు.

ఏ పార్టీ, మన దేశాన్ని, మన ధర్మాన్ని రక్షించ డానికి కట్టుబడి ఉంది? ఏ పార్టీ లంచగొండితనంతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నది? అభివృద్ధి సంక్షేమం పేరిట అమలవుతున్న పథకాల ప్రయోజనాలు అధికారంలో ఉన్న వారి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నాయా? అట్టడుగు వర్గాల వారి వరకు వెళుతున్నాయా? వంటి అంశాల మీద ఓటర్లు అవగాహన కలిగి ఉండాలి. సహజవనరులు మానవవనరుల అభివృద్ధికి ఉపయోగపడే దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్దపీట వేసి, పేదరికం, నిరుద్యోగం తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పార్టీకి ఓటు వేయాలి. ప్రగతి శీల సమాజ స్థాపనకు చేయూత నివ్వాలి. మన ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడతాయి! మనం ఓటు వేసేది ఎవరికో అధికారం ఇవ్వటానికి కాదు. మన జాతి తల రాతను మార్చే ఉజ్జ్వల భవిష్యత్తు కోసం.

ఓటు వేసే ముందు గత ఎన్నికల్లో పార్టీలు ఇచ్చిన వాగ్దానాల అమలును పరిశీలించి, ఎన్నికల తాజా మేనిఫెస్టో గురించి ఆలోచించాలి. పార్టీల మేనిఫెస్టో అంశాలు నిర్ణీత పదవీ కాలంలో అమలు అవుతాయా? లేదా? తెలుసుకోవాలి. అవి మొత్తం ఆర్థిక వ్యవస్థను ముంచేవిగా ఉంటే మనను మనం ప్రశ్నించుకోవాలి. రాజకీయాల పట్ల, ఎన్నికల పట్ల, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఆసక్తి, అవగాహన కలిగి ఉండాలి. మనం క్రియాశీలక రాజకీయాలలో లేకపోయినా రాజకీయాల తీరుతెన్నులు తెలుసు

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం, కరీంనగర్

వజ్రాయుధం

కోవటం అందరికి అవసరం.

ఓటు నిశ్శబ్ద విప్లవం

వెగటు పుట్టిస్తున్న ధన రౌడీ రాజకీయాల వల్ల పరువు కోల్పోతున్న ఎన్నికల ప్రక్రియను ప్రక్షాళన చేయడానికి తమ ఓటు హక్కు వినియోగించాలి. అవినీతి అక్రమాల చెరలోంచి జనస్వామ్యానికి స్వేచ్ఛ ప్రసాదించే ప్రజా ఉద్యమానికి విజ్ఞత గల ఓటర్లు నేతృత్వం వహించాలి. ఓటు బుల్లెట్ కంటే బలమైంది. ఓటు ఒక నిశ్శబ్ద విప్లవం. ఓటే మన ఆయుధం! దానితోనే మనం పోరాడాలి. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకోవాలి! మన బతుకులు మనం చక్కపరచుకోవాలి!

ఎన్నికల్లో ప్రతి ఓటరు క్రియాశీలక భాగస్వామి కావాలి. ఓటింగులో తప్పని సరిగా పాల్గొనాలి. ఇతర ఓటర్లను, యువతను తమ ఓటు హక్కు వినియోగించుకో వలసిందిగా ప్రోత్సహించాలి. పోటీ చేసే అభ్యర్థుల గుణ గణాలు వారి సామాజిక సేవా అంశాల మీద విరివిగా చర్చించాలి. మన కులం వాడని, మన జిల్లా వాడని, మన ప్రాంతం వాడని భావించకుండా వాటికి అతీతంగా దేశ, రాష్ట్ర ప్రయోజనాల పట్ల గౌరవం ఉన్నవారిని వారిని ఎన్నుకోవాలి.

ఓటర్లు నిర్లక్ష్యాన్ని, నిర్లిప్తతను సోమరితనాన్ని విడనాడి ఓటింగులో చురుకుగా పాల్గొనాలి. తమ ఓటు ద్వారా ప్రభుత్వ నిర్మాణం జరుగుతుందనే వాస్తవాన్ని మరువద్దు. ప్రజాస్వామ్య రక్షణ ప్రతి ఓటరు సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ప్రజాస్వామ్యాన్ని జనస్వామ్యంగా మార్చే ప్రక్రియలో ఓటర్లదే తుది తీర్పు. ఓటు పదునైన ఆయుధం. దీన్ని ఏవిధంగా సంధిస్తే మన జీవితాలు మారుతాయనేది ఆలోచించాలి. ఏమైనా మనం వేసే 'ఓటు కోహినూర్' వజ్రం కంటే అత్యంత విలువైనది. ఓటు ఓ గొప్ప మార్పునకు సంకేతం. ఓటు ప్రగతికి మేలుకొలుపులా ఉండాలి. మనం తవ్వుకున్న గోతిలో మనం పడకూడదు. ఓటు ఖరీదు వేలల్లో పలుకుతున్నది. అంటే ఓటుకు ఆ డబ్బు ఇచ్చినవాడు రేపు చట్టసభలోకి వెళ్లి కోట్లు గడించకుండా ఉంటాడని అనుకోలేం. అదే వాస్తవాన్ని చూస్తున్నాం. అక్రమ సంపాదనతో ఓటు కొనుక్కుని, ప్రజాస్వామ్యాన్ని కలుషితం చేసేవారి పట్ల తస్మాత్ జాగ్రత్త. ★

బీజేపీ మేనిఫెస్టో

బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ

తాము అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఎస్సీ వర్గీకరణ వేగవంతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. తెలంగాణ శాసనసభ ఎన్నికలకు పార్టీల మేనిఫెస్టోలు వెలువడ్డాయి. ఎన్నికల మేనిఫెస్టోలలో ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ఉచితాలను ప్రకటించడం నేటి వాస్తవం. బీజేపీ తనదైన శైలిలో డబుల్ ఇంజిన్ సర్కారు గురించి మాట్లాడుతూ, తాము వస్తే రాష్ట్రానికి ఎంత లాభదాయకంగా ఉంటుందో వివరించింది. ముస్లింలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని, ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని, సంవత్సరానికి నాలుగు ఉచిత గ్యాస్ సిలెండర్లను ఇస్తామని, పెట్రోల్, డీజిల్ ధరలపై పన్నులు తగ్గిస్తాం అంటూ బీజేపీ ఇచ్చిన హామీలు దిగువ వర్గాలకు, మధ్య తరగతిని దృష్టిలో పెట్టుకుని ఇచ్చినవే. దీనితో పాటు మహిళలకు, విద్యార్థులకు, రైతులకు కూడా కొన్ని ఉచితాలను, హామీలను ప్రకటించింది.

మైనార్టీల పట్ల ప్రేమ

కాంగ్రెస్ పార్టీ కర్ణాటక తర్వాత రెండవ దక్షిణాది రాష్ట్రాన్ని చేజిక్కించుకోవాలని విజయమో వీర స్వర్గమో స్థాయిలో పోరాడుతోంది. అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు పరోక్షంగా ఎఐఎంఐఎం మద్దతునిస్తున్న నేపథ్యంలో, రాష్ట్రంలోని ముస్లింలను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ పార్టీ 'ముస్లిం డిక్లరేషన్'ను ప్రకటించింది. ఇదే అత్యంత వివాదాస్పదమైంది. వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని, ఆలయ భూములను అమ్మి అయినా మైనార్టీలను ఆదుకుంటామని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంతరెడ్డి అన్నట్టుగా సోషల్ మీడియా సైట్లలో విపరీతంగా ప్రచారం జరిగింది. తాను ఆ మాటలు అనలేదని రేవంత్ రెడ్డి ఖండించారు. ఎంఐఎంతో పొత్తు పెట్టుకుని బీఆర్ఎస్, ముస్లిం డిక్లరేషన్ ప్రకటించి కాంగ్రెస్ పార్టీ తమ బుజ్జగింపు ధోరణిని చాటుకున్నాయి.

బీజేపీ మేనిఫెస్టో

☞ తెలంగాణ ప్రగతి పథానికి 25 అంశాల కార్యాచరణను బీజేపీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. అవి:

☞ గతంలో చెప్పినట్టే ఈ మేనిఫెస్టోలోను ఏటా సెప్టెంబరు 17న

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
కేతావత్ లాలు నాయక్
దేవరకొండ నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
కడియం రామచంద్రయ్య
తుంగతుర్తి నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి

హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్టు ప్రకటించారు.

☞ బైరాన్‌పల్లి, పరకాలలో అమరులైన వారిని స్మరించుకుంటూ ఆగస్టు 27ను ‘రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ’ దినంగా నిర్వహిస్తారు.

☞ రజాకారులకు, నిజాంకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన వారి సంస్మరణ కోసం హైదరాబాద్‌లో ఓ స్మారకం, మ్యూజియం నిర్మిస్తారు.

☞ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన కాళేశ్వరం, ధరణి వంటి వివిధ అవినీతిపై, ఆర్థిక అవకతవకలపై రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిటీ నియమిస్తారు.

☞ రాష్ట్రంలోని 52% వెనుకబడిన వర్గాల ఆకాంక్షలను నెరవేరుస్తూ, బీసీ అభ్యర్థిని సీఎంను చేస్తారు.

☞ ఎస్సీల్లోని అత్యంత వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించేలా ఎస్సీ ఉపవర్గీకరణను వేగవంతం చేసే చర్యలు చేపడతారు.

☞ 4 శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు.

☞ మేడారం జాతరకు జాతీయ స్థాయి గుర్తింపు.

☞ పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు.

☞ సింగరేణి ఉద్యోగులకు ఆదాయపన్ను రీ ఇంబర్స్మెంటు.

☞ ద్రవ్యోల్బణం తగ్గించడంతోపాటు సామాన్య పౌరులకు ఊరట కల్గించేందుకు ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే పెట్రోల్, డీజిల్ మీద వ్యాట్ తగ్గింపు. మిగిలిన కొన్నిచోట్ల వ్యాట్ తగ్గించినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం తగ్గించలేదు.

☞ ధరణి స్థానంలో ‘మీ భూమి’ యాప్

☞ అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

☞ పసుపు నగరంగా నిజామాబాద్.

☞ రాష్ట్రంలోని రైతుల ఎరువుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎరువుల సబ్సిడీ (ఎకరానికి రూ.18వేలు) తోపాటుగా.. చిన్న, సన్నకారు రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు రూ.2,500 ఇన్పుట్ అసిస్టెన్స్ అందిస్తాం.

☞ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన జాతీయ పసుపు బోర్డు ద్వారా రాష్ట్రంలో ఉత్పత్తయ్యే పసుపు విలువ మరింత పెరగనుంది. ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేయడం ద్వారా ఆయా ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు బాటలు వేస్తారు.

☞ వరిపై రూ.3,100 మద్దతు ధరను అందిస్తారు. పసుపు కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తారు. తెలంగాణలో ఉత్పత్తయిన మొత్తం బియ్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

☞ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు ఉచిత పంట బీమా సౌకర్యం కల్పిస్తారు.

☞ ఉజ్వల లబ్ధిదారులకు ఉచితంగా ఏడాదికి 4 గ్యాస్ సిలిండర్లు..

☞ ఆడబిడ్డ భరోసా పేరుతో నవజాత ఆడ శిశువుల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్. 21 ఏళ్లు వచ్చిన తర్వాత రూ.2 లక్షలు పొందవచ్చు. డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే విద్యార్థినులకు ఉచిత ల్యాప్టాప్‌లు.

☞ స్వయం సహాయక బృందాలకు నామమాత్రమైన రూపాయి వడ్డీకే రుణాలు.

☞ యూపీఎస్సీ తరహాలోనే గ్రూప్-1, గ్రూప్-2 సహా టీఎస్పీఎస్సీ పరీక్షలను ఆర్నెల్లకోసారి పారదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

☞ ఆసక్తి గల రైతులకు ఆరోగ్యకరమైన ఆవును ఉచితంగా అందిస్తారు.

☞ అర్హత కలిగిన కుటుంబాలకు ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ ఏడాదికి రూ.10 లక్షల ఉచిత ఆరోగ్య కవరేజీ. ఆర్థికంగా వెనుకబాటుకు గురైన కుటుంబాలకు ఏడాదికోసారి ఉచిత వైద్య పరీక్షలు చేయిస్తారు.

☞ కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా హక్కును పొందేందుకు ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం తరపు వాదనలు సమర్థవంతంగా వినిపిస్తారు.

☞ ఉద్యోగస్తులు, పింఛనర్లకు ప్రతినెల 1వ తేదీనే వేతనాలు ఇచ్చేలా చూస్తారు.

☞ వివిధ చట్టాలను ఏకీకృతం, సమన్వయం చేసి ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను రూపొందించే కమిటీని ఏర్పాటుచేస్తారు.

☞ గ్రామాల్లోని అర్హులైన పేదలకు ఇంటి పట్టాలను అందిస్తారు.

☞ వయోవృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ యాత్ర.

☞ తెలంగాణకు చెందిన ఎన్నారైలు, గల్ఫ్ నివాసితుల సంక్షేమం కోసం ప్రత్యేక నోడల్ విభాగం/ మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేస్తారు.

☞ నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ.

☞ డిగ్రీ లేదా ఇతర ప్రొఫెషనల్ బాలికలకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు.

☞ రీఇంబర్స్‌మెంటు బకాయిలు.. వన్టైం సెటిల్మెంటు.

☞ జిల్లాకో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తారు.

☞ రీజినల్ రింగురోడ్డు, ఔటర్‌రింగ్ రైలు ప్రాజెక్టులు. ఉడాన్ విమానాశ్రయాలు..

☞ కాళేశ్వరం ప్రాజెక్టు భద్రత. నీటి ట్రిబ్యునల్ ఏర్పాటు గురించి కూడా ఈ మేనిఫెస్టోలు హామీలు ఉన్నాయి. బీజేపీ తనదైన శైలిలోనే ఇటు హిందుత్వ జాడలను, అటు సంక్షేమం నీడను సమంగా అందిస్తూ తన మేనిఫెస్టోను తయారు చేసింది.

మిగిలిన అభ్యర్థులు

మొత్తంగా 119 అసెంబ్లీ స్థానాలకు ఈసారి 2,898మంది అభ్యర్థులు బరిలో ఉండగా, ఎందుకైనా మంచిదని రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్ పట్ల కూడా తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. సంప్రదాయంగా ఆయన పోటీ చేసే గజ్వేల్ స్థానంలో 114 నామినేషన్లు దాఖలు కాగా, పోటీ చేస్తున్న రెండవ స్థానం కామారెడ్డిలో 58 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో ఎక్కువ మంది స్వతంత్ర అభ్యర్థులే కావడం వల్ల ఎన్నికల రోజు వరకూ ఎవరు నిలుస్తారో, వెనక్కి తగ్గుతారో తెలియకున్నా, తుది పోరులో కేసీఆర్ కనీసం పదిమందితో పోటీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ★





అంజలక్ష్మి

ఆమె జీవితకాలం 94 ఏళ్లు.

మరో ఆరు వసంతాలుంటే, శతాయుష్కురాలు.

1904లో జననం. 1998లో అస్తమయం.

అంటే, తాను మనను వీడివెళ్లి ఇప్పటికి సరిగ్గా పాతిక సంవత్సరాలు.

డిసెంబర్ మూడోతేది తన స్మృతి సందర్భం

ఇంతకీ ఆ పేరు పసల అంజలక్ష్మి. తెలుగుతేజం. గోదావరి ప్రాంతం అత్తిలి వాస్తవ్యురాలు.

శ్రీమంతుల ఇంట పుట్టింది. సిరిమంతుల ఇంటినే మెట్టింది. ఉన్న సంపాదన, సంపద అంతా సమాజానికే అర్పించింది. భరతమాత దాస్యవిముక్తి కోసం ఎంత పోరాడాలో అంతగానూ పోరు సాగించింది. జీవితమంతా సాహసమే. బాల్యం నుంచి వృద్ధాప్యం దాకా.

స్వాతంత్ర్య సమరంలో ముందు నిలిచిన ఆ దంపతుల తనయకు సాక్షాత్తూ భారత ప్రధాని హృదయాభివాదం చేశారు. 'మీ పేరులోనూ భారతీయత వెల్లవిరుస్తోందమ్మా' అంటూ కృష్ణభారతికి నమస్సుమాలందించారు. ఎంత గొప్ప పేరు పెట్టారు మీ తల్లిదండ్రులు అని ఎంతగానో కొనియాడారు నరేంద్ర మోదీ.

ఆ ధన్యజీవనుల నేపథ్యం, మరిన్ని వివరాలు ఇప్పుడు...

సేవా సామ్రాజ్యలక్ష్మి

ఆ ఊరిపేరు దాసుళ్ల కుముదవల్లి. అత్తిలి ప్రాంత పల్లె. వెంకటరామయ్య, వెంకమ్మ. పేరు, తీరులోనూ అన్ని విధాలా సామీప్యత. తొలినుంచీ దేశభక్తి భావనలున్నవారు. వారికి జన్మించింది అంజలక్ష్మి. బడిలో అంతగా చదువుకోలేదు. సంఘాన్ని మాత్రం చిన్నప్పటి నుంచే చదువుతూ వచ్చింది. ఇంటాబయటా కూడా జాతీయతా స్ఫూర్తి తొణికిసలాడుతున్న ఆనాటి వాతావరణం అది. అంతా చూస్తూ అన్నీ వింటూ, ఎన్నో తెలుసుకుంటూ ఉంటుండగానే బాల్యమంతా గడిచింది.

అటు తర్వాత కృష్ణమూర్తితో వివాహం. ఆయనది కూడా గోదావరి ప్రాంతమే. విప్పర్రు గ్రామం. ధనం, గుణం రెండూ బలంగా నిండిన చక్కటి కుటుంబం.

ఉభయుల ఆలోచనలూ పరిపూర్ణంగా కలిశాయి. ప్రత్యేకించి అలనాటి జాతీయోద్యమం వైపు చూపు మళ్లేలా చేశాయి. ఇద్దరూ ఎన్నెన్నో చర్చించుకునే వారు. విముక్తి ఉద్యమ తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలిస్తుండేవారు. భావాలు పంచుకుని, పరిణితి సముపార్జించుకొని, అందరికీ ఆదర్శప్రాయులై నిలిచారు అంజలక్ష్మి జంట.

ముద్దుల కుమార్తెకు తండ్రి పేరులోని 'కృష్ణ' జత చేరింది. భారతదేశ ప్రీతికి అనుసారంగా 'భారతి' అనీ జోడించటం అయింది. అంతా కలిపి కృష్ణభారతి.

అన్యోన్య దాంపత్యం గడుపుతున్న ఆ జంట జాతీయతావాద భావనలు అమోఘం. వారి కార్యాచరణ దృక్పథం అపురూపం. ఆ దంపతులు ఒకనాడు బాపూజీని కలిసి మాట్లాడారు. అది 1921వ సంవత్సరం. అంటే, ఇప్పటికి దరిదాపు శతాబ్దం కిందటి మాట. గాంధీజీని కలుసుకుని తిరిగి తాడేపల్లి గూడెం పరిసరాలకు వచ్చారిద్దరూ.

ఆ రోజుల్లో పరివ్యాప్తమైన సహాయనిరాకరణ ఉద్యమం అంజలక్ష్మి జంటను విశేషంగా ఆకర్షించింది. ప్రచారం చేయడమే కాదు, నేరుగా రంగంలోకి దిగి ఆ ఉద్యమ నాయకులుగా సత్వరమే ఎదిగారిద్దరూ. స్వస్థలంలోనే ఉద్యమం బాధ్యతలను అత్యంత సమర్థంగా నిర్వర్తించారు.

అందులో భాగమా అన్నట్లు, ఆమె సదాసర్వదా ఖద్దరు వస్త్రాలే ధరించేవారు. భారతీయత ఉట్టిపడుతుండేది తనను ఎవరు ఎప్పుడు ఎక్కడ చూసినా!

'తెల్లదొరల్ని తరిమికొడదాం. ఆ పాలకులకు మనం ఏ విధంగానూ సహకరించకూడదు. నిరాకరించాలి. వాళ్లు తిరిగి వెళ్లిపోయే వరకూ ఉద్యమ అగ్ని రగులుతూనే ఉండాలి. రగిలిద్దాం. వ్యాప్తిచేద్దాం. సహాయనిరాకరణ అంటే ఏమిటో ఆంగ్లేయులకు రుచి చూపిద్దాం' అంటూ ప్రసంగాలు చేశారు అంజలక్ష్మి, ఆమె శ్రీవారు కూడా. అనేక మందిని కూడగట్టి, పోరాటదీప్తిని విస్తృతపరిచారు. పికెటింగ్ నిర్వహించారు. ఊరూరా, ఇంటింటా తిరుగుతూ ఖద్దరు దుస్తులను అమ్ముతుండేవారు. రాట్నం గురించి విస్తృత ప్రాచుర్యానికి తెచ్చారు. 'విదేశీయత వద్దు – స్వదేశీయతే ముద్దు' అని వేనోళ్ల చాటారు వారు.

అది 1929. దేశమంతటా పర్యటిస్తున్నారు మహాత్మాగాంధీ. ఆ క్రమంలోనే గోదావరి పరిసర ప్రాంతాల్లోని చాగల్లుకు చేరుకున్నారు. అక్కడి ఒక ఆశ్రమంలో బసచేశారాయన. ఆయనను కలుసుకున్నారు అంజలక్ష్మి దంపతులు. జాతీయోద్యమ నిర్వాహణ రీతికి అన్ని విధాల ప్రభావితురాలైన ఆమె అప్పుడే అక్కడికక్కడే తన ఒంటిమీద నగలను, ఇతర ఆభరణాలను పోరాటనిధికి సమర్పించారు. తమ పసిబిడ్డ ఒంటిమీద ఉన్న గొలుసులను అర్పించారు. అంతటితో ఆగలేదు...

'మహాత్మాజీ! ఇప్పుడేకాదు – ఇక ఎప్పుడు బంగారు ఆభరణాలు వేసుకోను. కుటుంబంలో ఎవ్వరూ స్వర్ణాన్ని ధరించబోం. ఇది నా మాట, ప్రతిజ్ఞ' అని ప్రకటించారు ఆమె.

అనంతర కాలంలో...

సమాజ సంస్కరణలతోనే కాలమంతా గడిపారు అంజలక్ష్మి. అంటరాని తనాన్ని నిర్మూలించటానికి ఎంతో చేశారు. చెప్పటమే కాదు... చేసి చూపించారు. కొందరు దళిత అమ్మాయిలను తానే దత్తత తీసుకున్నారు, చదువు చెప్పించారు, బాగోగులన్నీ చూశారు.

నిత్యం అన్నదానం చేస్తుండేవారామె. ఆకలి తీర్చడం కంటే మించిన పుణ్యకార్యం ప్రపంచంలో మరేది లేదనే వారు. తదుపరి రోజుల్లో ఉద్యమం మరెంతో ఊపందుకుంది. నిరసన కార్యక్రమాల్లో మమేకమయ్యారామె. ప్రదర్శనలు, ఊరేగింపులు, నినాదాలు, బైఠాయింపులు... ఇంకా ఎన్నెన్నో ప్రక్రియలు.

ఊరుకుంటారా ఆంగ్ల పాలకులు? పోలీసులను ప్రయోగించారు. అంజలక్ష్మి అరెస్టు జరిగింది. ఆరునెలల కఠిన కారాగారవాసం విధించారు. తమిళనాడులోని నాటి మద్రాసు (చెన్నై), వేలూరు, ఇతర కారాగారాలకు తరలించారు. శిక్షాకాలం ముగియకుండానే, కొన్ని ప్రత్యేక పరిణామాల వల్ల ఆమె విడుదలయ్యారు. తన పోరు పటిమ అనంతం. కాబట్టే నాటి ఆంగ్ల శాసనాలని ధిక్కరించే ప్రక్రియలలో పూర్తిగా పాల్గొన్నారు. శాసన ఉల్లంఘన ఉద్యమమన్నమాట.

నిర్వాహక ఉద్యమ వేదికగా భీమవరాన్ని నిర్ణయించారు. సభాధ్యక్షులు అంజలక్ష్మి, భర్త కృష్ణమూర్తే! పోలీసు బలగాలు రంగ ప్రవేశం చేసాయి. సదస్సు జరగకుండా అడ్డుపడ్డాయి. అన్ని వైపుల దిగ్బంధం జరిగేలా తెగించాయి.

జంకుతారా ఉద్యమవాదులు? ఇతర నాయకులతో కలిసి సమావేశ స్థలికి చేరుకున్నారు ఆమె. ఎక్కడి నుంచి బయలుదేరారో, ఏ విధంగా నడచి వచ్చారో, ఏ వాహనాన్ని వినియోగించారో, పోలీసు అధికారులకే అంతుపట్టలేదు. పతీ సమేతంగా ప్రత్యక్షమయ్యారా ధీరనేత. ఇరువురూ అక్కడి భవంతి మీద పతాకాన్ని ఎగురువేశారు.

దిమ్మతిరిగి పోయింది. పోలీసులకు!

అప్పటికే ఆమె గర్భవతి. ఆరు నెలలు. శారీరకంగా ఎంత ఇబ్బంది ఉన్నా అసలు ఏ మాత్రం లక్ష్యపెట్టలేదు. బిలబిలా కమ్ముకున్నారు పోలీసులు. విముక్త పోరాటవాదుల్ని చెదరగొట్టాలని చూశారు.

అంజలక్ష్మి కూతురు కృష్ణభారతి కాళ్లకు నమస్కరిస్తున్న ప్రధాని మోదీ

లాఠీలకు పని పెట్టారు. అయినా వెనుతిరగలేదు ఉద్యమశ్రేణి. పైగా, ఇంకెంతో ముందుకు వచ్చింది.

అంజలక్ష్మిని నిర్బంధించారు పోలీసులు. 10 నెలలు జైలు శిక్ష పడింది.

వేలూరు కారాగార గదిలోనే రోజులు గడిచిపోయాయి. ప్రసవమూ అక్కడే. కన్ననూరు కారాగారానికి ఆమెను తరలించడమూ అయింది.

పసికందుతోనే జైలునుంచి విడుదలయ్యారామె.

అన్ని అవరోధాలనూ అధిగమించి వచ్చిన అంజలక్ష్మికి ఊరూవాడా జేజేలు పలికింది. కాలపరిణామ క్రమంలో మరెన్నో మార్పులు చేర్పులు చోటు చేసున్నాయి. సంస్కరణ రంగంలో అగ్రస్థానాన నిలిచారామె. ఎన్ని దానధర్మాలు చేశారో, ఎన్ని వందల మందిని ఆదుకున్నారో లెక్కేలేదు. ధనమంతటినీ పేదల బాగుదలకే వ్యయం చేశారు. బాధితులకు అండదండగా నిలిచారు. ప్రధానంగా వైద్యం మీదనే ఆమె దృష్టి కేంద్రీకరణ. విప్పర్రు ప్రాంతంలోని తన నివాసంలోనే వైద్య వసతులు ఏర్పాటు చేశారు. ప్రధాన స్థాయిన వైద్య నియామకం జరిపారు. సహాయకులుగా భార్యాభర్తలు ఉన్నారు.

ఉద్యమం, సేవ–ఇవి ఆ దంపతులకు కళ్లు. అంతలో స్వాతంత్ర్యం వచ్చేసింది. దేశానికి విముక్తి లభించింది. పరపాలకుల పీడన వదిలింది.

స్వపాలనకు సదవకాశం కలిగింది.

‘జీవన సౌఖ్యామృతమ్ము
చిందిన కళ్యాణి నేను
నీ జీవిత పరిపూర్ణత
నిలిపిన అర్ధాంగి నేను’

అనేలా ఉందామె జీవనయానం. కొంతకాలమయ్యాక, అనూహ్య పరిణామాలు ఎదురయ్యాయి. ‘ఒక్కనాడు నా దేశము’ అనుకునే పరిస్థితులొచ్చాయి. ఆశ్రితజన కల్పకమై అఖిలాశలు పాలించిన వైనం మారింది. ‘వివిధ రూప విద్యోన్నతి, విశిష్టమై వెలయగవలె / వైద్యవిద్య జనసేవా/ భావమ్ము వహింపగవలె’ అనిపించసాగింది.

దురాశా పిశాచా దంష్ట్ర
తుత్తునియలు కావలె!
నిరాశోపహత జాతికి
నిత్యతుష్టి నిలువగవలె!

అనేలా తయారైంది వాతావరణం. *‘ఆనాడే స్వాతంత్ర్యవ ర్ధవంతమై నిలుచును / ఆనాడే నా స్వరాజ్యమానందమ్మందించును’* అనేకునేట్లు చేసింది పరిణామ పరంపర.

స్వాతంత్ర్యానంతర స్థితిలో చీకటి వెలుగు లున్నాయి. ముఖ్యంగా రాజకీయ రంగం తీరుతెన్నులు మారిపోయింది. అనుకూలంగా

జంధ్యాల శరత్‌బాబు

సీనియర్ జర్నలిస్ట్

కాదు/జనహితానికి వ్యతిరేకంగా!

‘ఆకాశం అందుకునే ధరలొకవైపు
అదుపులేని నిరుద్యోగ మింకొకవైపు
అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు
అలుముకున్న ఈ దేశం ఎటు దిగజారు...’

అనిపిస్తోంది అంతా. అందుకే రాజకీయాలకు పూర్తిగా దూరమయ్యారు అంజలక్ష్మి. త్యాగం, దీక్ష, పట్టుదలలను సొంతం చేసుకునేలా కొంతమంది నటిస్తున్నారు. త్యాగచరితుల, ధీరయోధుల కృషి ఫలితాల్ని కొంతమంది తమకే అనుకూలంగా వాడుకుంటున్నారు. అదొక విషపరిణామం. మన స్వాతంత్ర్య పోరాట వీరుల్ని బాధించే అంశం!

ఇదంతా గమనించిన అంజలక్ష్మి ఇక పూర్తిగా సేవారంగానికే సమయం, ధనం, శ్రమ, అంతటినీ కేటాయించారు.

రాజకీయ, పాలనారంగాల్లో మళ్లీ మార్పులు. ప్రధానంగా, ఆమె సేవానిరతిని కేంద్రం ఎంతగానో కొనియాడింది. స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా (1972) ఆహ్వానించి ఘనంగా సత్కరించింది. 1998లో దేశరాజధాని నగరం నుంచి ప్రత్యేక ఆహ్వానం వచ్చిందామెకు. తర్వాత–

అది అంతర్జాతీయ వనితా దినోత్సవ సందర్భం.

ప్రముఖులంతా ఆమెను వేదికపైకి సగౌరవంగా ఆహ్వానించారు. దేశాభిమానానికి పర్యాయ పదంగా నిలిచిన ఆ పడతికి అభినందన చందనాలందించారు. ఆ సంతృప్తి సంతోషాలతో ఆమె వృద్ధాప్య దశ చరితార్థమైంది.

దేశ, రాష్ట్ర రాజధాని నగరాల్లో అంజలక్ష్మికి పలు సత్కారాలు. ఆ పరంపర కొనసాగుతుండగానే, డిసెంబరు మాసంలో తమ తీపి గుర్తులను మిగిల్చి వెళ్లిపోయారు.

నిరుడు ఒక సమావేశ సందర్భంగా గోదావరి ప్రాంతం భీమవరాన్ని సందర్శించిన ప్రధానమంత్రి, అంజలక్ష్మి దంపతుల కుమార్తెతో ప్రత్యేకించి సంభాషించారు. కృష్ణభారతికి నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆమె కూడా ఆయనకు ప్రత్యేకంగా అభివాదం చేసి, గౌరవ ప్రపత్తి కనబరిచి, ఒక కమనీయ దృశ్యాన్ని అలా ఆవిష్కరించారు.

అమ్మా అంజలక్ష్మీ! మీకు భారతజాతి జేజేలు పలుకుతోందమ్మా! ★

భూటాన్‌ను

భూటాన్ రాజు జిగ్మే కేసర్ నామగ్యేల్ వాంగ్‌చుక్ నవంబర్ మొదటి పక్షంలో భారత్‌లో ఎనిమిది రోజులు పర్యటించిన విషయం ప్రచారంలోకి రాలేదు. ప్రపంచమంతా మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై దృష్టి సారించిన తరుణంలో, మన పక్కనే ఉన్న భూటాన్‌తో చైనా సరిహద్దు అంశాలపై చర్చలు జరపడం భారత్‌ను అయోమయంలో పడేసింది. అక్టోబర్ 25న బీజింగ్‌తో 25 వ విడత సరిహద్దు చర్చలు జరిగాయి. సరిహద్దులను గుర్తించి, వాటిని నిర్ణయించడంలో ఉమ్మడి సాంకేతిక బృందం (జేటీటీ) పాత్ర, బాధ్యతలపై భూటాన్, చైనాలు సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి.

భూటాన్ విదేశాంగ మంత్రి తండి దోర్జీ నేతృత్వంలోని బృందం భారత్ మాజీ రాయబారి, 2019లో భూటాన్‌లో రహస్య పర్యటన చేసిన ప్రస్తుత విదేశాంగ శాఖ సహాయ మంత్రి సన్ వీడాంగ్‌ను కలుసుకున్నారు. వీడాంగ్ తన గత పర్యటనలో భూటాన్ ప్రధాని లోతే త్సెరింగ్‌ను కలుసుకుని, భూటాన్‌తో, ముఖ్యంగా పర్యాటక రంగంలో సహకారాన్ని బలోపేతం చేసుకోవడం పట్ల చైనా అత్యంత ఆసక్తి చూపుతోందని వెల్లడించారు. దాదాపు 73 రోజుల పాటు సాగిన డోక్లాం ప్రతిష్టంభన సమయంలో భూటాన్ బహిరంగంగా భారత్ పక్షాన నిలవడంతో, భూటాన్‌ను ఆకర్షించేందుకు చైనా ఉధృతంగా ప్రయత్నాలు చేస్తోంది.

ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను ఏర్పరచి, సరిహద్దులను నిర్ణయించే పనిని వేగవంతం చేయాలని చైనా ఉపాధ్యక్షుడు హన్ ఝెంగ్‌ను కలుసుకున్న దోర్జీ సూచించారు. ఆయన విదేశాంగ మంత్రి, సీసీపీ (చైనీస్ కమ్యూనిస్టు పార్టీ) పొలిట్‌బ్యూరో సభ్యుడు, విదేశాంగ మంత్రి వాంగ్ యీతో కూడా చర్చలు జరిపి, ఇరు దేశాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు దౌత్య సంబంధాలను పునరుద్ధరించాలని తిరిగి ఉద్ఘాటించారు. సరిహద్దు అంశాల పునఃపరిశీలన పట్ల అంగీకారం, వన్ చైనా విధానానికి భూటాన్ మద్దతు ఇస్తున్న విషయాన్ని దోర్జీ తెలియచేశారు.

దౌత్య సంబంధాలను, వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని మిళితం చేస్తూ భూటాన్ మినహా మన పొరుగు దేశాలలోకి చైనా చొచ్చుకువచ్చింది. బీఆర్ఐ విషయమూ అంతే. భూటాన్ తప్ప మన పొరుగు దేశాలన్నీ చేరాయి. విధానపరంగా, చైనా సహా శాశ్వత ఐదుదేశాలతో (ఐరాసలో పర్మినెంట్ ఫైవ్) భూటాన్‌కు ఎటువంటి దౌత్య సంబంధాలు లేవు.

ప్రధాని మోదీతో
భూటాన్ రాజు జిగ్మే కేసర్

ప్రపంచంలోని 193 దేశాలలో కేవలం 54 దేశాలతోనే భూటాన్‌కు దౌత్య సంబంధాలు ఉన్నాయి. భారత్, బాంగ్లాదేశ్, కువైట్‌లలో విదేశీ ఎంబసీలను, నాలుగు కాన్సులేట్లను కలిగి ఉంది. ఎనిమిదేళ్ల విరామం తరువాత చైనా అత్యవసరంగా భూటాన్‌తో సంబంధాలను కలుపుకోవడం దానికి అలవాటైన రాజనీతిని పట్టి చూపుతుంది.

ఆ ఇరుదేశాలూ కూడా 1984లో సరిహద్దు చర్చలు ప్రారంభించాయి. అక్టోబర్ 2021 నాటికి భూటాన్–చైనాలు 24 విడతల సరిహద్దు చర్చలను, 10 నిపుణుల బృంద సమావేశాలను (ఇజిఎం) నిర్వహించారు. ఆఖరి విడత చర్చల తర్వాత ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు మూడు దశల రోడ్‌మ్యాప్‌పై దాదాపు సంతకాలు చేశారు. ఇటీవలే ముగిసిన ఆ చర్చలు, భూటాన్‌తో చైనా పునరుద్ధరించిన చర్చల ప్రక్రియకు కొనసాగింపు. భారత్‌పై కన్నువేసి, భూటాన్‌ను ఆకర్షించేందుకు చైనా ప్రయత్నిస్తోంది.

భారత సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించాలన్న చైనా ఉద్దేశాలు 1962 యుద్ధంతో మొదలైనాయి. అంతర్గతంగా, బహిర్గతంగా భారత్‌ను కల్లోలంలో ఉంచేందుకు డ్రాగన్ నిరంతరం ప్రచ్ఛన్న ప్రయత్నాలు చేస్తూనే ఉంది. నక్సల్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ, సీసీపీ అంతర్గత సమస్యలను రెచ్చగొట్టింది. నిరంతరం సరిహద్దులను ఆక్రమిస్తూ, ఇటీవల మరింత బహిరంగంగా, దూకుడుగా ఆక్రమణలకు పాల్పడుతూ, భారతదేశానికి చైనా మొండి శత్రువుగా మారింది.

డోక్లాం తర్వాత భారత్‌ను ఇరుకున పెట్టేందుకు చైనా తన దృష్టిని భూటాన్ వైపు మరల్చింది. స్థానబలిమిని ప్రదర్శిస్తూ, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులలో, తూర్పు భూటాన్‌లో గల సాక్తెంగ్ వన్యప్రాణ అభయారణ్యం తమదంటూ 2021లో బీజింగ్ వాదించింది. ఈ వాదనలను అధికారికంగా నమోదు చేసేందుకు చైనా చేస్తున్న ప్రయత్నాలను భూటాన్ వ్యతిరేకించింది. సాక్తెంగ్ అభయారణ్యంపై తమకు హక్కుందంటూ చైనా ప్రకటించడానికి కారణం, అక్కడకు భారతీయ రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ ద్వారా మాత్రమే ప్రవేశించగలుగుతారు. అందుకే నూతనంగా విడుదల చేసిన మ్యాప్‌లలో అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని ప్రస్తావిస్తూ తన కపటత్వాన్ని చైనా బయటపెట్టుకుంది. చైనా బెదిరింపులకు, తన లక్ష్యాన్ని మార్చే ప్రయత్నాలకు

చైనా బుట్టలో వేస్తుందా?

డా. రామహరిత

తలొగ్గేందుకు ఇజిఎంలలో భూటాన్ తిరస్కరిస్తూ, అధికారిక చర్చలలో సాక్టెంగ్, గ్యామోచెన్ (స్టాట్ న్యూస్ గ్లోబల్ పేర్కొన్న వివరాల ప్రకారం) ప్రస్తావనలను తొలగించవలసిందిగా పట్టుబట్టింది.

అంతేకాదు, సరిహద్దుల ఏర్పాటు అన్నది డోక్లాం ట్రైజంక్షన్ కింద ఉన్న గ్యామోచెన్ నుంచి కాకుండా బతంగ్ లా నుంచి ప్రారంభం కావాలని కూడా భూటాన్ డిమాండ్ చేసింది. క్యారెట్ అండ్ స్టిక్ (అందితే జుత్తు లేదా కాళ్లు) తరహాలో దౌత్యాన్ని నెరపడంలో చాతుర్యం కలిగిన చైనా సరిహద్దు సమస్యల పట్ల భూటాన్ లొంగేందుకు నిరాకరించడంతో, థింపూ పట్ల తన విధానాన్ని మార్చుకోవలసి వచ్చింది.

భారత్, భూటాన్‌లు ప్రత్యేక సంబంధాలు కలిగి ఉండటమే కాక 1949 మైత్రీ ఒప్పందం ప్రకారం దానికి బద్ధులై ఉన్నాయి. 'విదేశీ సంబంధాలకు సంబంధించి భారత ప్రభుత్వ సలహాలు, మార్గదర్శనం'లో నడిచేందుకు ఈ ఒప్పందంలో భూటాన్ అంగీకరించింది. సవరించిన 2007 ఒప్పందం కూడా ఇరు దేశాలు 'జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై ఒకరితో ఒకరు సన్నిహితంగా సహకరించుకోవాలనే' బహిర్గత నిబద్ధతను సంగ్రహంగా వివరిస్తుంది. భారత భౌగోళిక ప్రయోజనాలు భూటాన్‌తో సన్నిహితంగా ముడిపడి ఉన్నాయి. డోక్లాం ట్రైజంక్షన్ భారత్‌లోని చికెన్స్ నెక్‌గా ప్రాచుర్యం పొందిన సిలిగిరి కారిడార్‌కు సమీపంలో ఉంది. అత్యంత ఇరుకుగా, సన్నగా ఉండే ఈ భూభాగం భారత్‌ను ఈశాన్య ప్రాంతంతో అనుసంధానం చేస్తుంది.

గత కొన్నేళ్లుగా డోక్లాంకు సమీపంలో రహదారులు, సైనిక మౌలిక సదుపాయాల నిర్మాణంతో, భూటాన్ భూభాగాన్ని చిన్న చిన్నగా చైనా ఆక్రమిస్తోంది. వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన సిలిగురి కారిడార్‌ను 2017లో చైనా అడ్డుకొనే ప్రయత్నం చేసింది. చైనా ప్రయత్నాలను భారత్ అడ్డుకున్నప్పటికీ, భూటాన్‌పై ఒత్తిడి పెంచేందుకు భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోనూ, ఉత్తరాన ఉన్న ప్రాంతాలనూ చైనా కబ్జా చేస్తోంది. చైనా కబ్జాలపై వచ్చిన నివేదికలను భూటాన్ అధికారికంగా తోసిపుచ్చినప్పటికీ, డోక్లాంకు అత్యంత సమీపంలో చైనా శాశ్వత సైనిక సదుపాయాల ఉనికిని తాజా శాటిలైట్ చిత్రాలు సూచిస్తున్నాయి. భూటాన్ పశ్చిమ సెక్టార్‌పై నియంత్రణను సాధించేందుకు, డోక్లాంలో 269 చ.కి.మీ.ల బదులుగా ఉత్తరంలో 495 చ.కి.మీ.లను చైనా ఇవ్వజూపింది. భారత వ్యూహాత్మక ప్రయోజనాల గురించి తెలిసిన భూటాన్ ఆ ప్రతిపాదనను తోసిపుచ్చింది. టిబెట్‌ను కలుపుకున్న తర్వాత, భూటాన్‌లోని తొమ్మిది సెక్టార్లపై తొలుత చైనా తమ హక్కును ప్రకటించింది. ఇప్పుడు రెండు సెక్టార్లకు బీజింగ్ పరిమితం అయింది. కొనసాగుతున్న సరిహద్దు చర్చలు ఈ రెండు సెక్టార్ల సరిహద్దు నిర్ణయాన్ని వేగవంతం చేస్తున్నాయి.

బెల్జియం న్యూస్ ఏజెన్సీ లెలిబర్‌కు మార్చిలో ఇచ్చిన ఇంటర్వ్యూలో, 'డోక్లాం అన్నది భారత్, చైనా, భూటాన్‌ల మధ్య కూడలి. ఈ సమస్యను పరిష్కరించే బాధ్యత కేవలం భూటాన్‌దే కాదు. మేం ముగ్గురం. పెద్ద దేశం, చిన్న దేశం అంటూ ఏం లేదు, మూడూ సమాన దేశాలు, ప్రతి ఒక్కటీ మూడవ దానిని కూడా పరిగణనలోకి తీసుకుంటాయి' అంటూ భూటాన్ ప్రధానమంత్రి లొటె షెరింగ్ పేర్కొన్నారు. అంటే, ఇతర సెక్టార్లలో సరిహద్దుల నిర్ణయ ప్రక్రియను భూటాన్, చైనా వేగవంతం చేస్తాయని అర్థం అవుతుంది. ఒప్పందానికి లోబడి, భారత ప్రయోజనాలను గౌరవించేందుకు భూటాన్ పశ్చిమ సెక్టార్‌కు సంబంధించిన చర్చల నుంచి దూరంగా ఉంటుంది.

'భూటాన్ వ్యవహారాలలో జోక్యం చేసుకుని, దానిని నియంత్రించాలని భారత్ ప్రయత్నం చేస్తోంది' అని చైనా ప్రచారం చేస్తున్నప్పటికీ, సరిహద్దు చర్చల గురించి న్యూఢిల్లీకి ఎప్పటికప్పుడు థింపూ వివరిస్తూనే ఉంది. ఈ ఏడాది భారత్‌లో రెండవసారి పర్యటిస్తున్న జిగ్మే చైనాతో జరుగుతున్న సరిహద్దు చర్చల పురోగతిని వివరించే ఉంటారు. ప్రధాని షెరింగ్ ఇంటర్వ్యూ, కన్మింగ్‌లో భూటాన్-చైనా 11వ నిపుణుల సమావేశానంతరం జిగ్మే ఏప్రిల్‌లో భారత్‌లో పర్యటించారు.

దక్షిణ చైనా సముద్రంలో ఫిలిప్పీన్స్ ఓడలను ఢీకొనడం, అమెరికా, కెనడా జెట్లను నిరోధించడం వంటి బల ప్రదర్శన కారణంగా బీజింగ్ పాశ్చాత్య దేశాల ఆగ్రహాన్ని ఎదుర్కొంటున్న సమయంలో భూటాన్‌తో చైనా సరిహద్దు చర్చల ప్రహసనం మొదలుపెట్టింది. ప్రస్తుతం ప్రపంచ వ్యూహాత్మక వ్యవహారాల మీద ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం, ఉక్రెయిన్ పోరాటం ఆధిపత్యం వహిస్తున్నందున, భారత్ చుట్టూ ఉచ్చు బిగించి, తైవాన్‌ను భయపెట్టే ప్రయత్నం చైనా చేస్తున్నది. నిజానికి భూటాన్‌తో చైనా సరైన సమయంలో చర్చలు ప్రారంభించలేదు. గతంలో భారత్‌పై అధికంగా ఆధారపడుతున్నారంటూ ఫిర్యాదు చేసిన భూటానీ ప్రజలు ఇప్పుడు భారత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్న తమ నేతల నిర్ణయానికి గర్విస్తున్నారు. ముఖ్యంగా, చైనా చొరవల పట్ల ప్రపంచం ఆసక్తిని కోల్పోతున్న తరుణంలో, బీఆర్ఐ నుంచి ఫిలిప్పీన్స్, ఇటలీలు ఉపసంహరించుకుంటున్న నేపథ్యంలో భూటాన్ ప్రజలు గతంలోలా భారత్‌పై ఆధారపడుతున్నామంటూ అసంతృప్తిని వెల్లడించడం లేదు.

భూటాన్‌తో స్నేహ, సహకార సంబంధాలకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించడమే కాక రాచరిక ప్రభుత్వ, రాజు దార్శనికతకు అనుగుణమైన ప్రాధాన్యతల ఆధారంగా భూటాన్ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పూర్తి మద్దతునిస్తామంటూ ద్వైపాక్షిక చర్చల సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. ఈ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఇరుదేశాలు బహుముఖీయ అంశాలలో సహకరించుకుంటున్నాయి. ఇందులో వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సీమాంతర అనుసంధానం, పరస్పర పెట్టు

భూటాన్‌తో స్నేహ, సహకార సంబంధాలకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించడమే కాక రాచరిక ప్రభుత్వ, రాజు దార్శనికతకు అనుగుణమైన ప్రాధాన్యతల ఆధారంగా భూటాన్ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పూర్తి మద్దతునిస్తామంటూ ద్వైపాక్షిక చర్చల సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. ఈ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఇరుదేశాలు బహుముఖీయ అంశాలలో సహకరించుకుంటున్నాయి. ఇందులో వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సీమాంతర అనుసంధానం, పరస్పర పెట్టు బడులు, ప్రజల మధ్య సంబంధాలు ఉన్నాయి. భారత్ భూటాన్ భాగస్వామ్యానికి జలవిద్యుత్ సహకారం మూల స్తంభాలలో ఒకటి.

బదులు, ప్రజల మధ్య సంబంధాలు ఉన్నాయి. భారత్ భూటాన్ భాగస్వామ్యానికి జలవిద్యుత్ సహకారం మూల స్తంభాలలో ఒకటి.

గెలెపును స్మార్ట్ సిటీగా మార్చాలన్న జిగ్మె దార్శనికతకు అనుగుణంగా ప్రస్తుత ఇంటిగ్రేటెడ్ చెక్ పాయింట్ల (ఐసీపీ)ల వద్ద సౌకర్యాలను ఆధునీకరించేందుకు ఇరు దేశాలూ అంగీకారానికి వచ్చి, శామ్‌ద్రుప్ జోంగ్‌ఖర్, దర్రాంగర్ వద్ద రెండు అదనపు చెక్‌పాయింట్లను ఐసీపీలుగా గుర్తించారు. నిరాంటక ప్రవేశం, నిష్క్రమణతో పాటు, ఐసీపీలు వాణిజ్యం, పర్యాటకానికి వీలు కల్పిస్తాయి. దీనితోపాటుగా, అస్సాంలోని కోక్రఝర్ నుంచి భూటాన్‌లోని గెలుపు మధ్య సీమాంతర అనుసంధానం కోసం బనర్‌హట్ (పశ్చిమ బెంగాల్) నుంచి సమ్త్సే (భూటాన్) వరకూ రైలు మార్గం నిర్మించేందుకు సంప్రదింపులు జరుపుతున్నారు. నైపుణ్యాల అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం కోసం భూటాన్ రాయితీతో కూడిన పెట్టుబడులను కోరడాన్ని భారత్ పరిశీలిస్తోంది. బంగ్లాదేశ్‌తో భూటాన్ వ్యాపారం చేసేందుకు హల్దిబారి (పశ్చిమ బెంగాల్) – చిలహతి (బాంగ్లాదేశ్) మధ్య రైలు మార్గాన్ని వేసేందుకు న్యూఢిల్లీ ఆమోదించింది.

నూతన భాగస్వామ్యాలకు స్టెమ్ ఎడ్యుకేషన్, అంతరిక్షం, స్టార్టప్‌లు కీలక రంగాలుగా ఉద్భవిస్తున్నాయి. ఈ భాగస్వామ్యానికి ప్రేరణను ఇచ్చేందుకు భూటాన్

రాష్ట్రపతి ముర్ముతో భూటాన్ రాజు

విద్యార్థులకు ఇచ్చే అంబాసడర్స్ స్కాలర్‌షిప్‌లను భారత్ రెండింతలు చేస్తోంది. అస్సాం మెడికల్ కాలేజీల నుంచి నాణ్యత కలిగిన విద్య, శిక్షణను అందుకునేందుకు భూటాన్ విద్యార్థులకు భారత్ ఇప్పుడు అదనపు సీట్లు కేటాయించింది. గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకు భారత్ జి 20 సదస్సులో ప్రాధాన్యం ఇచ్చినందుకు, భూటాన్ 23వ పంచవర్ష ప్రణాళిక కోసం అభివృద్ధి తోడ్పాటును అందించినం దుకు జిగ్మె భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళికకు మరింత తోడ్పాటును అందిస్తామని తమ నిబద్ధతను భారత్ పునరుద్ఘాటించింది.

పరస్పర ఆధారితమైన భారతీయ వ్యూహాత్మక, పరహితాత్మక భాగస్వామ్యం అన్నది చైనా సాగించే రుణ ఉచ్చు దౌత్యం, కుటిలత్వం నుంచి వేరు చేస్తుంది. భారత పొరుగుదేశాలు, ముఖ్యంగా చిన్నదేశాలు అమూల్యమైన సామాజిక ఆర్థిక అభివృద్ధికి న్యూఢిల్లీ అందిస్తున్న తోడ్పాటును ప్రశంసిస్తున్నాయి. భారత్ సాగించే పరస్పర లాభదాయకమైన, అభివృద్ధి ఆధారిత భాగస్వామ్యంలా కాకుండా, చైనా మోసం, కాపట్యం, కుటిలత, దూకుడుతో చైనా, దేశాలను వశపరచు కునేందుకు ప్రయత్నించింది. భారత్‌ను చెక్‌మేట్ చేయాలన్న బీజింగ్ దూకుడుకు భూటాన్ వ్యతిరేకత సవాలుగా నిలిచింది. భూటాన్‌ను ఆకర్షించి దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకొని, దౌత్యకార్యాలయం తెరిచేందుకు చైనా ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భారత్‌తో భూటాన్‌కు గల అత్యంత సన్నిహిత సంబంధాన్ని తెంచివేసే పని ఆరంభించాలని బీజింగ్ కోరుకుంటోంది. సరిహద్దులలో సమస్యలను మండిస్తూ, భారత్‌ను అస్థిరంగా ఉంచాలన్న ప్రవృత్తితో భూటాన్ ఆటంకాన్ని ఛేదించడం చైనాకు అంత సులువు కాదు. ★

తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని బరిలో దిగిన భారతీయ జనతా పార్టీ తన విజయంపై ధీమాగా ఉంది. ప్రధాన రాజకీయ పక్షాలకు భిన్నంగా ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీని ప్రకటించడం, దశాబ్దాల తరబడి నానుతున్న ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సానుకూలంగా స్పందించడం చారిత్రక అంశాలుగా భావిస్తోంది. వీటితో పాటు అనేక అంశాలపై కేంద్ర మంత్రి,పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి 'జాగృతి' తో ముచ్చటిస్తూ...

తెలంగాణ ఏర్పడిన తరువాత అసెంబ్లీకి మూడోసారి జరుగుతున్న ఎన్నికలివి. ఇంతకుముందు ఎన్నికలకీ, ఈ ఎన్నికలకీ ఉన్న తేడా ఏమిటి ?

గత ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరిగింది. ఈసారి మొదటిసారిగా బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. బీఆర్ఎస్ డబ్బు, మద్యాన్నే ఎక్కువగా నమ్ముకుంది. బీజేపీ– కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులు, బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చి పోటీ చేస్తోంది. కర్ణాటకలో అమలుకు సాధ్యంకాని సంక్షేమ పథకాల హామీలతో అధికారానికి వచ్చిన కాంగ్రెస్, ఇక్కడ ఆరు గ్యారెంటీల పేరుతో ఎక్కువగా ప్రచారం చేస్తోంది.

సూర్యాపేట జనగర్జన, ఎల్‌బీ స్టేడియంలో బీసీ ఆత్మగౌరవ సభ, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మాదిగ ఉపకులాల విశ్వరూప సభల తరువాత మొత్తంగా వచ్చిన మార్పు ఏమిటి ? అది ఓట్ల రూపంలోకి మార్చుకోవడానికి బీజేపీ అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి?

గతంలో ఎప్పుడూ లేని విధంగా బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ఎన్నికలకు వెళుతున్నాం. ఇదొక చారిత్రాత్మక, సాహసోపేత నిర్ణయం. డెబ్బై ఏళ్లుగా ఉమ్మడి రాష్ట్రంలో కానీ, తెలంగాణలో కానీ బీసీ ముఖ్యమంత్రి కాలేదు. దీంతో పాటు గత మూడు దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రధానమంత్రి సానుకూలంగా స్పందించి, న్యాయపరమైన చిక్కులను సత్వరం తొలగించి, పరిష్కారం చూపేందుకు కమిటీని ఏర్పాటు చేయడం వల్ల ఆ సామాజిక వర్గాల్లో బీజేపీ పట్ల విశ్వాసం పెరిగింది. ముఖ్యంగాఈ సామాజికవర్గం ఏర్పాటు చేసిన సభలో ప్రధానమంత్రి స్వయంగా పాల్గొనడం గొప్ప విషయం. ఈ రెండు అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ కృషి చేస్తోంది.

తెలంగాణ ఏర్పాటులో బీజేపీ కూడా తనవంతు కృషి చేసింది. స్వర్గీయ సుష్మాస్వరాజ్‌ను తెలంగాణ ప్రజలు 'చిన్నమ్మ' అని పిలుచుకునేటంత అనుబంధం కనిపించింది. అయితే బీజేపీ తెలంగాణలో ఎదగడానికి అది ఆశాజనకమైన పంథాలో ఉపయోగపడలేదు. అలాగే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చినట్లు చెప్పుకుంటు న్నప్పటికీ ఆ పార్టీకీ ప్రజలు పట్టం కట్టడం లేదు. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి.

పార్లమెంట్‌లో బీజేపీ మద్దతు లేకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదన్నది పచ్చి నిజం. అయితే ప్రత్యేక రాష్ట్రంలో జరిగిన మొదటి ఎన్నికలలో టీడీపీతో పొత్తు పెట్టుకుని 45 సీట్లకే పోటీచేయడం రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యం కాలేదు. అందుకే ప్రజలు టీఆర్ఎస్‌ను గెలిపించారు. తరువాతి (2018) ఎన్నికలకు ఆరు నెలల ముందే టీఆర్ఎస్ పార్టీ 'రైతుబంధు' వంటి కార్యక్రమాలను తెచ్చి, ముఖ్యంగా రైతుల్లో ఒకరకమైన అపోహ సృష్టించి ఓట్లు పొందింది. ఎన్నికల తరువాత ఆ అన్ని పథకాలు ప్రజలకు ఉపయోగపడకపోగా రాష్ట్రం అప్పులపాలైంది. దీనిని అర్థం చేసుకున్న ప్రజలు ఇప్పుడు ఆ పార్టీని ఓడించేందుకు సిద్ధం అయ్యారు. నాటి ప్రతికూల పరిస్థితులు ఇపుడు తెలంగాణ బీజేపీకి లేవు. కేంద్రంలో మోదీ

కాళేశ్వరం అవకతవకలపై దర్యాప్తు తప్పదు!

జి.కిషన్ రెడ్డి

నాయకత్వంలోని సుస్థిర ప్రభుత్వం, పథకాలు ఇక్కడ బీజేపీకి లాభించనున్నాయి. ఏ ఆశయంతో తెలంగాణ ఉద్యమం సాగిందో ఆ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల బీఆర్ఎస్ పైన వ్యతిరేకత పెరిగింది. అది బీజేపీ గెలుపునకు ఉపకరిస్తుంది.

కాళేశ్వరం (మేడిగడ్డ) బ్యారేజీ కుంగుబాటు ఉదంతాన్ని ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎలా చూస్తున్నది?

లక్ష ముప్పైఐదు వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగం అయిన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద పిల్లర్లు కుంగి పోవడంతో మొత్తం కాళేశ్వరం అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తర తెలంగాణలోని గోదావరి జలాలను ఉపయోగించుకోడానికి ఉద్దేశించిన ఈ ప్రాజెక్టు 15 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుతో పాటు 15 లక్షల ప్రస్తుత ఆయకట్టును స్థిరీకరించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. మేడిగడ్డ నుండి నీటిని లిఫ్ట్ చేయాలని సంకల్పించిన ఈ ప్రాజెక్టులో అక్కడే నీటిని నిలుపలేని పరిస్థితి నెలకొంది. అందువల్ల అంత వ్యయమూ గోదావరిలో కొట్టుకు పోయినట్లుగానే బీజేపీ భావిస్తోంది. అందుకే బీజేపీ అధికారంలోకి రాగానే కాళేశ్వరం మీద పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమయిన చర్యలు తీసుకుంటాం.

కేంద్ర పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం తనవిగా చెప్పుకుంటున్నది.ఈ అంశం సరైన వాస్తవాలతో ప్రజల దగ్గరకు ఎందుకు చేరలేకపోయింది.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూస్తోంది. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకూ, రాజ్యాంగపరంగా రావలసిన నిధులను విడుదలచేస్తూ అనేక ప్రాయోజిత కార్యక్రమాలను చేపడుతోంది. వీటిని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ద్వారా అమలు చేయాల్సి ఉండగా, ఈ పథకాలను తనవిగా ఈ ప్రభుత్వం చెప్పుకుంటోంది. బీజేపీ కార్యకర్తలు శక్తి కొలదీ ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు వాస్తవాలను తెలుసుకుంటున్నారు.

ప్రత్యేక తెలంగాణ ఏర్పడిననాటికి ఇది మిగులు రాష్ట్రం. దానిని బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చింది. ఈ అంశాన్ని బీజేపీ ప్రజల వద్దకు ఎలా తీసుకెళ్లింది ?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి మిగులు రాష్ట్రం అని చెప్పుకున్నప్పటికీ రాష్ట్ర విభజన ద్వారా రూ.57వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రం వంతు అప్పుగా నిర్ణయించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను పూర్తిగా బ్యాంకులు సహా వివిధ ఆర్థిక సంస్థల నుండి తీసుకున్న అప్పుల ద్వారానే అమలు చేశారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అప్పు, కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న అప్పులన్నీ కలపి రూ.6లక్షల కోట్లకుపైగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఆదాయవనరులు పెంచుకోకపోగా పథకాల అమలుకు అప్పులు లేదా ఆస్తుల అమ్మకంపైనే పూర్తిగా ఆధారపడింది. ఒకరకంగా తెలంగాణ ప్రభుత్వం దివాలా తీసిందని చెప్పవచ్చు. చేసిన అప్పులకు ఏటా రూ. 60 వేల కోట్లు వడ్డీగా చెల్లిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా, ఏకపక్షంగా చేపట్టిన అనేక ప్రాజెక్టుల ఫలితం ప్రజలకు అందక పోగా వారికి అప్పులు మిగిలాయి.

ఆలయ భూములు అమ్ముతానని, వక్ఫ్ బోర్డును కాపాడుతానని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు చేసిన 'ముస్లిం డిక్లరేషన్'పై బీజేపీ స్పందన ఏమిటి?

బీజేపీ దృష్టిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. లౌకికవాదం పేరుతో ముస్లిం, మైనార్టీ సంతుష్టీకరణతో వారి ఓట్ల కోసం ఎంతకైనా దిగజారుతున్నారు. వీరు రాజ్యాంగంలోని సెక్యులరిజాన్ని మరిచిపోయి రాజకీయ సెక్యులరిజాన్ని అమలు చేస్తున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన సెక్యులరిజం నిర్వచనాన్ని ఈ రెండు పార్టీలూ తుంగలో తొక్కుతున్నాయి. హిందూ దేవాలయాల ఆదాయం నుంచి ధూపదీప నైవేద్యానికి సైతం నిధులు కేటాయించకుండా ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్నాయి. ఇతర మతాల కార్యక్రమాలకు మాత్రం ప్రభుత్వ నిధులు ఇస్తున్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే రాజ్యాంగ బద్ధ సెక్యులరిజాన్ని తప్పక అమలు చేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుంది.

బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రకటించిన ఉచిత పథకాల గురించి ఏమంటారు?

'సంక్షేమం, అభివృద్ధి' బండికి రెండుచక్రాలుగా ముందుకు పోవాలని బీజేపీ కోరుకుంటోంది. నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిగా అందాలని భావిస్తోంది. సమాజం లోని అత్యంత పేద వారికి మొదటి అవకాశం కల్పించాలన్నదే బీజేపీ మూలసిద్ధాంతం. పన్నుల రూపంలో ప్రజలు కట్టే సొమ్ము అర్హులయిన పేదలకు అందాలన్నదే బీజేపీ లక్ష్యం. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రకటించిన ఉచితాలు ఓట్లవేటలో ఇస్తున్నవే. అధికారమే లక్ష్యంగా ప్రకటిస్తున్నవే.

బీజేపీలో అసమ్మతి మాట వినిపిస్తున్నది. దీనిని ఎలా అధిగమిస్తారు?

అది మీడియా సృష్టే. ప్రతి బీజేపీ కార్యకర్త ఒక సిద్ధాంతంతో కలిసికట్టుగా పనిచేస్తాడు. ఐక్యతే మా పార్టీ విజయ రహస్యం. కార్యకర్తలు, నాయకులు అందరూ సమష్టిగా పనిచేస్తున్నారు. పార్టీలో కొత్తగా వచ్చిన వారితో పాత వారికి కొంత అసమ్మతి ఉన్నా, పూర్తిగా అధిగమించాం. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుంది.

మీ విజయావకాశాలు ఎలా ఉన్నాయి ?

రాష్ట్రంలో 58% ఉన్న బీసీ వర్గాలకు చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తున్నాం, దశాబ్దాలుగా ఫలాలకు నోచుకోని ఎస్సీ ఉపకులాల వర్గీకరణతో దళిత సాధికారతకు కృషి చేస్తున్నందుకు, మోదీ ప్రభుత్వం తెలంగాణలో కొనసాగిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ అక్రమాలపై బీజేపీ శ్రేణులు చేసిన పోరాటాలే తెలంగాణలో బీజేపీకి అధికారం అందిస్తాయి. ★

ఆశ్వీయుజ అమావాస్య నాటి దీపావళిలానే ఆ తరువాత వచ్చే కార్తిక పౌర్ణమికి అనేక విశిష్టతలు ఉన్నాయి. ప్రధానంగా ఆ అమావాస్య మానవ దీపావళి కాగా, ఈ పౌర్ణమి 'దేవ దీపావళి' అని వ్యవహరిస్తారు. కార్తిక పున్నమి శివరాత్రితో సమానమైనదని చెబుతారు. శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చింది, బృందాదేవి తులసి మొక్కగా అవతరించిందీ, కార్తికేయ అవతరణ ఆ రోజే. సిక్కు మతస్థాపకుడు గురునానక్ దేవ్ ఈ పున్నమినాడే జన్మించారు. కార్తిక శుద్ధ ద్వాదశి నుంచి పౌర్ణమి తిథులను 'చాతుర్వర్థకాలు' అంటారు. ఆ నాలుగు రోజుల పాటు అఖండ దీపాన్ని వెలిగించడం వల్ల శివకేశవుల అనుగ్రహం సిద్ధిస్తుందని చతుర్వర్గ చింతామణి పేర్కొంది. ఈ మాసమంతా దీపాలు వెలిగించినా, కార్తిక పూర్ణిమనాడు తప్పని సరిగా దీపాలు పెట్టడం సంప్రదాయం. ఆ రోజున స్వగ్రామంలో దీపారాధన చేసినా కాశీలో చేసినంత పుణ్యమని విశ్వాసం. ఈ మాసంలో ఒక్క దీపం వెలిగించినా జన్మజన్మల పాపాలు నశిస్తాయని అంటారు.

హరిహర
కార్తీక

చంద్రుడు పౌర్ణమి నాడు కృత్తికా నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ నెలకు కార్తికమనే పేరు వచ్చింది. హరిహరులను ఏకకాలంలో అర్చించే మాసం ఇది. అందులోనూ పౌర్ణమి తిథిని విశేషంగా చెబుతారు. పూర్ణచంద్రుడు వెలిగేవేళ హరిహరులకు నిర్వహించే అభిషేకాలు, దీపారాధన మంచి ఫలితాలు ఇస్తాయని విశ్వాసం.

దీపం జ్ఞానానికి, శాంతికి, సంపదకు ప్రతీక అని, సృష్టి స్థితి లయకారకులు, వారి దేవేరులు అందులోనే నిక్షిప్తమై ఉంటారని ప్రతీతి.

'దీపాగ్రే వర్తతే విష్ణుః దీప మధ్యే మహేశ్వరః
దీపాంతేచ తదా బ్రహ్మ దీపం త్రైమూర్తికం విదుః
దీపాగ్రే వర్తతే లక్ష్మీ దీప మధ్యే చ పార్వతీ
దీపాంతే శారదా ప్రోక్త దీపం శక్తి మయం విదుః'... దీపం కుంది భాగంలో బ్రహ్మ, మధ్య భాగంలో శివుడు,అగ్రభాగాన శ్రీ మహావిష్ణువు నెలవై ఉంటారు. వారి పత్నులూ ఆ క్రమంలోనే ఉంటారని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. త్రిమూర్తులు సకల దేవతల ప్రతినిధులు కనుక సమస్త దేవతాగణం దీపాన్ని ఆశ్రయించి ఉంటారని చెబుతారు.

'దీపం జ్యోతి పరబ్రహ్మం దీపం సర్వతమోపహం
దీపేన హరతే పాపం దీపలక్ష్మీ నమోస్తుతే'!!.. దీపం పరబ్రహ్మ స్వరూపం. అంధకారాన్ని పోగొడు తుంది. దీపం జ్ఞానానికి సంకేతం. నిర్లక్ష్యం, అజ్ఞానం అనే చీకటిని పారదోలుతుంది. పరిసరాలను శక్తిమంతం చేస్తుంది. దీపంలోని విద్యుదయస్కాంత శక్తి ఆ ప్రాంత ఉష్ణోగ్రత, గాలులపై ప్రభావం చూపుతుందని శాస్త్రజ్ఞులు చెబుతారు. మంగళప్రదం, సౌభాగ్యకరమైన దీపారాధనతో దేవతలు త్వరగా ప్రసన్నులవుతారట. దీపారాధనకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో విశిష్టత ఉంది. ఇళ్లలోని పూజా మందిరాల నుంచి గర్భాలయాల వరకు దీపారాధనలు; సదస్సులు గోష్ఠులు జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభం కావడం తెలిసిందే. అందులోనూ కార్తికంలో పౌర్ణమి నాడు వెలిగించే దీపం సర్వశ్రేయోదాయకమని పురాణాలు చెబుతున్నాయి.

'దీపదో లభతే విద్యాం/దీపదో లభతే శ్రుతం/ దీపదో లభతే ఆయుః/దీపదో లభతే దివమ్'.. (దీపం వెలిగించినవారు విద్యావంతులు, జ్ఞానవంతులు, ఆయుష్మంతులవుతారు. మోక్షం పొందుతారు)అని ఆర్యోక్తి. దీపాలు పితృదేవతలకు మోక్ష ద్వారాలు లాంటివి.

కార్తిక పున్నమి వేడుకలు ఈ మాస శుద్ధ ఏకాదశి నాడే మొదలవుతాయి. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు యోగనిద్రలోకి వెళ్లిన శ్రీమహావిష్ణువు కార్తిక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొనడం అందుకు కారణంగా చెబుతారు. ఈ మాసానికి శ్రీహరి 'దామోదర' నామంతో అధినాయకుడిగా ఉంటాడు. అందుకే 'నిర్విఘ్నం కురుమే దేవ దామోదర నమస్తుతే' అని ప్రార్థిస్తారు. సర్వలోకాలను గుప్తగతిని బొజ్జలో దాచుకున్నవాడు దామోదరుడు ('దామములు' అంటే లోకాలు). 'ఉదరం' అంటే పొట్ట. 'దామము' అంటే తాడు అనీ అర్థం ఉంది. చిన్నకృష్ణుడి అల్లరి భరించలేని తల్లి యశోద, ఆయనను తాడుతో రోలుకు కట్టిన కథ తెలిసిందే. 'దామము'తో బంధించింది కనుక దామోదరుడు అయ్యాడని చెబుతారు.

కార్తికదీపం విశిష్టత గురించి శ్రీమద్భాగవతంలో ఉంది. బలి చక్రవర్తి యజ్ఞం చేసి త్రివిక్రముడి మూడవ అడుగుతో రసాతలానికి చేరినది ఈ మాసంలోనే. 'నా యజ్ఞం పరిసమాప్తి కాకుండానే యజ్ఞఫలం అనే నీ దర్శనం కలిగించావు. కానీ నిన్ను ఆరాధించలేకపోయాను. ఆ దోషం తొలగేలా వరం అనుగ్రహించు. నా అహాన్ని హరించి రసాతలానికి పంపి, చక్రవర్తిని చేసి అడగకుండానే ద్వారక పాలకుడవు అయ్యావు. నీ ఈ ఔదార్యాన్ని అందరూ తెలుసుకోవాలి. నీ దయతో నాకు దక్కిన సంపదల వంటివే అందరికీ దక్కాలి. అందుకు కార్తికమాసం ఆరంభం నుంచి (దీపావళి మరునాటి నుంచి) ప్రతి ఇంటా దీపకాంతులు వెదజల్లాలి. అలా చేసిన



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

త ప్రియం పౌర్ణం

వారందరికి సంపదలు అనుగ్రహించు. శుక్ల పాడ్యమి నుంచి పున్నమి దాకా ఇళ్లలో, బహుళ పాడ్యమి నుంచి అమావాస్య వరకు ఆలయాలలో దీపారాధన (ఇదే దేవ దీపావళి) కొనసాగేలా అనుగ్రహించు' అని బలి చక్రవర్తి వేడుకున్నాడట. దేశంలోని శైవ క్షేత్రాలలో తలమానికమైన వారణాసిలో గంగానదీ తీరంలో 'దేవ దీపావళి'ని అత్యంత వైభవంగా నిర్వహి స్తారు. కార్తిక శుద్ధ ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు అయిదు రోజుల పాటు గంగా మహోత్సవం వైభవోపేతంగా జరుగుతుంది.

త్రిపురాసుర వధ జరిగింది ఆ రోజేనని పురాణ గాథ. మహేశ్వరుడు మూడు రోజుల పాటు పోరాడి త్రిపురాసురులను సంహరించినందున ఈ పౌర్ణమిని 'త్రిపురాసుర పౌర్ణమి/త్రిపురారి పౌర్ణమి' అనీ వ్యవహరిస్తారు. ముల్లోకాలను ముప్పతిప్పలు పెట్టిన త్రిపురాసుర వధతో సంతసించిన దేవతలు ఆనాడు దీపావళి పండుగ చేసుకున్నారని ప్రతీతి. తారకాసుర వధతో, ఆయన ముగ్గురు కుమారులు తారకాక్షుడు, కాలాక్షుడు, విద్యున్మాలి (త్రిపురాసురులు) ప్రతీకారేచ్ఛతో రగిలిపోయి బ్రహ్మ గురించి తపస్సు చేశారు. 'రథం కాని రథం, విల్లుకాని విల్లు, నారి కాని నారి, బాణం కాని బాణంతో తమ ముగ్గురు సోదరులను ఏకకాలంలో ఎదిరించి పడగొట్టే వరకు చావు రాకుండా ఉండాలి' అని బ్రహ్మ నుంచి వరం పొందారు. ఆ వరగర్వంతో సోదరత్రయం లోకకంట కులయ్యారు. వారి ఆగడాలతో భీతిల్లిన దేవతలు పరమేశ్వరుడికి మొరపెట్టుకున్నారు. త్రిపురాసురుల సంహారంలో శివుడికి సహకరించేందుకు దేవతలు ముందుకు వచ్చారు. భూమి రథంగా, సూర్య చంద్రులు దాని చక్రాలుగా, నాలుగు వేదాలు అశ్వాలుగా, బ్రహ్మదేవుడు సారథిగా, మేరు పర్వతం విల్లుగా, ఆదిశేషువు వింటినారిగా, శ్రీమహావిష్ణువు అస్త్రంగా మారగా-పరమేశ్వరుడు దనుజ సంహారాన్ని పూర్తి చేశాడు. కనుకనే, కార్తిక పున్నమి నాడు శివుడిని శుద్ధ జలాలలో అభిషేకించి, మారేడు దళాలు, జిల్లేడు పూలతో అర్చిస్తారు. దీని వల్ల విశేష ఫలితాలు లభిస్తాయంటారు.

కార్తిక మాసంలో ప్రతిరోజూ శుభప్రదమైనదే. వాటిలో సోమవారం అత్యంత పావనమైనదిగా పరిగణిస్తారు. ఆ వారానికి చంద్రుడు అధిపతి. చంద్రుడు శివుడి సిగలో వెలుగుతుంటాడు కనుక ఆరోజు ఉపవాసం విశేష ఫలితాన్నిస్తుందంటారు. అందులోనూ సోమవారంతో కలిసి వచ్చే పౌర్ణమి మరీ పుణ్యదాయకమని పౌరాణికులు చెబుతారు. ఆ రోజును 'మహాకార్తి' అంటారు. ఈ పౌర్ణమి నాడు తులసీ, ఉసిరిచెట్టుకూ ప్రత్యేక పూజలు నిర్వహించడం సంప్రదాయం. దీనిని 'ధాత్రిపూజ' (ధాత్రి అంటే ఉసిరిక)అంటారు. ఇందులో లక్ష్మీదేవి ఆవాసమై ఉంటుందంటారు. తులసిని పరదేవతా స్వరూపంగా పూజిస్తారు. ఈ మాసంలో ఒకసారైనా ఉసిరిచెట్టుకు ఎనిమిది దీపాలు పెట్టి, ఎనిమిది ప్రదక్షిణలు చేయడం వల్ల ఆమె అనుగ్రహ పాత్రులవుతారని పురాణాలు చెబుతున్నాయి. ఆ రోజున ఉపవాసం ఉండి సాయంవేళ 365 ఒత్తులతో దీపాలను వెలిగించాలని, రోజుకో ఒత్తి వంతున ఏడాదిని సూచిస్తాయని చెబుతారు. అయితే శక్తి కలిగిన వారు (భక్తులు) ఉపవాస దీక్ష పాటిస్తారు. లేనివారు చంద్రదర్శనం తరువాత పూజలు చేసి, భోజనం చేస్తారు. దీనినే పూర్ణిమ వ్రతం అంటారు. ఆ రోజున కొన్ని ప్రాంతాలలో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటారు.

కార్తిక పున్నమినాడే జన్మించిన సిక్కు మతస్థాపకుడు గురునానక్ దేవ్ బాల్యం నుంచి దైవచింతనతో పురాణాలను అధ్యయనం చేశారు. పరస్పర విరోధ భావనతో జీవిస్తున్న మతాల మధ్య సమరసత సాధన కోసం సిక్కు మతాన్ని స్థాపించారు. పంజాబీ భాషలో 'సిక్కు' అంటే శిష్యుడని అర్థం. సామాజిక వర్గాల మధ్య అసమానతలు తగ్గించడం, మహిళల పట్ల గౌరవ భావం పెంపొందించడం ఆశయాలుగా కృషి చేశారు.

ఈ పున్నమి నాడు శ్రీశైలం సహా కొన్ని శైవ క్షేత్రాలలో జ్వాలాతోరణం నిర్వహిస్తారు. రాక్షస సంహరణ తరువాత శివునికి దృష్టిదోషం నివారణతో పాటు ఆయన విజయానికి గౌరవ సూచకంగా

పార్వతీదేవి తొలుత ఈ ఉత్సవాన్ని నిర్వహించినట్లు ఐతిహ్యం. దీపకాంతులతో ధగధగలాడే జ్వాలా తోరణం కింది నుంచి భక్తులు ఉత్సాహంగా పరుగులు పెడతారు. ఇలా చేయడం వల్ల సకల పాపాలు నివారణమవుతాయని విశ్వసిస్తారు. అరుణాచలంలో ఈ రోజున వెలిగించే దీప దర్శనా నికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకుంటారు. మహిళలు తమ సోదరుల క్షేమం, అభివృద్ధిని కోరుతూ పూజలు చేస్తారు. తమిళనాడు, కేరళ, శ్రీలంకల్లో భగవతి అనుగ్రహం కోరుతూ పూజలు చేస్తారు. బ్రహ్మదేవుడికి గల అరుదైన ఆలయం గల రాజస్థాన్‌లోని పుష్కర క్షేత్రంలో ఆయన ప్రీత్యర్థం ఏటా కార్తిక శుద్ధ ఏకాదశి నుంచి పున్నమి వరకు పుష్కరమేళా జరుగుతుంది. అప్పుడు పెద్ద సంఖ్యలో ఒంటెలు అక్కడికి చేరు కుంటాయి. ఇది ఆసియాలోనే అతి పెద్ద ఒంటెల ఊరేగింపుగా గుర్తింపు పొందింది. ★



2

రామాయణం జీవన వికాసం

నీ ఈ కావ్యంలో ఏ ఒక్క శబ్దంలో కూడ అసత్యం రాదు. పవిత్రము, మనోహరము అయిన రాముని కథను శ్లోకబద్ధం చెయ్యి. జగత్తులో నదులూ, పర్వతాలూ ఉన్నంత వరకు నీ కావ్యం నిలిచి ఉంటుంది. నీ కావ్యం ప్రపంచంలో ఉన్నంత వరకు నీవు నా లోకంలో నివసిస్తూ ఉంటావు.

ఆ తర్వాత మూడవ సర్గలో రామాయణ స్వరూపాన్ని విశదం చేస్తూ ఇలా చెప్పారు.

కామార్థ గుణసంయుక్తం ధర్మార్థ గుణ విస్తరమ్।
సముద్రమివ రత్నాఢ్యం సర్వ శ్రుతి మనోహరమ్॥

అర్థ, కామాలు దేనిలో ప్రతిపాదితాలయ్యాయో, ధర్మరూపి అయిన పురుషా ర్థం దేనిలో విశదంగా నివేదన చేశారో, సముద్రంవలె ఏది ప్రకాశమానమైన రత్నాలతో పరిపూర్ణమయిందో, దేనిని విన్నప్పుడు అందరికీ నిరతిశయమైన ఆనందం కలుగుతుందో, యుద్ధకాండలో 128వ సర్గలోని రామాయణ వర్ణనలో ఇలా ఉంది.

ధర్మ్యం యశచ్య మాయుష్యం
రాజ్ఞాంచ విజయావహమ్।
ఆది కావ్య మిదం దార్షం
పురా వాల్మీకినా కృతమ్ ॥ (105)
యః శృణోతి సదా లోకే
నరః పాపాత్ ప్రముచ్యతే॥ (106)

ధర్మాన్ని వృద్ధి చేసేదీ, కీర్తినిచ్చేదీ, ఆయువును పెంచేదీ, రాజులకు విజయ ప్రాప్తికై పరాక్రమించడానికి స్ఫూర్తిని ప్రసాదించేదీ అయిన వాల్మీకి మహర్షి ప్రణీతమైన ఆదికావ్యాన్ని వినేవారు పాపాల నుండి విముక్తి పొందుతారు.

మానవులు రామాయణం వినడంలో ఆశ్చర్యం ఏమున్నది? అయితే రామాయణంలోని 111వ సర్గలో ఈ వర్ణన ఉన్నది.

తతో దేవాః సగన్ధర్వాగు
సిద్ధాశ్చ పరమర్షయ।
నిత్యం శృణ్వంతి సంహృష్టా
కావ్యం రామాయణం దివి ॥

నాటి నుండి దేవతలు, గంధర్వులు, సిద్ధులు, దేవర్షులు కూడ స్వర్గంలో ఈ రామాయణ కావ్యాన్ని నిరతిశయమైన ఆనందంతో ఎల్లప్పుడు వింటున్నారు.

రామాయణం కేవలం ఒక కావ్యమే కాదు. దీనిలో జీవన వికాసం తరమసీమ అభివర్ణిత మయింది. ఇది ప్రాపంచిక జీవనానికి మార్గం చూపే ఒక దీపస్తంభం. ఇట్టి ప్రబలమైన విశ్వాసం రామాయణం లోనే వ్యక్తమయింది. రామాయణ కాలం తర్వాత భారతవర్షం సాహితీరంగంలోను, సామాజిక రంగంలోను ఈ గ్రంథం ముద్రించిన చెక్కుచెదరని ప్రభావం వాల్మీకి ఆత్మ విశ్వాసంలోని త్రికాల సత్యాన్ని నిరూపిస్తోంది.

భారతీయ సాహిత్యంపై రామాయణం ప్రభావం

పురాణ వాఙ్మయమంతటిలో రామాయణంలోని మహాపురుషులైన శ్రీరామచంద్రుడు సర్వ సద్గుణాల పరమోత్కృష్ట స్థితికి చిహ్నంగా నిలిచాడు. జీవనమనే విశాల సాగరంలో ఏదైనా ఒక ఆదర్శాన్ని నిర్దేశించాలంటే సూటిగా శ్రీరామచంద్రుని చూడవచ్చు. మహాభారతంలో ఇది ప్రత్యేకంగా అనుభవ మవుతుంది. వాల్మీకి-రాముడు కలియుగంలో ఉపాస్యదైవం అయ్యాడు. భాగవతంలోని ఏకాదశ స్కంధంలోని పంచమ అధ్యాయంలో కలియుగంలోని ఉపాస్య దేవత నిర్దేశం ఇలా ఉంది. కలావసి యథా శృణు...

యజ్ఞైః సంకీర్తన ప్రాయైః రజంతి హీ సుమేధనః
త్యక్త్వా సుదుస్త్యజ సురేప్సిత రాజ్యలక్ష్మీ
ధర్మిష్ఠ ఆర్యపదసా యదగాదరణ్యమ్॥
మాయామృగం దార్యతమేప్సిత మన్వధావత్
వందే మహాపురుష తే చరణారవిందమ్ ॥

కలియుగంలో ప్రజలు కీర్తనరూపమైన యజ్ఞములద్వారా ఉపాసించే పరమేశ్వరుని స్వరూపం ఇలా ఉంటుంది. తండ్రి అజ్ఞకు బద్ధుడై రాజ్యలక్ష్మిని కాలదన్ని వనవాసాన్ని గ్రహించడమనే అత్యంత కఠినమైన పని చేసినవాడు, దేవతలకు సైతం కోరిక కలిగించేవాడు, తన ప్రియ భార్య కోరికపై మాయామృ గాన్ని వేటాడినవాడు అయిన మహాపురుషునికి వందనం చేస్తున్నాము.

- బాలాశాస్త్రి హరదాస్

'జాగృతి' 04.05.1964 సంచిక నుంచి

ఆధ్యాత్మికం

వెండితెర 'పోతన'పై రమణుల కరుణ

'శ్రీ రమణ కరుణావిలాసము' అనే గ్రంథంలో వెండితెర నటుడు చిత్తూరు వి. నాగయ్యకు శ్రీ రమణానుభవాలు ప్రస్తావితమయ్యాయి. నాగయ్యకు పిన్న వయసులో భార్యా వియోగం సంభవించి, జీవితం పట్ల విరక్తుడై దేశదిమ్మరిగా శ్రీ రమణ భగవాన్ ఆశ్రమం చేరారు. అక్కడే కొన్ని రోజులు బస చేశారు. మనసు ఎంతో ప్రశాంతతను పొందింది. చాలా రోజుల వరకు భగవాన్ తనను చూసింది లేదు. అసలు ఈ లోకంతోనే తనకు సంబంధమేమీలేనట్లు, భగవాన్ శూన్యం లోకి చూస్తూ ఉంటారు ఎల్లప్పుడూ. ఆయన చూపులకు ఒక లక్ష్యమంటూ ఏర్పడి ఉండదు.

నాగయ్య


రమణ మహర్షి

నాగయ్య బంధువులు ఆయన కోసం అన్వేషిస్తూ ఆ ఆశ్రమం చేరుకున్నారు. ఆయనను తమ వెంట రావాల్సిందిగా బతిమాలుకున్నారు, బామాలుకున్నారు, ప్రాథేయపడ్డారు. నిలకడలేని మనస్సుతో ఉన్న నాగయ్య రమణ భగవాన్ ముందు నిలచి 'ప్రభూ! మా వాళ్లు నన్ను తమవెంట తీసుకొని పోవటానికి వచ్చారు. వెళ్లనా? దయాంతఃకరణా' అని అడిగారు.

అంతవరకు ఏటో శూన్యంలోకి చూస్తున్న శ్రీ రమణభగవాన్ ఆయనను సమీపించి నిశ్చలమైన చూపులు ప్రసరింపజేసి 'మీ వల్ల చాలా పని జరగవలసి ఉన్నది కదా! మీ బంధువుల మాట

అధర్మ పాలకుల పతనం అనివార్యం

2



బ్రహ్మర్షిని కాకపోయినా, రాజర్షిని పెళ్లాడడం ద్వారా కచుని శాపం ఫలించలేదని దేవయాని నిరూపించదలచింది. ఇది ఆమె మొండి పట్టుదలకు నిదర్శనం. యయాతి వెళ్లిపోయిన తర్వాత దేవయాని నగరంలోకి వెళ్లకుండా ఊరి బయటనే ఉండి పోయింది. స్వీయకృత దోషాల వల్లనే అందరికీ సుఖదుఃఖాలు కలుగుతాయని, అన్యులను నిందించరాదని శుక్రుడు దేవయానికి హితవు చెబుతాడు.

“ఆత్మ దోషై” నియచ్ఛంతి సర్వే దుఃఖ సుఖేజనాః”

వృషపర్వుని నగరంలోకి రానని దేవయాని భీష్మించుకొనడంతో శుక్రాచార్యుడు కూడా నగరం విడిచిపోవడానికి సిద్ధపడతాడు. రాక్షస గురువు తమను వీడిపోతే తమకూ తమ రాజ్య ప్రజలకూ విపత్తు వాటిల్లుతుందన్న భయంతో వృషపర్వుడు తన కుమార్తె శర్మిష్ఠను, ఆమె సఖీజనాన్ని దేవయానికి దాసీజనంగా సమర్పిస్తాడు. ఇలా తన రాజ్యక్షేమం కోసం, ప్రజల మేలు కోసం కుమార్తె శ్రేయస్సును బలిపెట్టడానికి సిద్ధపడిన వృషపర్వుడు పాలకులకందరికీ ఆదర్శప్రాయుడు. కుటుంబం కోసం ఒక వ్యక్తిని, గ్రామం కోసం ఒక కుటుంబాన్ని రాజ్యహితం కోసం ఒక గ్రామాన్ని త్యజించాలని వృషపర్వుడు భావిస్తాడు.

‘త్యజేదేకం కులస్యార్థే
గ్రామస్యార్థే కులం త్యజేత్
గ్రామం జనపద స్వార్థే...’

అలాగే ఆర్తులకు బంధువులకు సుఖసంతోషాలు కల్గించడం కోసం తాను దేవయానికి దాసిగా ఉండడానికి అంగీకరించినట్టు శర్మిష్ఠ ప్రకటిస్తుంది. అలా దాసిగా వచ్చిన శర్మిష్ఠను దేవయాని ఎత్తిపొడుస్తుంది. ఇది దేవయాని ఔద్ధత్యానికి చిహ్నం. ఇలా ఒక పంతం నెగ్గించుకున్న దేవయాని మరో పంతం కూడా నెగ్గించుకుంది. శుక్రాచార్యుడు యయాతిని పిలిపించి తన కుమార్తెను పెళ్లి చేసుకొమ్మని ఆదేశిస్తాడు.

దేవయాని యయాతి ఇంటికి వెడుతుంది. ఆమె దాసి అయిన శర్మిష్ఠ కూడా వెంట వెడుతుంది. దేవయానికి యదువు, తుర్వసుడు కుమారులు. తనను కూడా వివాహం చేసుకొమ్మని శర్మిష్ఠ యయాతిని ప్రాధేయ పడుతుంది. శర్మిష్ఠకు ద్రుహ్యుడు, అనువు, పూరువు అనే ముగ్గురు కుమారులు జన్మిస్తారు.

యయాతి ఐదుగురు కుమారులలో మొదటి నలుగురూ తండ్రి మాటను ధిక్కరించి ఆయన ఆగ్రహానికి గురై రాజ్యభ్రష్టులవుతారు. పితృవాక్య పాలకుడైన పూరువుకు తండ్రి తర్వాత రాజ్యాధికారం సిద్ధిస్తుంది. ప్రజల ప్రతినిధులు ఒప్పుకున్న తర్వాతనే యయాతి పూరువునకు రాజ్యం అప్పగిస్తాడు. పూరువు వంశంలోనే అనేక తరాల తర్వాత కురుపాండవులు జన్మిస్తారు.

‘రాజా ప్రమాణం భూతానాం
పవశ్యేత మృషావదన్’

“ప్రజలకు రాజు ప్రమాణము. అబద్ధాలు చెప్పే రాజు నశిస్తాడు” అన్న యయాతిని నేటి పాలకులు ఆదర్శంగా స్వీకరించాలి.

పశుధర్మాలు పాటిస్తూ పాపాలు చేస్తూ మ్లేచ్ఛులై చరించే జనులుండే ప్రాంతాలకు, భారతదేశపు వెలుపలి భాగాలకు రాజువుకమ్మని తుర్వసుణ్ని యయాతి శపిస్తాడు. తుర్వసుని రాజ్య ప్రాంతాలు ‘తర్వస స్థానం’ ఆ తర్వాత ‘తుర్కీస్తాన్’గా మారిందని ప్రతీతి. రాజు కాక, కేవలం భోగించే దోపిడీదారుడు పాలకుడుగా ఉండే ప్రాంతాలకు ద్రుహ్యుణ్ని బహిష్కరించారు. మ్లేచ్ఛులు అంటే వేదధర్మం నుండి జారి, పతనమైనవారనీ అర్థం. ఇలా మ్లేచ్ఛులైన భారతీయులు అనాదిగా భారతదేశం నుండీ ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు.

అనాదిగా భారతదేశమే ప్రజలకు తొలి జన్మస్థానమని, ఇక్కడ నుండే ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్టు మన పురాణాలు, ఇతిహాసాలు నిరూపిస్తున్నాయి. మన జాతి ప్రాచీనతను, సుదీర్ఘ చరిత్రను చూసి ఓర్వలేని బ్రిటిష్‌వారు మన చరిత్రను కుదించి, వక్రీకరించారు. వక్రీకరణలు చేసినట్టు పండితులు వివిధ ఉదాహరణలలో వివరిస్తున్నారు.

ప్రాచీన భారతీయులు ఉత్తర ధ్రువ ప్రాంతాన్ని ‘ఇలా వృతవర్షమ’ని, అమెరికా ఖండాన్ని ‘కేతుమాలా వర్షమ’ని పిలిచినట్టు కొందరు వివరించారు.

– తెలకపల్లె విశ్వనాథశర్మ

‘జాగృతి’ 24.12.2001 సంచిక నుంచి

అక్కిరాజు రమాపతిరావు

మన్నించండి. వారితో కలసి వెళ్లండి’ అని అనుజ్ఞ ఇచ్చారు. ఆ సమయంలో నాగయ్యకు.. శ్రీ రమణ భగవాన్ మాటలకు అర్థం తెలియదనే అనుకోవాలి. త్యాగయ్య, పోతన, వేమన లాంటి పాత్రలలో జీవించి, యావద్భారత దేశంలోనే లక్ష రూపాయల పారితోషికం అందుకున్న తొలి చలనచిత్ర నటుడిగా చరిత్ర సృష్టించారు చిత్తూరు వి.నాగయ్య.

నటేశన్ అనే మరో తమిళ భక్తుని అనుభవం.. ఆయన మాటల్లోనే... ‘నేను 1924లో శ్రీ రమణ భగవాన్ సన్నిధి చేరుకున్నాను. పెళ్లి చేసుకోను అన్నందుకు మా అన్న దండిస్తే బెజవాడ రైల్వే స్టేషన్‌కు వచ్చాను. దిక్కూ, దివాణము లేక ఆ రాత్రి స్టేషన్‌లోనే నిద్రించాను. స్వామి వివేకానందుడు స్వప్న సాక్షాత్కారమై తిరువణ్ణామలైలో శ్రీ రమణమహర్షి ఉన్నారు. మహాజ్ఞాని వారిని ఆశ్రయించ వలసినది.. అని నాకు సలహా చెప్పారు. ఈ విధంగా నేను తిరువణ్ణామలై చేరుకున్నాను. ఆయనను నేను పలకరించలేదు. ఆ మరునాడు రమణస్వామే నన్ను పలకరించారు. పెండ్లి చేసుకోను అన్నందుకు అన్నయ్య నిన్ను కొట్టాడా? పాపం! నీ వీపు మీద వాతలు కనపడుతున్నవి...అంటూ కొబ్బరినూనె తెప్పించి దానితో నా వీపు అంతా ప్రేమతో రుద్ది, సపర్యలు చేశారు. ఆయన కరుణకు కరిగిపోయాను. ధారాపాతంగా కన్నీళ్లు స్రవించాయి’. ★

వివేకానంద సూక్తిశతి

You are the Child of Almighty
You are the Spirit of the Infinite
Divine Fire
You can do Everything

దివ్యశక్తులున్న దివ్యపుత్రుడవీవు
నిప్పురవ్వవీవు నిజమెరుంగు
సర్వకార్యములను సాధించగలవీవు
వినుడి స్వామి సద్వివేకవాణి!!

బండిరాజుల శంకర్

కథ

ఓం త్ర్యంబకం

‘మానసిక వ్యాధుల చికిత్సా కేంద్రం’ అనే బోర్డు ఉన్న ఆ ఆసుపత్రి ముందు ఒక కారు వచ్చి ఆగింది. దాంట్లోంచి దిగాడు పాతికేళ్ల యువకుడు. ‘డాక్టర్ హిమకర్’ అనే నేమ్ ప్లేట్ ఉన్న గది ముందు ఆగి, బయట నుంచున్న అటెండెంట్‌తో ‘డాక్టర్‌గారిని కలవాలి. అపాయింట్మెంట్ ఉంది. నా పేరు శివ” అని చెప్పాడు.

“లోపల పేషెంట్‌ను చూస్తున్నారు. వారు వచ్చిన తర్వాత వెళ్లదురుగాని, కూర్చోండి” అని అనడంతో అతను అక్కడ ఉన్న కుర్చీలో కూర్చున్నాడు. పావుగంట తర్వాత లోపల ఉన్న పేషెంట్ బయటికి వెళ్లిపోవడంతో “మీరు వెళ్లొచ్చు” అనడంతో అతను లోపలికి కదిలాడు.

లోపల విశాలమైన ఆ గదిలో తెల్లగా, అక్కడక్కడ నెరిసిన జుట్టుతో ఉన్న యాభై ఏళ్ల డాక్టర్ హిమకర్ వచ్చిన శివ వంక చూసి, మందహాసం చేస్తూ “కూర్చోండి. ఏమిటి మీ సమస్య?” అన్నాడు. “సమస్య నాది కాదు, మా నాన్న గారిది” కూర్చుంటూ చెప్పాడు శివ.

“వారిని తీసుకొచ్చారా?” అన్నాడు హిమకర్,

“లేదు. మీతో ముందు మాట్లాడాలి” అన్నాడు.

“సరే... చెప్పండి” అన్నాడు హిమకర్, తన రివాల్వింగ్ ఛైర్లో వెనక్కివాలి.

“మా నాన్నగారి వయసు యాభై దాటింది. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయారు. ఆయనకు చావు భయం ఉంది. ఆయనకు సాధారణంగానే వ్యాధులంటే భయం. పైగా మా ఫ్యామిలీ హిస్టరీలో హైపర్‌టెన్షన్, డయాబిటిస్‌తో మా పూర్వీకులు చనిపోయిన చరిత్ర ఉంది” అన్నాడు శివ.

‘‘అది సహజమే! అందరికీ ఏ మూలో చావుభయం ఉంటుంది” అన్నాడు హిమకర్.

ఆ మాటలకు వెంటనే శివ – “మా నాన్నగారికి ఈ మధ్య ఆ భయం మరీ ఎక్కువయ్యింది. చావును గుర్తుకు తెచ్చుకొని బెంగ పడిపోతున్నారు. తనకు ఏదైనా ప్రాణాంతక వ్యాధులు వస్తాయని కుంగిపోతున్నారు. దానికి కారణం– ఈ మధ్యనే జరిగిన ఒక సంఘటన.”

“ఏమైంది?” అన్నాడు హిమకర్, శివ వంక ఆసక్తిగా చూసి.

“మా నాన్నగారు కోయంబత్తూర్లో ఇంజినీరింగ్ చదివారు. వారిది 1989 వ బ్యాచ్. నెల క్రితం బ్యాచ్ మేట్స్ గెట్–టుగెదర్ చెన్నైలో జరిగింది. అప్పుడు జరిగిన ఆ సంఘటన గురించి మీకు చెబుతాను...

చెన్నైలోని హెరిటల్ ఫెయిల్ఫీల్డ్ మేరియట్. ఐదు నక్షత్రాలు హెరిటల్లో జరుగుతోంది ఆ సమావేశం. దాదాపు 200 మంది పట్టే ఆ విశాలమైన ఏ.సి. హాలు వెనుక 1989 బ్యాచ్ – కోయంబత్తూర్ ఇంజినీరింగ్ విద్యార్థుల ఆత్మీయుల కలయిక” అనే ఫ్లెక్సీ వేలాడుతోంది. ఆ వేదిక మీదికి యాభై ఏళ్లు దాటిన ఒక వ్యక్తి మైకుతో ప్రత్యక్షమయ్యాడు.

“మిత్రులారా! మనం యాభై ఏళ్ల వయసులో ఇలా కలవడం సంతోషంగా ఉంది. ఈ సమావేశం ముందు ఇప్పుడు మన మధ్యలేని మన మిత్రులు ఐదుగురు గురించి జ్ఞాపకం చేసుకుందాం. వారు రాజన్, రాఘవరావు, రమణ ప్రసాద్, రాజేంద్ర కుమార్, రవిచంద్ర. వీరిలో రాజన్ హార్ట్ ఎటాక్‌తో చనిపోయాడు. రాఘవరావు కేన్సర్‌తో చనిపోయాడు. రమణ ప్రసాద్ కిడ్నీ ఫెయిల్యూర్, రాజేంద్ర కుమార్ కోవిడ్‌తో చనిపోయాడు. రవిచంద్రది రోడ్ యాక్సిడెంట్.” ఆ మాటలకు అందరూ లేచి నిలబడి, కాసేపు కళ్లు మూసుకొన్నారు.

హిమకర్, శివ మొహంలోనికి సూటిగా చూసి, ‘‘అవును. చనిపోయిన మిత్రులకు నివాళి పాటించడం మామూలే. దానికి మీ నాన్నగారు అంతగా రియాక్ట్ అవవలసిన అవసరం ఏముంది?” అన్నాడు హిమకర్. ఆ మాటలకు శివ, “మీరు గమనించారా? చనిపోయిన వారి పేర్లు రాజన్, రాఘవరావు, రమణప్రసాద్, రాజేంద్రకుమార్, రవిచంద్ర. వీరందరి పేర్లలో ఒక పోలిక ఉంది” అన్నాడు శివ.

“అవును. ఈ పేర్లన్నీ ఇంగ్లీషు అక్షరం ‘R’ తో, తెలుగు అక్షరం ‘ర’ తో మొదలవుతాయి. దానికి మీ నాన్నగారు ఎందుకు భయపడుతున్నారు” అన్నాడు.

“మా నాన్నగారి పేరు కూడా ఇంగ్లీషు అక్షరం ‘R’తో, తెలుగు అక్షరం ‘8’తో మొదలవుతుంది కాబట్టి. మా నాన్నగారి పేరు రాజామోహన్” చెప్పాడు శివ.

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

భయమేనా!

డా॥ ఎమ్. సుగుణరావు



"ఓహ్..." అంటూ షాక్ తిన్నట్టు చూసాడు హిమకర్.

"అన్నట్టు రాజామోహన్ గారంటే ప్రముఖ పారిశ్రామికవేత్త, శివ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ రాజా మోహన్ గారు కదా!?" అన్నాడు, శివ మొహంలోనికి పరిశీలనగా చూసి.

"అవును. మా నాన్నగారు ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత కొంత కాలం ప్రభుత్వరంగ సంస్థల్లో పని చేసి ఆ తర్వాత పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తగా ఎదిగారు" అన్నాడు.

"అవును. నాకు తెలుసు. భారతదేశంలోని పారిశ్రామికవేత్తల జాబితాలో వారి పేరు కూడా గణనీయం. ఇంతకీ ఇప్పుడు మీరెందుకు వచ్చినట్టు?" అన్నాడు డాక్టర్ హిమకర్.

"దయచేసి మీరే ఒకసారి రావాలి మా ఇంటికి. అదయినా ఒక సైకియాట్రిస్ట్‌గా కాదు... ఆయన వైద్యం కోసం వచ్చినట్టుగా ఆయనకు తెలియకుండా రావాలి" అన్నాడు శివ.

"నేనా..! నేను రావడం ఆయనకు ఉపయోగపడు తుందని అనుకోను. ఆయనకు తెలియకుండా ఏ విధంగా ఆయనకు వైద్యం చేయాలి?" అన్నాడు డాక్టర్ హిమకర్.

ఆ మాటలకు వెంటనే శివ, "దయచేసి నా మాట వినండి. ఆయన తుమ్మినా, దగ్గినా భయపడు తున్నాడు. ఇంకో ముఖ్య విషయం- రెండు రోజుల క్రితం కడుపులో ఏదో వికారంగా ఉందంటూ అందరినీ భయపెట్టారు. తనకు హార్ట్ ఎటాక్ వచ్చిందని అర్ధరాత్రి పూట అందరినీ లేపి, సిటీ కార్డియాక్ సెంటర్‌కి తీసుకెళ్లమన్నారు. వారు పరీక్షలన్నీ చేసి, ఏమీ సమస్య లేదని, ఆయనకు ఎసిడిటీ ఉందని ఒక టాబ్లెట్ ఇచ్చి పంపారు." ఆ మాటలకు హిమకర్ ఆలోచనలో పడి, వెంటనే అన్నాడు- "మీ నాన్నగారు తన పేరులో 'R' ఉందని భయపడు తున్నారు. అంత చదువుకున్న ఆయన ఇన్ని పరిశ్రమలను అవలీలగా నడుపుతోన్న వ్యక్తి ఇంత చిన్న కారణానికి అనవసరపు భయాన్ని తెచ్చుకుంటున్నారనిపిస్తోంది. ఆ విషయం ఆయనకు మీరే వివరించండి" అన్నాడు.

"అదంతా అయ్యింది. అయితే మా నాన్న బ్యాచ్‌లో ఆ చనిపోయిన వారందరికీ ఇంకో సిమిలారిటీ ఉంది. వాళ్లంతా 1972వ సంవత్సం, జనవరి నెలలో పుట్టారు."

ఆ మాటలు పూర్తయిన వెంటనే హిమకర్ అన్నాడు- "అయితే ఏంటి?"

శివ ఆ మాటలకు చిన్నగా నవ్వి, ''మా నాన్నగారు 1972, జనవరిలో పుట్టారు. అలా చనిపోయిన మిత్రుల జన్మతేదీ ఒకటి కావడంతో

ఆయన భయం మరింత పెరిగింది. ఆయనలాగే కొంతమంది బ్యాచ్ మేట్స్‌కు కూడా చావు భయం పట్టుకుంది. వారంతా సమూహంగా ఏర్పడ్డారు. వాట్సాప్‌లో కలుస్తు న్నారు. వాళ్లలో కొంతమంది ఈ ఊరివాళ్లే. ఈరోజు సాయంత్రం వారంతా మా ఇంట్లో కలుస్తున్నారు. మీరు ఒక సైకియాట్రిమీ సేవలు అందిస్తారని వారికి చెప్పాను. అందుకే మీరు సాయంత్రం మా ఇంటికి రావలసి వుంది" అన్నాడు.

"సరే... మీరింతగా చెబుతున్నారు కాబట్టి నేను వచ్చి మీ నాన్నగారిని కలుస్తాను" అన్నాడు హిమకర్.

"చాలా ధన్యవాదాలు. మీకు రావడానికి వాహనం ఏర్పాటు చేస్తాను. అలాగే మా ఇంటికి వచ్చినందుకు ఫీజు చెల్లిస్తాం. నేను మీకు ఫోన్ చేసి కారు పంపుతాను. ధన్యవాదాలు డాక్టరుగారూ..." అంటూ శివ ఆ రూమ్ లోంచి బైటికి కదిలాడు.

ఆ రోజు సాయంత్రం తన ఇంటికి శివ కారు పంపడంతో అతని తండ్రిగారైన రాజా మోహన్ గారిని కలవడానికి బయలుదేరాడు. వారి ఇంటికి చేరుకునేసరికి ఇంటి బైట శివ హిమకర్ కోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు, అదో నాలుగంతస్తుల భవనం. ఇంటి చుట్టూ బలమైన ప్రహరీ గోడ. విశాలమైన గేటు, నీలం దుస్తులు వేసుకున్న సెక్యూరిటీ గార్డు. శివ హిమకర్‌ను తీసుకొని లోపలికి వెళ్లాడు. విశాలమైన ఆ గదిలో దాదాపు పదిమంది కూర్చున్నారు. వారి ఎదురుగా తెల్లగా, పొడుగ్గా టి-షర్టు, జీన్ ప్యాంటు వేసుకున్న వ్యక్తే శివ నాన్నగారు అనుకున్నాడు.

వెంటనే ఆయనకు పరిచయం చేసి "ఈయన డాక్టర్ హిమకర్. మిమ్మల్ని కలవడానికి వచ్చారు" అంటూ పరిచయం చేసాడు.

"సంతోషం! మాకు మీలాంటివారి సలహాలు అవసరం" అన్నాడు రాజా మోహన్ చిన్నగా నవ్వి.

"కాలిఫోర్నియాకు చెందిన జాన్సన్ అనే వ్యాపారవేత్త వయసు 45 ఏళ్లు. ఇప్పుడు 18 ఏళ్ల యువకుడిలా కనబడాలని సంవత్సరానికి 14 కోట్లు ఖర్చుపెడుతున్నాడు. ఒక వైద్యుల బృందం జాన్సన్‌కు వృద్ధాప్య ఛాయలు చేరకుండా చికిత్స చేస్తున్నారు. ఆయనకు ఇంట్లోనే ఒక ల్యాబ్ ఉంది. ఆయన మీద పరీక్షించిన శాస్త్రవేత్తలు ఒక విషయం కనుక్కున్నారు. అది అంతకుముందే కొలంబియా విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు తెలుసుకొన్న విషయం. మన దేహంలో టారిన్ అనే రసాయన పరిమాణం ముసలితనంలో తగ్గుతుంది. దాన్ని పాలు, మాంసం, చేపలలో ఉంటుందని కనుక్కున్నారు.

"ఇక్కడికి రావడం మీకన్నా నాకే ఉపయోగం. నేను సైకియాట్రిస్ట్‌ను, మానసిక సమస్యలు ఎదురైన వారికి కౌన్సెలింగ్ చేస్తాను. ఈ మధ్య వృద్ధాప్యం గురించి, చావు గురించి భయపడే కేసులు ఎక్కువ వచ్చాయి. అయితే మీరు ఏజింగ్, అంటే వయసు మీరే ప్రక్రియను రివర్స్ చేసే దిశగా ఆలోచన చేస్తున్నారని తెలిసి వచ్చాను. దీని గురించి లేటెస్ట్ పద్ధతులు, పరిశోధనల గురించి నాకు వివరాలు కావాలి" అన్నాడు. "మంచిది. ఇప్పుడు ఇక్కడికి వచ్చిన వీళ్లంతా నా బ్యాచ్‌మేట్స్. వీళ్లంతా బాగా స్థిరపడిన వారు. విదేశాలలో వ్యాపారం చేస్తున్నారు."

పరిచయం అయిన తర్వాత రాజామోహన్ చెప్పడం మొదలుపెట్టాడు. "కాలిఫోర్నియాకు చెందిన జాన్సన్ అనే వ్యాపారవేత్త వయసు 45 ఏళ్లు. ఇప్పుడు 18 ఏళ్ల యువకుడిలా కనబడాలని సంవత్సరానికి 14 కోట్లు ఖర్చుపెడుతున్నాడు. ఒక వైద్యుల బృందం జాన్సన్‌కు వృద్ధాప్య ఛాయలు చేరకుండా చికిత్స చేస్తున్నారు. ఆయనకు ఇంట్లోనే ఒక ల్యాబ్ ఉంది. ఆయన మీద పరీక్షించిన శాస్త్రవేత్తలు ఒక విషయం కనుక్కున్నారు. అది అంతకుముందే కొలంబియా విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు తెలుసుకొన్న విషయం. మన దేహంలో టారిన్ అనే రసాయన పరిమాణం ముసలితనంలో తగ్గుతుంది. దాన్ని పాలు, మాంసం, చేపలలో ఉంటుందని కనుక్కు న్నారు. కోతులు, ఎలుకలకు అది ఇవ్వడంతో అవి చాలా ఆరోగ్యంగా యవ్వన స్థితికి చేరుకున్నాయి. 60 ఏళ్లు పైబడిన వారికి ఈ టారిన్ ఇవ్వడంతో వారిలో మధుమేహం, రక్తపోటు తగ్గాయి. అలాగే మసాచ్యుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా పరిశోధకులు కృత్రిమ మేధ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఆయుష్షును పెంచే మూడు రకాల ఔషధ మూలకాలను కనుక్కున్నారు. మన శరీరంలో కొన్ని కణాలు చనిపోకుండా అలాగే ఉండి శరీరంలో జబ్బులను కలుగజేసే రసాయనాలను పుట్టిస్తాయి. వీటిని అమర వార్ధక్య కణాలు అంటారు. వీటిని అరికట్టే మందు తయారుచేసే దిశగా పరిశోధనలు సాగుతూ ఉన్నాయి" ఆయన చెప్పడం ఆపాడు. తన ప్రక్కనే ఉన్న సీసాలో మంచినీళ్లు త్రాగాడు.

వింటున్న హిమకర్, ఆయన ప్రక్కనే కూర్చున్న మిత్రుల వంక చూశాడు. వారి మోహాల్లోని దిగులు కొట్టొచ్చినట్టు కనబడుతోంది. ఉత్సాహంగా చెపుతున్నా రాజమోహన్ ముఖంలోని భయం కూడా అర్థమైపోయింది. మళ్లీ రాజామోహన్ చెపుతోన్న మాటల వైపు దృష్టి సారించాడు.

"ప్రస్తుతం శాస్త్రవేత్తలు నాలుగు రకాలైన ప్రోటీన్లను కనుక్కున్నారు. అవి మన చర్మ కణాల్లోకి ప్రవేశపెడితే అవి మూలకణాలుగా మారిపోతాయి. వాటికి మన శరీరంలోని ఏ కణంగానైనా మారే శక్తి ఉంటుంది. అంటే చర్మకణం, బోన్ సెల్, మజిల్ సెల్, న్యూరాన్, వైట్ బ్లడ్ సెల్... వీటి గురించి జెన్నిఫర్ దౌడ్న వంటి నోబెల్ గ్రహీతలు పరిశోధన చేస్తున్నారు. మనకు అందుబాటులో ఉండే పళ్లల్లో లభించే 'సి' విటమిన్, నువ్వులలో ఉండే గ్లైసీన్ వంటి పనితీరును పరిశీలిస్తున్నారు. ఇవి ఏజింగ్‌ను తగ్గిస్తాయి."

ఇంకో ముఖ్య విషయం – "ఈ మధ్యనే గూగుల్



మాజీ శాస్త్రవేత్త రే కర్జు వయిల్ ఒక ప్రకటన చేశారు. 'నానోబాట్లు' సాయంతో మరో ఏడు సంవత్సరాల్లో అంటే 2030 వ సంవత్సరానికల్లా మనిషి కలకాలం జీవిస్తాడని ప్రకటించాడు" అన్నాడు.

ఆ మాటలకు హిమకర్, "నానోబాట్లు అంటే ఏమిటి?" అన్నాడు.

"అవి అతి చిన్న సూక్ష్మ రోబోలు. నానో టెక్నాలజీ సాయంతో సృష్టించబడే సూక్ష్మస్థాయి రేణువులు. మనిషి టెక్నాలజీ సహాయంతో నానోబాట్లు సాంకేతికంగా ఉపయోగించడం వలన మరణాన్ని జయిస్తాడని చెబుతున్నారు. ఈ అతి సూక్ష్మమైన రోబోలు 50-100 నానోమీటర్ల వెడల్పుతో ఉంటాయి. ఇవి వృద్ధాప్యాన్ని, జబ్బులను ఆపుతాయి. కణస్థాయిలో శరీరాన్ని మరమ్మతు చేస్తాయి. మన జీర్ణకోశ వ్యవస్థలో రక్తనాళాలలో తిరిగి అవసరమైన పోషకాలను శరీరానికి అందిస్తాయి. అవసరమైన వాటి గురించి వ్యక్తిగత వైర్లెస్ నెట్వర్క్ ద్వారా మనకు కాల్ చేస్తాయి. అనవసరమైన ఆహారాన్ని విసర్జన రూపంలో బైటికి పంపిస్తాయి. ఈ నానోబాట్లు గురించి 2005 సంవత్సరంలోనే కర్జువయిల్ 'ద సింగులారిటీ ఈజ్ నియర్' అనే పుస్తకం రాసాడు. ఇప్పటికీ నానోబాట్లు వైద్యరంగంలో మంచి మార్పులు తీసుకువస్తున్నాయి. వీటిని మనం ఉపయోగించుకుందాం" అన్నాడు.

వారి మాటలు విన్న హిమకర్, 'బాబోయ్... వీళ్లు చాలా దూరం వెళ్లిపోతు న్నారు. ఏకంగా వృద్ధాప్యానికి ఎర్రజెండా చూపే ప్రయత్నం చేస్తున్నారు. వృద్ధాప్యాన్ని ఎలా జయించాలో పథకాలు రూపొందిస్తున్నారు. ఇది కూడా ఒక మానసిక జబ్బు ఏమో... ఇప్పుడు తను వేదాంతం చెబితే తన మీద దాడి ఖాయం! తను వారికి కౌన్సెలింగ్ చేస్తే తన మాటలు వినకపోగా అది వికటించే ప్రమాదం ఉంది. బాల్యం, కౌమారం, యవ్వనం, వార్ధక్యం - ఇది జీవితచక్రం. ఇది తెలుసుకుంటే మనసును మాయపొర కమ్మదు' మనసులో అనుకున్నాడు.

వెంటనే వారితో అన్నాడు, "నాకు తెలిసిన ఒక పెద్దాయనది 99 ఏళ్ల వయసు. ఆయన పేరు జ్ఞానమూర్తి. అలాంటి పెద్దవారిని కలిస్తే వారి జీవన నేపథ్యం, అలవాట్లు తెలుస్తాయి. మీకు కొంత విషయం అవగతమౌతుంది. మీకిష్టమైతే వారి దగ్గరికి మిమ్మల్ని తీసుకెళ్తాను" అన్నాడు హిమకర్. ఆ మాటలకు అక్కడ ఉన్నవారంతా చప్పట్లు కొట్టారు.

"సరే, వెళదాం" అన్నాడు.

"అయితే ఒక వారం తర్వాత ఆయన్ని కలుద్దాం. నా కారులో ఇక్కడికి వస్తాను. అందరం మీ ఇంటి నుంచే బయలుదేరదాం" అన్నాడు హిమకర్.

"సరే, మంచిది" అన్నాడు రాజామోహన్, రెండు చేతులు జోడించి.

"నమస్కారం" అంటూ హిమకర్ ఆ గదిలోంచి బైటికి నడిచాడు.

బైటికి వెళ్తున్న హిమకర్ను అనుసరిస్తూ శివ ఆయనను కారు వరకు సాగనం పాడు. "ఏంటి సార్, మా నాన్నగారు, వారి మిత్రుల మాటలు విన్నారు కదా... ఏమనుకుంటున్నారు?" అన్నాడు.

"వాళ్లంతా ఒక అయోమయ స్థితిలో ఉన్నారు. ఒక కాల్పనిక ప్రపంచంలోకి వెళ్లిపోయారు. ఒకవైపు దిగులుగా ఉన్నా మరోవైపు ఎలాగైనా మరణాన్ని జయించే ప్రక్రియ దిశగా పరుగెత్తుతున్నారు. అయినా మీ నాన్నగారు, వారి సహచరులు పడుతోన్న అర్థరహిత మృత్యుభయం గురించి అయితే మాత్రం ఇది పిచ్చికి పరాకాష్ఠ. దీనికి నివారణే ముఖ్యం. వారం తర్వాత ఆ పెద్దాయనను కలుస్తాం కదా... చూద్దాం" అంటూ కారు ఎక్కాడు.

వారం రోజుల తర్వాత ఆ ఊళ్లోనే వున్న 99 ఏళ్ల వయోవృద్ధుడు జ్ఞానమూర్తి ఇంటికి రాజామోహన్ను, ఆయన సమూహ మిత్రుల్ని తీసుకొని బయలుదేరాడు హిమకర్. ఆ ఊరి చివర ఉన్న ఒక పాతకాలపు రంగు వెలసిన డాబా ఇల్లు. వెళ్లేసరికి ఆయన మంచం మీద ఉన్నాడు. ముడతలు పడిన దేహం, వంగిపోయిన శరీరం. దాదాపు ఎముకల గూడుకు తెల్లపంచె, తెల్లచొక్కా కట్టినట్టుంది. కళ్లు మాత్రం మెరుస్తున్నాయి.

హిమకర్ మంచం మీద పడుకున్న ఆయనతో, "తాతయ్య గారూ! మిమ్మల్ని చూడడానికి వచ్చారు. మీలా ఇంత కాలం బ్రతికిన వృద్ధుల ఆశీస్సులు పొందడానికి వీళ్లంతా వచ్చారు. మీ జీవితవిధానం తెలుసుకోవాలి అనే తపనతో వచ్చారు" అన్నాడు.

ఆ మాటలకు ఆయన బోసినవ్వు నవ్వాడు. "నాకు ఒక కూతురు, ఐదుగురు కొడుకులు. పదహారుమంది మనవళ్లు, మనవరాళ్లు."

అతను చెబుతోన్న మాటలు నూతిలోంచి వచ్చే మాటలుగా వినబడుతున్నాయి. మెల్లగా కూడబలుక్కుని మాట్లాడుతున్నాడు.

మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు. ''నేను చదువుకున్నా వ్యవసాయమే వృత్తిగా బ్రతికాను. 70 ఏళ్ల వయసు వచ్చినా పొలం పనులు చేశాను. 80 ఏళ్ల తర్వాత మాత్రమే నా ఆరోగ్యం కొంచెం క్షీణించింది. నాతో పుట్టినవాళ్లంతా చనిపోయారు. నా అన్నలు, తమ్ముళ్లు. అలాగే నా పిల్లలు. చాలామంది పోయారు."

ఆ మాటలకు, "మీకు 99 ఏళ్ల వయసు. ఇంకో సంవత్సరం దాటితే నిండు నూరేళ్లు" అన్నాడు రాజామోహన్.

"సెంచరీ కొట్టడం దేనికి?" అని ప్రశ్నించాడు ఆ పెద్దాయన.

ఆ మాటలకు ఒక్కసారి షాక్ తిన్నట్టు చూసారు రాజామోహన్ సహా మిగతా సహచరులు.

"మరణం జీవితానికి వ్యతిరేకం కాదు, అది జీవితంలో ఒక భాగం. మనం ఎవరిదగ్గరైనా అప్పు తీసుకున్నామనుకో, అది తిరిగి ఇవ్వడానికి భయపడతామా? భయపడం. అలాగే మన దేహాన్ని రుణంగా తీసుకున్నాం. ఈ భూమియే రుణదాత. దాన్ని తిరిగి సమర్పించడమే జీవితం. మనందరం రుణగ్రస్తులమే!" ఆయన ఒక్కొక్కటీ కూడబలుక్కొని మాట్లాడుతున్న మాటలు ఆ గదిలోని అందరికీ ఏదో ఔషధంలా పని చేస్తున్నట్టు అనిపించాయి.

వెంటనే రాజామోహన్ అన్నాడు, "మనం ప్రేమించిన వారందరినీ విడిచిపెట్టి పోవాలంటే భయం వేస్తోంది" అన్నాడు.

ఆ మాటలకు ఆ పెద్దాయన మళ్లీ నవ్వి, "ఈ చావుభయాన్ని ఏమంటార్రా అబ్బాయ్?" అన్నాడు హిమకర్ వైపు తిరిగి.

"దీన్ని థనటోఫోబియా అంటారు. కారణం లేకుండానే ఈ మృత్యుభయం ఆవరిస్తుంది" చెప్పాడు హిమకర్..

అంతలో ఎక్కడినుంచో 'ఓం త్రయంబకం యజామహే - సుగంధిమ్ పుష్టివర్ధనమ్ - ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ముక్షీయ' అంటూ వినిపించింది, ఆ చుట్టుప్రక్కల ఉన్న ఏదో గుడిలోంచి. "ఈ శ్లోకం అర్థం ఏంటంటే, నేను పండిపోవాలి. దోసపండు తనను తాను ముచ్చిక నుండి విడిపోతుంది. అలా ఆత్మ శరీరం నుంచి వెళ్లిపోతున్నప్పుడు నేను సాక్షిభూతంగా పడిపోతున్న శరీరాన్ని చూడాలి. అంతేతప్ప, ఈ మృత్యుంజయ మహామంత్రం అర్థం అకాల మరణాన్ని ఆపమని

హిమకర్ మంచం మీద పడుకున్న ఆయనతో, "తాతయ్య గారూ! మిమ్మల్ని చూడడానికి వచ్చారు. మీలా ఇంత కాలం బ్రతికిన వృద్ధుల ఆశీస్సులు పొందడానికి వీళ్లంతా వచ్చారు. మీ జీవితవిధానం తెలుసుకోవాలి అనే తపనతో వచ్చారు" అన్నాడు. ఆ మాటలకు ఆయన బోసినవ్వు నవ్వాడు. "నాకు ఒక కూతురు, ఐదుగురు కొడుకులు. పదహారుమంది మనవళ్లు, మనవరాళ్లు." అతను చెబుతోన్న మాటలు నూతిలోంచి వచ్చే మాటలుగా వినబడుతున్నాయి. మెల్లగా కూడబలుక్కుని మాట్లాడుతున్నాడు.

కాదు” ఆయన ఆ మాటలు చెప్పగానే రాజమోహన్ సహా అక్కడున్న వారంతా ఆలోచనలో పడ్డారు.

“ఇక నేను పడుకుంటాను” అంటూ ఆయన చేతులు ఊపాడు. అందరూ ఆ గదిలోంచి బైటికి వచ్చారు. బైట నుంచున్న డెబ్బయ్ ఏళ్ల వ్యక్తి పరుగెత్తుకుంటూ వచ్చి “ఒరేయ్ హిమకర్… మా నాన్నతో చాలా ఇబ్బందైపోతోంది. ప్రభుత్వానికి ఒక దరఖాస్తు పెట్టుకున్నాడు. చూశావా ఈ ఉత్తరం” అంటూ జేబులోంచి ఒక కాగితం తీసి ఇచ్చాడు. ఆ కాగితంలో ఉన్న విషయం గట్టిగా పైకి చదివాడు.

“నాలాంటివారి కోసం స్వచ్ఛంద మృత్యు వైద్యాలయాలు ఏర్పాటు చేయాలి. అది ఆత్మహత్య క్రిందికి రాదు. ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ల ప్రకారం సహజ మరణం క్రిందే లెక్క. మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఈ జీవితాన్నించి గౌరవ ప్రదంగా తప్పుకోవాలి. – ఇట్లు జ్ఞానమూర్తి.”

ఆ ఉత్తరంలోని విషయం హిమకర్ చదవడం పూర్తి చేయగానే. “చూశావురా ఈ ఉత్తరం పోస్ట్ చేశావా? లేదా? అని రోజూ విసిగిస్తున్నాడు. అందరూ నిండు నూరేళ్లు జీవించాలనుకుంటారు. మా నాన్న కూడా అలా జీవించాలనే మా కోరిక. కానీ అది ఆయనకు ఇష్టం లేనట్టుంది” అంటూ నిర్లిప్తంగా నవ్వాడు జ్ఞానమూర్తి గారి కొడుకు.

‘కొంతమంది వృద్ధాప్యాన్ని, చావును ఎలా ఎదుర్కోవాలో పోరాడుతూ ఉంటే ఆ పెద్దాయన తనకు స్వచ్ఛంద మృత్యువు కావాలని కోరుకుంటు న్నాడు’ అంటూ తనలో తాను గొణుక్కున్నాడు.

అక్కడున్న వారికి ఆ మాటలు వినిపించి నట్టున్నాయి. అందరూ మౌనం దాల్చారు. ఆ తర్వాత అందరూ కార్లు ఎక్కడంతో అక్కడి నుంచి కార్లు కదిలాయి.

నెల రోజుల తర్వాత తన క్లినిక్‌లో పేషెంట్లతో బిజీగా ఉన్న హిమకర్ ఫోన్ మ్రోగింది. అవతల

కంగారుపడకు. నేను పుట్టినప్పుడు అందరూ సంతోషించి ఉంటారు. నేను మాత్రం గుక్కపట్టి ఏడ్చి ఉంటాను. అది పుట్టిన వారందరికీ సహజం. అయితే చనిపోయినప్పుడు అందరూ నా కోసం ఏడ్చినా నేను మాత్రం నవ్వుతూ పోవాలి. అలా పోవాలంటే నా జీవితం సఫలం కావాలి. ఇంతకాలం నేను నా స్వార్థం కోసం చూసుకున్నాను. కోట్లు ఖర్చుపెట్టి మృత్యువును దూరం చేయాలనుకొనే పథకం మా మిత్రులతో పాటు రూపొందించాను. అది నాలాంటి వారికి మాత్రమే సాధ్యం. మరి కనీస వైద్య సదుపాయం దొరకని అభాగ్యుల పరిస్థితి ఏమిటి?

నుంచి “సార్… మీకు చాలా ధన్యవాదాలు. మా నాన్నగారు పూర్తిగా మారిపోయారు. ఇప్పుడు ఇదివరకు ఉన్న ఆ భయం లేదు. ప్రశాంతంగా తన పని తాను చేసుకుంటున్నారు. అందుకు మీకు ధన్యవాదాలు” అన్నాడు శివ.

“ఇదంతా ఎలా జరిగింది? ఆ 99 ఏళ్ల జ్ఞానమూర్తి గారి మాటల ప్రభావమా?” అన్నాడు హిమకర్.

“అవును. ఆయన ఆ రోజు చెప్పిన విషయాల గురించి చాలా రోజులు ఆలోచిస్తూ ఉండిపోయారు. ఆయన తన బ్యాచ్‌మేట్స్ ఐదుగురు చనిపోవడం గురించి వారు పుట్టిన తేదీ, తన జన్మదినం రోజుతో సరిపోవడంతో చాలా మధన పడేవారు. ఈలోగా ఒక విషయం తెలిసింది” అన్నాడు.

“ఏంటి?” అన్నాడు ఆసక్తిగా.

“ఆ చనిపోయిన మిత్రుల పూర్తి పేర్లు మా నాన్నగారికి తెలిసాయి. రాజన్ పూర్తి పేరు సౌందర్య రాజన్. రాఘవరావు పూర్తి పేరు విజయ రాఘవరావు. రమణ ప్రసాద్ పూర్తి పేరు లీలా వెంకట రమణ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్ పూర్తి పేరు శ్రీకర రాజేంద్ర ప్రసాద్. అలాగే రవిచంద్ర పూర్తి పేరు నెపోలియన్ రవిచంద్ర. ఇవన్నీ ఒకే అక్షరంతో ఉండే పేర్లు కాదు. మిత్రులు షార్ట్‌కట్ పేరుతో పిలుచుకోవడంతో అనవసరమైన భయానికి లోనయ్యారు” అన్నాడు శివ.

“ఓహ్… మై గాడ్… టీకప్పులో తుఫాను. మరి అందరూ ఒకే సంవత్సరంలో పుట్టారని, తాను కూడా అదే సంవత్సరమని భయపడ్డారు కదా!?” అన్నాడు.

“దానిమీద కూడా క్లారిటీ వచ్చింది. ఆ చనిపోయినవారి పుట్టిన సంవత్సరాలు వేరే వేరే. స్కూల్లో చేర్చడం కోసం వారి తల్లిదండ్రులు మార్చినట్టుగా తెలిసింది” అన్నాడు శివ.

ఆ మాటలకు పక పక నవ్విన హిమకర్, “చూశావా… అంతా అనవసరంగా చిన్న చిన్న విషయాలకు మీ నాన్నగారి లాంటి మేధావులు, వారి సహచరులు కూడా ఎంత అలజడి సృష్టించు కున్నారో!” అన్నాడు హిమకర్.

“అంతా మన మంచికే సార్…” అన్నాడు శివ.

“అంటే…!” అర్థంకాక అడిగాడు హిమకర్.

“మా నాన్నకు పూర్తిగా జ్ఞానోదయం అయిన తర్వాత ఒకరోజు నన్ను పిలిచి చెప్పాడు. నేను చాలా సిల్లీగా ఆలోచించాను. ఆ పెద్దాయన కాస్త కళ్లు తెరిపిం చాడు. దాంతో ఒక విషయం అర్థమైంది” అంటూ నా చేతులు పట్టుకొని “నేను చనిపోయి నప్పుడు అందరూ ఏడుస్తారు కదా!” అన్నాడు నాన్న నవ్వుతూ. “ఏంటి అలా అంటావు?” అన్నాను నేను భయంగా.

“కంగారుపడకు. నేను పుట్టినప్పుడు అందరూ సంతోషించి ఉంటారు. నేను మాత్రం గుక్కపట్టి ఏడ్చి ఉంటాను. అది పుట్టిన వారందరికీ సహజం. అయితే చనిపోయినప్పుడు అందరూ నా కోసం ఏడ్చినా నేను మాత్రం నవ్వుతూ పోవాలి. అలా పోవాలంటే నా జీవితం సఫలం కావాలి. ఇంతకాలం నేను నా స్వార్థం కోసం చూసుకున్నాను. కోట్లు ఖర్చుపెట్టి మృత్యువును దూరం చేయాలనుకొనే పథకం మా మిత్రులతో పాటు రూపొందించాను. అది నాలాంటి వారికి మాత్రమే సాధ్యం. మరి కనీస వైద్య సదుపాయం దొరకని అభాగ్యుల పరిస్థితి ఏమిటి? అదే నా ఇప్పటి ఆలోచన. నాన్న చెప్పింది ఇదే!” చెప్పడం పూర్తి చేసి శివ ఫోన్ పెట్టేశాడు.

‘అనాయాసేన మరణం – వినాదైన్యేన జీవనం’ అంటే కష్టాలు లేని సుఖమైన జీవితం. నొప్పి లేని చావు. ఇదే కదా మనిషికి కావలసింది. ఆలోచిస్తూ ఉండి పోయాడు హిమకర్.

వచ్చేవారం కథ

‘అడవితల్లి ఒడి’ – ఎస్.లలిత

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
యెండల లక్ష్మీనారాయణ
బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ బి.జె.పి. అభ్యర్థి

ప్రచార యావే తప్పు

వైసీపీ 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు' అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ ఖర్చులతో నిర్వహిస్తూ, యంత్రాంగాన్ని ప్రచారంలో వాడుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. పాలనలో విఫలమైన వైకాపా ప్రభుత్వం, ప్రజా వ్యతిరేకత వెల్లువెత్తుతుండడం, మరోవంక ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలను మచ్చిక చేసుకునే దిశగా ప్రచారం ప్రారంభించింది. 'గడప గడపకూ మన ప్రభుత్వం', 'బస్సుయాత్ర' కార్యక్రమాలు నిర్వహించిన వైసీపీ ఇప్పుడు 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే!' కార్యక్రమాన్ని చేపట్టింది.అందుకు వాలంటీర్లను, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని యథేచ్ఛగా ఉపయోగించుకుంటోంది.

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ముందు పార్టీ పరంగా చేపట్టినా ప్రజల నుంచి నిలదీతలు ఎదురుకావడంతో నాయకులు జనంలోకి వెళ్ల లేక ముఖం చాటేశారు. దీంతో దానిని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశారు. ఇటీవల చేపట్టిన బస్సుయాత్ర కూడా విఫలయమైంది. జనాన్ని ఎంతగా తీసుకు వస్తున్నా వారు కూర్చోవడం లేదు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు ...' కార్యక్రమం కూడా రాజకీయ నినాదంగా మొదలై, ప్రభుత్వ కార్యక్రమంగా రూపాంతరం చెందింది. దీని కోసం రూ. 500 కోట్లు ఖర్చుచేసే యోచనలో ఉన్నట్లు రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికల జాబితా తయారీలోను వాలంటీర్లను వాడుకుంటున్న వైసీపీ ప్రభుత్వం, ఈ తాజా కార్యక్రమంలో యంత్రాంగం పాల్గొనేలా చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శలొస్తున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించి ముద్రించిన బ్రోచర్లకు రూ.40 కోట్లు పంచాయతీ రాజ్ శాఖ నిధుల నుంచి చెల్లించారు.

మరోవంక, ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే ' అనే కార్యక్రమం చేస్తుండగా, ప్రజలు మాత్రం 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు వద్దో వివరిస్తూ బహిరంగ ప్రచారం చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వాలకు సాధికారత లేకుండా చేసిన సర్కారుపై సర్పంచులతో పాటు గ్రామీణులు కూడా మండిపడుతున్నారు. 'ఎందుకు మరలా జగన్... మా నెత్తినెక్కింది చాలు' అంటున్నారు. ప్రస్తుతం ఈ అంశం చర్చనీయాంశయమైంది.

పంచాయతీల నిర్వీర్యం

వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసింది. వాటి అభివృద్ధికి నిధులు కేటాయింపును అటుంచి ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులనూ దారి మళ్లించింది. నాలుగున్నరేళ్లుగా ఇదే తంతు కొనసాగుతోంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ భవనాలకు పార్టీ పతాక రంగులు వేయించారు. దానికీ పంచాయతీ రాజ్ శాఖనే వాడుకున్నారు. పంచాయతీరాజ్ భవనాలకు నీలం, ఆకుపచ్చ రంగులు వేయాలని, వాటిని ఎలా వేయాలో వివరించే నమూనా (మోడల్) రూపొందించి మెమో ఇచ్చారు. దీనిని హైకోర్టు తప్పుపట్టగా, సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అత్యున్నత ధర్మాసనం కూడా హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. దీనితో తమ చర్యలను సమర్థించుకునేందుకు కొత్త కొత్త వ్యూహాలతో ప్రయత్నాలు చేసింది.

ప్రభుత్వ భవనాలకు ఏ రంగులు వేయాలన్న దానిపై జాతీయ బిల్డింగ్ కోడ్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని, అందుకు ఉన్నత స్థాయి కమిటీ వేయాలని హైకోర్టు ఆదేశించింది. ఆ మేరకు సర్కార్ ఓ కమిటీని వేసి గతంలో ఉన్న రంగులతోపాటు అదనంగా టెర్రా కోటా మాత్రమే చేర్చి వైసీపీ రంగులను తొలగించకుండా నిర్ణయం తీసుకొని ఒక కొత్త జీవోను తీసుకొచ్చింది. అయితే ఆ జీవోను కూడా రద్దు చేస్తూ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ రంగులు మార్చుకుంటే కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అయినా రంగుల పిచ్చి ముదిరిన సర్కారు ఓ పట్టాన కోర్టు ఆదేశాలను అమలు చేయలేదు. ఇప్పుడు అదే పంజాయతీరాజ్ శాఖ నుంచే.. 'ఏపీకి జగనే...' ప్రచార బుక్‌లెట్ల కోసం రూ.40 కోట్ల నిధులు మళ్లించారు. ఇప్పుడు గ్రామ సచివాలయాల ముందు వైసీపీ పతాకాలను ఆవిష్కరిస్తుండగా, ఉద్యోగులు, అధికారులు... అధికార పార్టీ సేవలో తలమునకలయ్యారు.

పంచాయతీలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పెద్ద చర్చ జరుగుతోంది. పంచాయతీ పాలనకు సమాంతరంగా వాలంటరీ, సచివాలయ వ్యవస్థలు ఏర్పాటు చేసి స్థానిక సంస్థలకు ప్రాధాన్యం లేకుండా చేసింది. ప్రజలు నేరుగా ఎన్నుకున్న సర్పంచికి కనీస గౌరవం లేకుండా పోయింది. ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించడంతో అభివృద్ధి మాట అటుంచి కనీస సమస్యల పరిష్కారం కూడా కావడం లేదు. కొందరు సర్పంచులు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేసినా బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. నిధుల కోసం వారు పోరాడుతున్నారు. రాష్ట్రపతిని కలసి వైసీపీ సర్కారు తీరుపై ఫిర్యాదు కూడా చేశారు.

రాజ్యాంగానికి తూట్లు

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విపక్షాలు, బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్య, రాజకీయ విలువలను, ఎన్నికల ప్రక్రియను ఈ ప్రభుత్వం ఏ మాత్రం గౌరవించడం లేదంటున్నారు. పవిత్రమైన ఓటు హక్కును చులకన చేసి ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. ఓటర్లకు భారీగా డబ్బులిచ్చి ఎన్నికలు గెలవటమే ప్రజాస్వామ్య మూలసిద్ధాంత మన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన

వైసీపీ రంగులతో
గ్రామ సచివాలయం

టీఎన్ భూషణ్

ప్రజాహితం ఏదీ?

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థులు నామినేషన్లు కూడా వేయకుండా దౌర్జన్యాలు చేసి అధికారాన్ని పొందే కుట్రలు చేశారు. అవినీతిని ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలు నిత్యకృత్యమై పోయాయి. వైసీపీ ప్రభుత్వం పాలనా యంత్రాంగాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ వ్యవస్థలన్నింటినీ విధ్వంసం చేసింది. పోలీసు యంత్రాంగం అధికార పార్టీ సేవలో తరిస్తోంది. వైసీపీ రాజ్యహింస, విధ్వంసాన్ని పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా పోలీసు యంత్రాంగం నుంచి సరైన స్పందన లేదని విమర్శ లొస్తున్నాయి. మహిళలపై వైసీపీ నేతలు దాడులకు దిగిన ఘటనలు కోకొల్లలు.

ఈ ప్రభుత్వం పేదలను కూడా దోపిడీ సాధకాలుగా మార్చుకుంది. మద్యం వ్యాపారాన్ని చేజిక్కించుకుని నాసిరకం మద్యం తయారుచేసి ప్రభుత్వమే రెండు రెట్ల అధిక ధరలకు అమ్మడాన్ని పేదలు, ముఖ్యంగా మహిళలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారు. ఇసుక, మట్టి, గ్రావెల్, సిలికా వంటి సహజ వనరుల సంపదను దోచేస్తున్నారనే ఆరోపణలపై నిరంతరం చర్చ జరుగుతూనే ఉంది. ప్రభుత్వమే మత వివక్షకు పాల్పడుతున్నట్లు హిందూమత సంస్థలు ఆరోపిస్తున్నాయి. హిందూ దేవాలయాలు, వాటి ఆస్తులు, ఆదాయాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు, దోపిడీలు జరుగు తున్నాయి. పవిత్ర తిరుమల కొండపై అన్యమత ప్రచారం జరగడంపట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల లబ్ధికోసం మత మార్పిడులను ప్రభుత్వమే ప్రోత్సహి స్తోందని, భావ ప్రకటనా స్వేచ్ఛను హరించిందని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. 'తనవారికో న్యాయం, ఎదుటివారికో న్యాయం' అనేలా పరిస్థితి తయారైంది. ఎదుటివారిని వేధించటానికి వ్యవస్థలను ఉపయోగించటం, అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు నిత్య కృత్యమయ్యాయి. ప్రతిపక్ష నాయకుల సభలు, సమావేశాలు, యాత్రలను అడ్డుకో వడానికి జీవో నెంబరు 1 జారీ చేయడం ప్రభుత్వ దుర్మార్గానికి పరాకాష్టగా చెబుతున్నారు. ప్రభుత్వ అవినీతి, అరాచకాలు, అక్రమాలు, దోపిడీని ఎత్తిచూపుతున్నందున విపక్షాల నాయకులు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో దళిత, గిరిజన, అల్ప సంఖ్యాక, వెనుకబడిన తరగతుల వారు కూడా కక్షపూరిత దాడులకు బలయ్యారు. సామాజిక స్వేచ్ఛ అనేది కరవైంది. దళిత వైద్యుడు సుధాకర్‌ను నడిరోడ్డుపై పెడరెక్కలు విరిచి కొట్టిన ఘటన నుంచి

ఆసుపత్రికి వైసీపీ రంగులు

తాజాగా కృష్ణా జిల్లాలో ఓ దళిత యువకుడిపై దాడిచేసి ఒంటిపై మూత్రం పోయడం వరకు.. దళితులపై జరిగిన దారుణాలు ఎన్నెన్నో! హత్యలు చేసి 'డోర్ డెలివరీ'లు చేసే వారికి ప్రభుత్వంలో పదవులు కట్టబెట్టడం సామాజిక న్యాయమా? అని దళితులు ప్రశ్నిస్తున్నారు. మైనార్టీల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన రూ.5,400 కోట్లను ప్రభుత్వం దారి మళ్లించిందని మైనార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో అమలు చేసిన 11 పథకాలను రద్దు చేశారని, ముస్లింల కుటుంబాలకు జరిగిన అన్యాయాలపై ప్రభుత్వం ఏనాడూ స్పందించ లేదంటున్నారు. ముఖ్యమంత్రి తన సామాజికవర్గం వారికే కీలక పదవులు కట్టబెట్టారని విమర్శలొస్తున్నాయి.

రాజకీయకేంద్రంగా సచివాలయాలు

గ్రామ, వార్డు సచివాలయాలను వైసీపీ సర్కార్ రాజకీయ వేదికగా మార్చేసింది. ప్రభుత్వ సొమ్ము నుంచి జీతాలు తీసుకుంటున్న సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లను రాజకీయ ప్రచారానికి వాడుకుంటోంది. 'పల్లెకు పోదాం...', 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి...' పేర్లతో సచివాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చేస్తున్నారు. ఒక్కో రోజు ఒక్కో సచివాలయ పరిధిలోని కుటుంబాల నుంచి జనాలను సమీకరించి వైసీపీ స్థానిక నేతలు, ఎమ్మెల్యేలతో ఉపన్యాసాలు ఇప్పించాలంటూ గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందంటున్నారు. ఇప్పటికే సచివాలయాలను సీఎం జగన్ బొమ్మలతో, ఆ పార్టీ రంగులతో నింపి పార్టీ కార్యాలయాల్లా మార్చేశారు. ఇప్పుడు వైసీపీ సభలకు జనాలు మొహం చాటేస్తుండటంతో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో ప్రచారాలు నిర్వహిస్తున్నారని విమర్శలొస్తున్నాయి.

ఉద్యోగులు వైసీపీ పాలన పట్ల సుముఖంగా లేరు. అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్‌ను రద్దుచేస్తామన్న మాటను అటకెక్కించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు సరిగ్గా డీఏ బకాయిలు ఇవ్వట్లేదంటూ అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ నానా పోరాటాలు చేశారు. అధికారంలోకి వచ్చాక డీఏలు, బకాయిల సంగతి అటుంచి జీతాల కోసమే ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటాలను అణగదొక్కే ప్రయత్నం చేసిన ప్రభుత్వానికి ఉద్యమ నాయకులపై కేసులు పెట్టి వేధించడం పరిపాటయింది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

> గ్రామ, వార్డు సచివాలయాలను వైసీపీ సర్కార్ రాజకీయ వేదికగా మార్చేసింది. ప్రభుత్వ సొమ్ము నుంచి జీతాలు తీసుకుంటున్న సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లను రాజకీయ ప్రచారానికి వాడుకుంటోంది. 'పల్లెకు పోదాం...', 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి...' పేర్లతో సచివాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చేస్తున్నారు. ఇప్పటికే సచివాలయాలను సీఎం జగన్ బొమ్మలతో, ఆ పార్టీ రంగులతో నింపి పార్టీ కార్యాలయాల్లాగా మార్చేశారు.

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
కె. మహేందర్
చాంద్రాయణ గుట్ట నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
జె.ఎల్. రాహుల్ చంద్ర
నాంపల్లి నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
మారుతి కిరణ్ బూనేటి
పరిగి నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి

బాల జాగృతి

తెలుసుకుందాం

చెన్నకేశవ దేవాలయం - హుల్లేకెరె

శ్రీ మహా విష్ణువునకు అంకితమిచ్చిన చెన్నకేశవ స్వామి కొలువై ఉన్న ఆలయమిది. కర్ణాటకలోని అరసికెరె తాలూకాలోని హుల్లేకెరె గ్రామంలో ఈ ఆలయం కొలువుదీరింది. 1163వ సంవత్సరంలో హోయసల సామ్రాజ్యం రాజు నరసింహ –I దీనిని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. ఆలయంలోని శిల్పకళ ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ ఆలయం కర్ణాటక రాష్ట్ర ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా చేత గుర్తింపు కూడా పొందింది.

కథ

ఒంటె అసూయ!

కోతి అంటేనే వింత పనులకు, తమాషా పనులకు, గమ్మత్తయిన హావభావాలకు పెట్టింది పేరు.

ఒక అడవిలో ఉండే ఓ కోతి తన వింత వింత హావభావాలతో అన్ని జంతువులనూ ఆకట్టుకునేది.

ఒకరోజు ఆడవిలోని జంతువులన్నీ కలిసి విందు చేసుకోవాలనుకున్నాయి.

విందు జరుగుతుండగా జంతువులన్నీ ఆ కోతిని నృత్యం చేయమని కోరాయి.

అది వారి కోరికను ఆనందంగా మన్నించి నృత్యం చేయడం ప్రారంభించింది.

దాని వింత హావభావాలు, తమాషా చేష్టలు అన్ని జంతువులనూ ఆకర్షించాయి.

సింహం, పులి, ఏనుగు, కుందేలు.. ఇలా అన్ని జంతువులు కోతి నృత్యాన్ని మెచ్చుకున్నాయి.

కానీ ఒక ఒంటె మాత్రం దానిని ఏవగించుకుంటూ "ఇదేమంత పెద్ద విషయమా?" అన్నట్లు పెదవి విరిచింది.

ఇంకో అడుగు ముందుకేసి కోతిని

పద్యం

విద్యలేనివాడు విద్వాంసుచేరువ
నుండగానే పండితుండుగాడు
కొలని హంసలకదా గొక్కెర లున్నట్లు
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : విద్యలేనివాడు విద్వాంసుల దగ్గర ఉన్నంత మాత్రాన వాడు ఎప్పటికీ విద్వాంసుడు కాలేడు. సరోవరంలోని రాజహంసల సమూహంలో కొంగ ఉన్నంత మాత్రాన అది రాజహంస అవదు కదా అని అర్థం.

శ్లోకం

'వస్త్ర ముఖ్యమలంకారం...'

'వస్త్ర ముఖ్యమలంకారం
ఘృత ముఖ్యంతు భోజనమ్
గుణముఖ్యంతు నారీణం
విద్యాముఖ్యస్తు పండితః'

భావం : వస్త్రమే మనిషికి అందాన్నిస్తుంది. ఆహారం రుచికి నెయ్యి ముఖ్యం. మహిళలకు శీలమే గౌరవాన్నిస్తుంది. విద్యే (ఆధ్యాత్మిక) పండితుడికి వన్నె తెస్తుంది.

జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

ఆధారం	దరి
ఆహారం	ఆదరువు
గృహం	జతనం
తీరం	ఓగిరం
మూలిక	గీము
యత్నం	మొక్క

జవాబులు : ఆధారం-ఆదరువు,
ఆహారం-ఓగిరం, గృహం-గీము, తీరం-దరి,
మూలిక-మొక్క, యత్నం-జతనం.

భారత స్వాతంత్ర్య సమరయోధులు

వీర్ నారాయణ్ సింగ్ (1795-1857)

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. ఛత్తీస్‌ఘడ్‌లో జన్మించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య సమరానికి ఆ రాష్ట్రానికి నాయకత్వం వహించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేశారు. వారిపై పోరాటానికి సోనాఖాన్ సైన్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈయనను "ఛత్తీస్‌ఘడ్ మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు" అని కూడా పిలుస్తారు. బ్రిటిష్ ప్రభుత్వం 1857 డిసెంబరు 10న రాయ్‌పూర్‌లోని జైస్తంభ్ చౌక్‌లో ఈయనను ఉరితీసింది.

జనరల్ నాలెడ్జ్

1. లిబియా దేశ రాజధాని ఏది?
2. స్త్రీకి ఓటు హక్కు కల్పించిన మొదటి దేశం ఏది?
3. గంగానదిని బంగ్లాదేశ్‌లో ఏమని పిలుస్తారు?

సమాధానాలు : 1. ట్రిపోలి, 2. న్యూజిలాండ్, 3. పద్మానది.

మెదడుకు మేత

గిన్నె.. గిన్నెలో వెన్న.. వెన్నలో నల్లద్రాక్ష

జవాబు : కన్ను

మంచిమాట

అపజయాలు తప్పటడుగులు అని ఎప్పుడూ అనుకోవద్దు.. అవి తప్పులు కాదు, భవిష్యత్తులో మనమేం చేయొద్దో తెలిపే పాఠాలు

– ఏపీజే అబ్దుల్‌కలాం

తిట్టడం మొదలుపెట్టింది.

దాని మాటలకు నొచ్చుకున్న మిగతా జంతువులు 'కోతి చేసింది బాగాలేదనుకుందాం, మరి నీవు నీ విద్యను ప్రదర్శిస్తావా?" అని అడిగాయి.

జంతువుల మాటలకు "సరే" అన్న ఒంటె నృత్యం చేయడానికి సిద్ధమయింది. కాళ్లు కూడా సరిగా కదల్చలేని ఒంటె నృత్యం చేస్తుంటే మిగతా జంతువులకు ఎంతో ఎబ్బెట్టుగా, అసహ్యంగా అనిపించింది.

దాని అసూయ, ద్వేషాలు కలగలిసిన ప్రవర్తనను చూసిన జంతువులన్నీ ఆ ఒంటెను అడవిలో నుండి బయటకు తరిమికొట్టాయి. ★

దారి కనుక్కోండి



చుక్కలు కలపండి



కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
వై. నరేష్
బహదూర్‌పుర నియోజకవర్గ
బి.జె.పి అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
చల్లమల్ల క్రిష్ణారెడ్డి
మునుగోడు నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
ఎరబెల్లి ప్రదీప్ రావు
వరంగల్ ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గ బి.జె.పి. అభ్యర్థి

అరుదైన చిత్రం

అరుణ



ఇటీవలే దేశవ్యాప్తంగా మనం ఆజాదీ కా అమృతోత్సవ్ చేసుకున్నాం. ఆ సందర్భంగా కొన్ని రాష్ట్రాలలోని చిత్రసీమల్లోనూ ఉత్సవాలు జరిగాయి. దేశభక్తి ప్రేరిత చిత్రాలను ప్రదర్శించారు. అయితే... ఆజాదీ కా అమృతోత్సవ్ ప్రేరణతో ఏదైనా సినిమా తెరకెక్కిందా? అంటే దానికి సమాధానంగా 'ఖుదీరాం బోస్' చిత్రాన్ని చెప్పుకోవచ్చు. చిరుప్రాయంలోనే దేశ స్వాతంత్రోద్యమంలో ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ఖుదీరాం బోస్ జీవితాన్ని తెలుగు వారైన విజయ్ జాగర్లమూడి తెరకెక్కించారు. కోట్లు ఖర్చుపెట్టే ఏ నిర్మాత అయినా తమ కుమారులను కమర్షియల్ సినిమాలతో పరిచయం చేయాలనుకోవడం సహజం. తద్వారా తనకు డబ్బు, తన కుమారుడికి సినిమా రంగంలో చోటు దక్కాలని ఆశపడతారు. కానీ అందుకు భిన్నంగా తన కొడుకు రాకేశ్‌ను 'ఖుదీరాం బోస్' బయోపిక్‌తో దేశ ప్రజల ముందుకు తీసుకొచ్చారు విజయ్ జాగర్లమూడి. ఈ సినిమాకు ప్రముఖ కొరియోగ్రాఫర్ విద్యాసాగర్ రాజు దర్శకత్వం వహించారు.

భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలు అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారు. బ్రిటీష్‌వారి అకృత్యాలను చూసి తట్టుకోలేక పిన్న వయసులోనే ఓ చేతిలో బాంబును, మరో చేతిలో తుపాకీని ధరించిన యువకులూ ఉన్నారు. బెంగాల్ విభజనతో వీరంతా ఆగ్రహావేశాలకు లోనయ్యారు. బ్రిటీషర్లకు వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తులను, వార్తలు ప్రచురించిన పత్రికలను అధికారులు అణచి వేయడానికి ప్రయత్నించడంతో ఇందులో కొందరు ప్రాణాలను పణంగా పెట్టి అయినా తిరగబడాలనే నిర్ణయానికి వచ్చారు. వారిలో ఖుదీరాం బోస్ కూడా ఒకరు. తన స్నేహితుడు ప్రఫుల్ల ఛాకీతో కలిసి బ్రిటీష్ న్యాయమూర్తి కింగ్ ఫోర్డ్ ను అంతమొందించడానికి ప్రయత్నించాడు ఖుదీరాం బోస్. అయితే వీరు వేసిన బాంబు కింగ్ ఫోర్డ్ భార్య, కూతురుని బలితీసుకుంది. ఆ తర్వాత బ్రిటీష్ అధికారులకు పట్టుబడిన ప్రఫుల్ల తనకు తానే కాల్చుకుని ఆత్మార్పణ చేసుకోగా, 18 సంవత్సరాల ఖుదీరాం బోస్ ఉరితాడును ముద్దాడి, భరతమాత పాదాల చెంత తనువు చాలించాడు.

'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' అని నినదించిన బాలగంగాధర్ తిలక్‌కు సైతం ఖుదీరాం బోస్ ప్రాణత్యాగం ప్రేరణ కలిగించింది అనే భావన కలిగేట్టుగా సినిమాను ప్రారంభించిన దర్శకుడు విద్యాసాగర్ రాజు... కింగ్ ఫోర్డ్‌ను అంత మొందించడానికి ఖుదీరాం బోస్ బయలుదేరడంతో కథను మొదలు పెట్టాడు. ఆ తర్వాత అతని బాల్యం, యుక్తవయసులో తీవ్రవాద సంస్థలతో కలిగిన పరిచయం, సోదరి నివేదిత నుండి పొందిన ప్రేరణ వంటి సన్నివేశాలను ఆసక్తికరంగా తెరపై చూపించారు. కింగ్ ఫోర్డ్‌పై ఖుదీరాం బోస్ దాడి చేయడానికి కారణంగా చూపించిన సన్నివేశాలూ అతని చర్యను బలపరిచేవిగా ఉన్నాయి. ఖుదీరాం బోస్‌లో దేశభక్తిని జ్వలింప చేసిన వారిలో అరవింద్ ఘోష్ తమ్ముడు బరింద్ర ఘోష్ కూడా ఉన్నారు. ఆ సమయంలో ఆయన జుగంతర్ వార పత్రికను నిర్వహిస్తుండేవారు.

కింగ్ ఫోర్డ్‌పై దాడి అనంతరం వీరిపై కూడా అధికారులు కేసులు పెట్టారు. అయితే అంత లోతుల్లోకి దర్శకుడు పోలేదు. కానీ ఖుదీరాం బోస్ కేసుకు సంబంధించి కోర్టులో జరిగిన విచారణను మాత్రం విపులంగానే చూపించారు. ముఖ్యంగా నరేంద్రకుమార్ బసు ఈ కేసుకు వాదించడానికి అంగీకరించడం, దేశవ్యాప్తంగా అందరి దృష్టి ఈ సంఘటనపై పడేలా చేయడానికి ఎలా ఉపయోగపడిందో బాగా చూపించారు. అనుశీలన సమితి కార్యకలాపాలను ఛాయా మాత్రంగా తెలియచేశారు. ఖుదీరాం బోస్ కథ ఇంత ఆసక్తికరంగా తెరకెక్కడానికి ప్రధాన కారణం నటీనటులు, సాంకేతిక నిపుణులు.

మొదటి చిత్రంతోనే ఖుదీరాం బోస్ పాత్రలోకి నటుడు రాకేశ్ పరకాయ ప్రవేశం చేశాడు. చక్కటి భావోద్వేగాలను ప్రదర్శించాడు. బాల గంగాధర్ తిలక్‌గా నాజర్ కనిపించింది తెరమీద కొద్దిసేపే అయినా ఆ పాత్రలో ఆయన నప్పారు. అలానే జర్నలిస్ట్ బరీంద్ర కుమార్ ఘోష్‌గా అతుల్ కులకర్ణి, న్యాయవాది నరేంద్ర కుమార్ బసుగా వివేక్ ఓబెరాయ్, సోదరి నివేదితగా మరియా లుజ్ ట్రెమ్‌సల్ నటించారు. తెలుగువారైన కాశీ విశ్వనాథ్, రవిబాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

మణిశర్మ సంగీతం సన్నివేశాలను నిలబెట్టగా, నేపథ్య గీతాలు రోమాంచితం చేశాయి. రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ బాగుంది. సీనియర్ ఎడిటర్ మార్తాండ్ కె వెంకటేశ్, పద్మశ్రీ పురస్కార గ్రహీత, కళాదర్శకుడు తోట తరణి ఈ చిత్రానికి పనిచేయడం వన్నెతెచ్చింది. నటుడిగా చక్కని గుర్తింపు తెచ్చుకుంటున్న బాలాదిత్య ఈ చిత్రానికి సంభాషణలు సమకూర్చడం విశేషం.

చిత్ర నిర్మాత విజయ్ జాగర్లమూడికి రామానాయుడు స్టూడియోస్‌తో ఉన్న అనుబంధం కారణంగానే ఈ చిత్రానికి వీరి సేవలను వినియోగించుకున్నారు. బాధాకరం ఏమంటే... సీనియర్ నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతో రూపుదిద్దుకున్న 'ఖుదీరాం బోస్' చిత్రాన్ని పంపిణీ చేయడానికి ఎవరూ చొరవ చూపలేదు. ఏడు భాషలలో ఈ సినిమాను థియేటర్లలో ప్రదర్శించడానికి నిర్మాత విజయ్ జాగర్లమూడి సన్నాహాలు చేసినా అది కార్యరూపం దాల్చలేదు. దాంతో ఇప్పుడు 'ప్లే మీ ఓటీటీ'లో దీనిని స్ట్రీమింగ్ చేశారు. కేవలం వంద రూపాయలు చెల్లించి ఈ సినిమాను ఇంటిల్లిపాదీ చూడొచ్చు. డిసెంబర్ 3వ తేదీ ఖుదీరాం బోస్ జయంతి. ఆ రోజున ఈ సినిమా చూసి ఆ స్వాతంత్ర్య సమరయోధుడి త్యాగనిరతికి నివాళులు అర్పిస్తే ఈ చిత్ర బృందాన్ని ప్రోత్స హించినట్టు అవుతుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

భారత వరుస విజయాలతో ఆరువారాల పాటు సాగిన ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా విజేతగా నిలిచినా.. రన్నరప్ స్థానంతో సరిపెట్టుకొన్న రోహిత్ శర్మ నాయ కత్వంలోని భారతజట్టు మాత్రం కోట్లాది మంది అభిమానుల హృదయ విజేతగా అవతరించింది...

మహ్మద్ షమీకి ప్రధాని మోదీ ఆత్మీయతా ఓదార్పు

అభిమాన హృదయ విజేత భారత్!

భారతగడ్డపై నాలుగోసారి జరిగిన ఐసీసీ వన్డే ప్రపంచకప్... ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ జట్టు భారత్‌కు మిశ్రమ అనుభూతులను మిగిల్చింది. లీగ్ దశ నుంచి సెమీఫైనల్స్ వరకూ వరుసగా పది విజయాలు సాధించిన భారత్ చివరకు రన్నరప్ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వస్తే...ఫైనల్ గెలుపు సహా 9 విజయాలు మాత్రమే నమోదు చేసిన ఆస్ట్రేలియా మరోసారి విశ్వవిజేతగా నిలిచింది.

మోదీ స్టేడియంలో.. మోదీ సమక్షంలో...

అంతర్జాతీయ క్రికెట్లోని పది అత్యుత్తమ జట్ల నడుమ రౌండ్ రాబిన్ లీగ్ దశ నుంచి టైటిల్ పోరు వరకూ 48 మ్యాచ్‌లుగా సాగిన 2023- ఐసీసీ వన్డే ప్రపంచకప్ లో సెమీఫైనల్స్ వరకూ.. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారతజట్టే సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది.

నాలుగుసార్లు 350కి పైగా స్కోర్లు సాధించ డంతో పాటు.. ఐదుసార్లు ప్రత్యర్థి జట్లను అతితక్కువ స్కోర్లకే ఆలౌట్ చేయగలిగింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో విశ్వరూపం ప్రదర్శించడం ద్వారా నాలుగోసారి ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరిన భారత్‌కు టైటిల్ పోరులో అదృష్టం ఏ మాత్రం కలసి రాలేదు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా.. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో జరిగిన ఈ తుది సమరంలో భారత్ 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

అహ్మదాబాద్ చరిత్రలోనే తొలిసారిగా జరిగిన ఈ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ తిలకించడానికి లక్షా 30 వేలమంది అభిమానులు స్టేడియానికి తరలి వచ్చారు. భారత్ గెలుపు ఖాయమనే అందరూ అనుకొన్నారు. అయితే విధి రాత మరోలా ఉంది. ఆస్ట్రేలియాను ఆరోసారి ప్రపంచకప్ వరించింది. పది మ్యాచ్‌ల్లో గొప్పగా ఆడి, తొమ్మిది ప్రత్యర్థి జట్లను వరుసగా చిత్తుచేసి..ఆఖరి మెట్టుపై తడబడిన భారత్ చివరకు రన్నరప్‌గా నిలవాల్సి వచ్చింది. ఫైనల్లో ఎదురైన ఈ ఓటమి భారత జట్టు సభ్యులకు మాత్రమే కాదు..దేశవిదేశాలలోని కోట్లాది మంది అభిమానులకు సైతం గుండెకోతను మిగిల్చింది.

ఓటమి భారంతో డీలా పడిన రోహిత్‌సేనను ఓదార్చడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా భారత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లి తమ గొప్ప మనసును, వాత్సల్యాన్ని చాటుకొన్నారు. గొప్పగా ఆడారని, కోట్లాది మంది హృదయాలను గెలుచుకొన్నారంటూ కొనియాడారు. అత్యధికంగా 24 వికెట్లతో అత్యుత్తమంగా నిలిచిన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీని ప్రధాని మరీ ఆలింగనం చేసుకొని ఓ కన్నతండ్రిలా సముదాయించడం భారత క్రీడాచరిత్రలోనే ఓ అద్భుత ఘట్టంగా నిలిచిపోతుంది.

ముగ్గురూ ముగ్గురే...!

భారతజట్టు ప్రపంచ విజేతగా నిలువలేక పోయినా అత్యుత్తమ బౌలర్, అత్యుత్తమ బ్యాటర్, అత్యధిక సిక్సర్లు బాదిన ఓపెనర్ అవార్డులను కైవసం చేసుకొంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా భారత్ నిలిస్తే.. అత్యధిక పరుగులు, వికెట్లు, సిక్సర్లు సాధించిన ప్లేయర్లుగా విరాట్ కోహ్లీ, మహ్మద్ షమీ, రోహిత్ శర్మ నిలిచారు. విరాట్ కోహ్లీ మొత్తం 11 మ్యాచ్ ల్లో 765 పరుగులతో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా, ప్లేయర్ ఆఫ్ ది ప్రపంచకప్‌గా నిలిచాడు. విరాట్ మొత్తం 6 హాఫ్ సెంచరీలు, 3 సెంచరీలతో 90.31 స్ట్రయిక్ రేట్, 95.62 సగటు నమోదు చేశాడు. బౌలింగ్ విభాగంలో మహ్మద్ షమీ 24 వికెట్లతో నంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్లో షమీ 57 పరుగులిచ్చి 7 వికెట్లతో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. మూడుసార్లు 5 వికెట్లు పడగొట్టిన అరుదైన ఘనత షమీకి మాత్రమే దక్కుతుంది.

తొలి ఓవర్ తొలి బంతి నుంచే ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగుతూ సిక్సర్ల మోత మోగించిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ సైతం రెండు అరుదైన ఘనతలు సాధించాడు. పవర్ ప్లే (మొదటి 10) ఓవర్లలో అత్యధిక పరుగులు, అత్యధిక సిక్సర్లు సాధించిన మొనగాడిగా నిలిచాడు. రోహిత్ అత్యధికంగా 31 సిక్సర్లు బాదడం ద్వారా సరికొత్త ప్రపంచకప్ రికార్డు నెలకొల్పాడు. అంతేకాదు.. ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన కెప్టెన్‌గా కూడా రోహిత్ మరో రికార్డు తన పేరుతో లిఖించుకొన్నాడు.

2003 నుంచి 2023 వరకూ...

దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన 2003 ప్రపంచ కప్‌లో వరుసగా 8 విజయాలు సాధించిన భారత్ చివరకు టైటిల్ సమరంలో ఆస్ట్రేలియా చేతిలో 125 పరుగుల ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. తిరిగి 2023 ప్రపంచకప్ ఫైనల్లోనూ అదే ఆస్ట్రేలియా చేతిలోనూ పరాజయం చవిచూడటం విధి విలాసమే అనుకోక తప్పదు. గెలుపు-ఓటమి ఆటలో భాగం. గెలిస్తే పొంగిపోయి, ఓడితే కుంగిపోడం ధీరుల లక్షణం ఏ మాత్రం కాదు. దీనిని భారత ఆటగాళ్లు మాత్రమే కాదు.. అభిమానులు సైతం గుర్తుంచు కోవాలి. ప్రపంచకప్ ఫైనల్లో భారత్ విజేతగా నిలువలేక పోయినా.. తన ఆటతీరుతో కోట్లాదిమంది అభిమానుల హృదయ విజేతగా మాత్రం నిలిచింది. అందులో ఏ మాత్రం సందేహం లేదు. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

కమలం గుర్తుకు
ఓటేద్దాం!
బి.జె.పి ని గెలిపిద్దాం!
పోలింగ్ తేది:
నవంబర్ 2023 30
లేగ రామ్మోహన్ రెడ్డి
పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బి.జె.పి. అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి. అభ్యర్థిని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 2023 30
అందె బాబయ్య
షాద్ నగర్ నియోజకవర్గ బి.జె.పి. అభ్యర్థి

కమలం గుర్తుకు
ఓటేద్దాం!
బి.జె.పి ని గెలిపిద్దాం!
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
నర్సంపేట నియోజకవర్గ
బి.జె.పి అభ్యర్థి
డా.కంభంపాటి పుల్లారావు

వారఫలాలు 27 నవంబర్-03 డిసెంబర్ 2023

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆదాయం ఆశించినంత సమకూరుతుంది. విద్యార్థులకు నూతనోత్సాహం. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. నిరుద్యోగుల యత్నాలు మరింత సఫలమవుతాయి. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి. పారిశ్రామికవేత్తలకు ఊహించని అవకాశాలు. 2,3 తేదీల్లో కుటుంబంలో సమస్యలు. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. శివస్తుతి మంచిది.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

నిరుద్యోగుల కృషి కొంత మేర ఫలిస్తుంది. వాహనాలు, గృహం కొనుగోలులో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు అందుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు విశేష యోగవంతంగా ఉంటుంది. రచయితలు, క్రీడాకారుల యత్నాలు సఫలం. 27,28తేదీల్లో వ్యయప్రయాసలు. మానసిక ఆందోళన. అంగారక స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ముఖ్య కార్యక్రమాలను శ్రమ పడ్డా పూర్తి చేస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఉద్యోగయత్నాలు ముమ్మరం చేస్తారు. ఆదాయం అనుకున్న విధంగా సమకూరుతుంది. వ్యాపారస్తులకు లాభాలు దక్కి ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు ఒత్తిడులు తొలగుతాయి. 1,2 తేదీల్లో మానసిక ఆందోళన. అనుకోని సంఘటనలు. ఆదిత్య హృదయం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఎంతటి కార్యక్రమాన్నైనా విజయవంతంగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టర్లకు శుభవార్తలు.స్థిరాస్తి వివాదాలు కొంత పరిష్కరించుకుంటారు. ఆభరణాలు, వాహనాలు కొంటారు. ఉద్యోగస్తులకు ఉన్నత హోదాలు దక్కవచ్చు. రాజకీయవేత్తలు కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. రచయితలు, క్రీడాకారులకు ప్రయత్నాలు సఫలమవుతాయి. 29,30 తేదీల్లో సోదరుల నుంచి ఒత్తిడులు. అనారోగ్యం. ఆకస్మిక ప్రయాణాలు. విష్ణుధ్యానం చేయండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆశించిన ఆదాయం సమకూరుతుంది. అప్పులు కొంతమేర తీరుస్తారు. విద్యార్థులకు శుభవార్తలు. వ్యాపారులు లాభాలదిశగా సాగుతారు. ఉద్యోగస్తులకు పని ఒత్తిళ్లు, పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు తొలగుతాయి. రచయితలు, పరిశోధకులకు ఒక కీలక సమాచారం అందుతుంది. 27,28 తేదీల్లో శారీరక రుగ్మతలు. ఆప్తులతో అకారణంగా విభేదాలు. ప్రయాణాలలో మార్పులు. గణేశాష్టకం పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

నిరుద్యోగులకు శుభవార్త. అదనపు రాబడితో మరింత ఉత్సాహం. ఆస్తి వ్యవహారాలలో చిక్కులు అధిగమిస్తారు. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు. వ్యాపారస్తులకు లాభాలు. రాజకీయవేత్తలు, కళాకారులు మరిన్ని అవకాశాలు సాధిస్తారు. క్రీడా కారులు, పరిశోధకులకు ఆహ్వానాలు. తేదీల్లో మనశ్శాంతి లోపిస్తుంది. 29,30 తేదీల్లో అనుకోని ఖర్చులు. శారీరక రుగ్మతలు. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

అనుకున్న రాబడి. రుణబాధలు తొలగుతాయి. హఠాత్తుగా కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగస్తులకు పై అధికారుల ప్రశంసలు అందుతాయి. కళాకారులు, పారిశ్రామిక వర్గాలవారు సత్తా చాటుకుని ముందుకు సాగుతారు. రచయితలకు శుభవార్తలు. 30,1 తేదీలలో శారీరక రుగ్మతలు. ప్రయాణాలలో మార్పులు. బంధువులతో స్వల్ప వివాదాలు. ఆంజనేయ దండకం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కొత్త కార్యక్రమాలు చేపడతారు.విద్యార్థులకు ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి. ఆదాయం గతం కంటే సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలపై చర్చలు జరుపుతారు. వ్యాపారస్తులకు లాభాలు తథ్యం. ఉద్యోగస్తులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. కళాకారులకు ప్రయత్నాలు సఫలం. 1,2 తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. సూర్యాష్టకం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఏ వ్యవహారం చేపట్టినా విజయమే. భూములు, ఇళ్లు కొనుగోలు చేస్తారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాబడి అనూహ్యంగా పెరిగి ఉత్సాహంతో గడుపుతారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు విధుల్లో మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాజకీయవర్గాలకు కొత్త అవకాశాలు. 2.3 తేదీల్లో బాధ్యతలు పెరుగు తాయి. శారీరక రుగ్మతలు. శ్రీరామరక్షాస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఎటువంటి కార్యక్రమమైనా పట్టుదలతో పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వాహనసౌఖ్యం. ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం. వ్యాపారస్తులకు అనుకున్న పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగస్తులకు ఉపయుక్తమైన సమాచారం. కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 28,29 తేదీల్లో ధననష్టం. కుటుంబంలో చికాకులు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కొన్ని కార్యక్రమాలు అనుకున్న సమయానికే పూర్తిచేస్తారు. ఇళ్లు, వాహనాలు కొనుగోలు యత్నాలు సాఫీగా సాగుతాయి. నిరుద్యోగులకు శుభవార్తలు. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. రాజకీయ వేత్తలకు కొన్ని సమస్యలు తీరతాయి. క్రీడాకారులు, పరిశోధకులకు విశేష ఆదరణ లభించే సూచనలు. 30,1 తేదీల్లో విలువైన డాక్యుమెంట్లు జాగ్రత్త. శారీరక రుగ్మతలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ముఖ్య కార్యక్రమాలలో కొన్ని ఆటంకాలు. కుటుంబ బాధ్యతల నుంచి బయటపడతారు. కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రావలసిన సొమ్ము కొంత అందినా అవసరాలకు సరిపడదు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు చికాకులు పెరుగుతాయి. పరిశోధకులు, రచయితలకు కొద్దిపాటి సమస్యలు. 29,30 తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక ధనలాభం. హయగ్రీవస్తోత్రాలు పఠించండి. ★

పదరసం-441

1		2		3	✠	4	✠	5	✠
	✠		✠	6					
7				✠	✠		✠		✠
	✠		✠	8					9
	✠	10			✠		✠	✠	
✠	11		✠	✠	12		13		
✠		✠	14	✠		✠		✠	
15						✠		✠	✠
✠		✠		✠	✠	16		17	
18				✠	19		✠		✠

ఆధారాలు

అడ్డం

1. ఒప్పందం (5)
6. చూడటానికి ఎంతో బాగుంటే ఇలా అంటారు (6)
7. నామకరణం సవ్యంగా జరగలేదు (4)
8. రఘుపతి రాఘవరాజారాం-సీతారాం (6)
10. పైన ఈ దేవతలు తిరుగుతూ ఉంటారంటారు (3)
11. బత్తాయి, నారింజ మొదలైన వాటిలో ఉండేది (2)
12. జన్మకుండలి (5)
15. ప్రతినెల వచ్చే కృష్ణపక్ష చతుర్దశి (6)
16. సంస్కృత మహాకవి (4)
18. వేళాకోళం, వెక్కిరింత లాంటిది (4)
19. నదులలో నీళ్లు నిలవ ఉంటే తయారయ్యే జలనీలి (2)

నిలువు

1. .... వయ్యారిభామ అంటూ పిల్లలు ఆడుకుంటారు (5)
2. భాగవతాన్ని తెనిగించిన మహాకవి (6)
3. వరుసగా రెండుసార్లు వచ్చిన మొదటి పరుషం (2)
4. ఒక శృంగార నాయిక (6)
5. వంటవాని వేషంలో ఉన్న భీముడు సరిగా లేదు (4)
8. తిండిలేక తినకపోవటం (2)
9. పైకి బిగ్గరగా ఏడ్చుట (4)
11. జన సమ్మర్దం వలన ఒకరినొకరు తోసుకోవడం (5)
12. ఒక మసాలా దినుసు (3)
13. కేరళ నృత్యనాటక కళారీతి (4)
14. చెడ్డ పని, వాడుక భాషలో అంగవైకల్యం (4)
16. తాంబూలంలో వేసే ఒక దినుసు (2)
17. దండెత్తుట (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

పదరసం – 441

పేరు : ....

చిరునామా: ....

....

పిన్‌కోడ్ : .... మొబైల్ : ....

సమాధానాలను పైగడులలో పూరించి,కత్తిరించి కవర్‌పై పదరసం నెం.వేసి 2023 డిసెంబర్ 11 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 437 సమాధానాలు

1 సం	టో	2 రా	జా	3 భ	వి	ష్య	4 తి	✠	5 బా
జ్ఞా	✠	జ	✠	యం	✠	✠	6 ఇం	7 గు	వ
8 అ	స్త్ర	ధా	✠	9 క	న	10 మే	✠	గ్గ	✠
✠	✠	11 వి	12 ష్ట	రం	✠	రు	✠	రు	✠
13 బో	14 టీ	✠	కో	✠	15 అ	పు	రా	16 పు	17 రు
✠	18 కా	19 వే	రి	✠	ప	✠	దు	✠	నా
20 సం	✠	లా	✠	21 బా	ద	22 ర	బం	23 డీ	✠
త	✠	24 కో	కి	ల	✠	బా	✠	25 వి	26 మా
27 కే	28 ర	ళం	✠	29 వా	చా	ల	త్వం	✠	రే
✠	చ్చ	✠	30 మొ	క్కు	✠	సా	✠	31 జీ	డు

విజేతలు: కె.సత్యనారాయణ, డా. బి.ధన్వంతరి, వి.రాము, కె.అల్లీరాణి, ఆర్.సి.వనమాల, టి.స్వాతి, తల్లావజ్ఝల లలిత, కె.వి.ఎస్.ఎన్.గణేశ్, రుద్రాభట్ల సుగుణకుమారి, ఎస్.లక్ష్మీదేవి, బండి, అనిల్, జి.వెంకటేశ్‌బాబు, టి.రామలింగయ్య, టి. వెంకాయమ్మ, ఆర్.అంజనీదేవి, డి.స్వాతి, మచ్చగోవర్ధన్, పి.సీతామహాలక్ష్మి, కానుగంటి బాలరాజు, నేమాని బాలశైలజ, ఎస్.ఫణిమంజరి, కె.వి.రమణమంజరి, రామకూరు లక్ష్మి, మత్స్యరాజవిజయలక్ష్మి, నకిరెకంటి రాజీవ్, వనమాల రామలింగాచారి, సూర్యప్రభ, నేమాని బాలశైలజ, రాయవరపు శేషు, కె.నర్సయ్య, జి.వి.మురళీమోహన్, ఎ.ప్రదీప్‌కుమార్, మానస, యశోదాప్రీతి, ఎస్.పూర్ణకుమారి, బుుషపాక భాగ్యలక్ష్మి, పొన్నపల్లి సుజాత

ఈవారం విజేత : రాయపెద్ది అప్పాశేషశాస్త్రి, ఆదోని, ఆంధ్రప్రదేశ్

మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గ
సమగ్ర అభివృద్ధి కోసం
కమలం గుర్తుకు ఓటేద్దాం!
పోలింగ్ తేది
30 నవంబర్ 2023
ఏ.పి. మిథున్ రెడ్డి
మహబూబ్ నగర్ అసెంబ్లీ
నియోజక వర్గ బి.జె.పి. అభ్యర్థి

కమలం గుర్తుకు ఓటేద్దాం!
అత్యధిక మెజారిటీతో
బి.జె.పి అభ్యర్థిని గెలిపిద్దాం!
ప్రజల కోసం ప్రగతి కోసం
ప్రభాకర్
పోలింగ్ తేది
నవంబర్ 30
2023
శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్
ఉప్పల్ నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి


కమలం గుర్తుకు
మన ఓటు
తెలంగాణలో
బిజెపి జెండా
సకల జనులకు అండ
అవినీతి, కుటుంబ పాలకుల నుండి తెలంగాణను విముక్తి చేద్దాం
బిజెపితో సకల జనుల ఆకాంక్షలు సాకారం చేద్దాం
భారతీయ జనతా పార్టీ – తెలంగాణ

కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ కంటోన్మెంట్ కు చేసిన అభివృద్ధి వివరాలు
"ఉచిత మంచినీటి పథకం" కంటోన్మెంట్ లో కూడా అమలు అయ్యేలా పోరాటం చేసి విజయం సాధించడం
TPT సర్ ఛార్జ్ బకాయిల కోసం హైకోర్టు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పై న్యాయ పోరాటం చేసి నిధులు సాధించడం
కేంద్ర ఫైనాన్స్ కమీషన్ నిధుల ద్వారా కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు.
సరుకుల మీద విధించే సుంకం & టోల్ టాక్స్ ల ఎత్తివేత.
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ గారి సేవా కార్యక్రమాలు
వేసవిలో నియోజకవర్గం వ్యాప్తంగా చలివేంద్రాల నిర్వహణ.
కోవిడ్ సమయంలో ఫ్రంట్లైన్ వారియర్స్ కార్యక్షేత్రాల్లో సానిటైజేషన్ తదితర ఆరోగ్య సేవలు.
కోవిడ్ సమయంలో పేదలకు నిత్యావసరాల పంపిణీ.
శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ మహిళలకు స్వయం ఉపాధి యంత్రాల పంపిణీ.
పౌర సేవలకు సంబంధించిన సర్వీసులను ఉచితంగా సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఆన్లైన్ సెంటర్ల నిర్వహణ.
కమలం పువ్వు గుర్తుకే మన ఓటు
శ్రీ గణేష్ నారాయణన్
BJP పార్టీ MLA అభ్యర్థి
సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం
పోలింగ్ తేదీ: VOTE 30 నవంబర్ 2023

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 03